సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి...
visit us @ http://epaper.suryaa.com
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
శుక్రవారం | 20 డిసెంబర్ 2024 | విజయవాడ
సంపుటి 18 | సంచిక 59
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.

అనుగ్రహం
శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - హేమంత ఋతువు, మార్గశిర మాసం బ.పంచమి మ.12.34 వరకు, మఖ తె.5.51, వర్జ్యం సా.4.59 నుంచి 6.41 వరకు
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు దుర్ముహూర్తం ఉ.8.39 నుంచి 9.23 వరకు తిరిగి మ.12.19 నుంచి 1.03 వరకు

## పార్లమెంట్ ప్రాంగణంలో
# గందరగోళం


- అధికార పక్ష ఎంపీలను అడ్డుకున్న విపక్ష నేతలు
- ఇరువర్గాల మధ్య తోపులాట
- ఇద్దరు బీజేపీ ఎంపీలకు తీవ్ర గాయాలు
- ఆసుపత్రిలో ఎంపీలను పరామర్శించిన కేంద్ర మంత్రులు, తెదేపా ఎంపీ కలిశెట్టి
- రాహుల్ గాంధీ ఎంపీలను నెట్టేశారంటూ బీజేపీ ఆరోపణలు..


6లో

## ఏపీ కేబినెట్‌లో పలు కీలక నిర్ణయాలు ఎన్జీ రంగా వర్సిటీకి
# 50 ఎకరాల భూమి
## జూనియర్ కాలేజీల్లోనూ మధ్యాహ్న భోజనం

- పోలవరం ప్రాజెక్టు కోసం కొత్త టెండర్లు
- ధాన్యం కొనుగోలుకు మరో రూ..1000 కోట్ల సాయం
- మంత్రి మండలి భేటీలో 21 అంశాలపై చర్చ
- కొన్ని కీలక బిల్లులకు ఆమోదం తెలిపిన కేబినెట్

అమరావతి పనులకు ఏపీ కేబినేట్ ఆమోదం తెలిపింది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన గురువారం జరిగిన కేబినెట్ భేటీలోపలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. 21 అంశాలతో కూడాన ఏజెండాపై ఈ భేటీలో చర్చించి.. పలు నిర్ణయాలు తీసుకున్నారు. అమరావతిలో మొత్తం 20 ఇంజనీరింగ్ పనులకు రూ.. 8821 కోట్లు పరిపాలన అనుమతులకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది.



2లో


5లో

## భారీ నష్టాలతో స్టాక్ మార్కెట్లు

రోజంతా తీవ్రమైన ఒడుదొడుకుల్లో కొనసాగిన స్టాక్ మార్కెట్లు చివరకు భారీ నష్టాల్లో ముగిశాయి. బొంబాయి స్టాక్ ఎక్స్‌చేంజ్ సూచీ సెన్సెక్స్ 964 పాయిం ట్లు నష్టపోయి 79,218 వద్ద స్థిరపడింది. జాతీయ స్టాక్ ఎక్స్‌చేంజ్ సూచీ నిఫ్టీ 247 పాయింట్లు కోల్పోయి 23, 951 వద్ద ముగిసింది. వచ్చే ఏడాది మరికొన్ని దఫాల్లో వడ్డీ రేట్ల కోత ఉంటుందని అమెరికా ఫెడరల్ రిజర్వ్ సంకేతాలు ఇవ్వడం దేశీయ స్టాక్ మార్కెట్లు నష్టపోయేందుకు ప్రధాన కారణమైంది.

వివరాలు-5లో

## మోటారు వాహన చట్టం ఉల్లంఘించిన వారిపై కఠినంగా వ్యవహరించండి



- హై కోర్టు ఆదేశాలు
- ఏపీలో మోటారు వాహన చట్టం సక్రమంగా అమలు కావడం లేదు

ఆంధ్రప్రదేశ్ ట్రాఫిక్ సమస్యలు, రోడ్డు ప్రమాదాలు, నిబంధనల ఉల్లంఘనలపై ఆంధ్రప్రదేశ్ హై కోర్టు సీరియస్ అయ్యింది. మోటారు వాహన చట్టం నిబంధనలను ఉల్లఘించిన వారిపై పోలీసులు కఠినంగా చర్యలు తీసుకోవాలి.

వివరాలు-2లో

## రాజ్యసభ ఉపాధ్యక్షుడిపై అభిశంసన
# తీర్మానం తిరస్కరణ



రాజ్యసభ ఛైర్మన్ జగ్దీప్ ధన్‌కడ్ అభిశంసనకు ప్రతిపక్షాలు ఇచ్చిన నోటీసును సభ డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ తిరస్కరించారు. వ్యక్తిగతంగా లక్ష్యంగా చేసుకుని నిరాధార ఆరోపణలతో, ప్రచారం కోసమే నోటీ సు ఇచ్చినట్లు వెల్లడించారు. ఈ మేరకు రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ ఆదేశాలను రాజ్యసభ సెక్రటరీ జనరల్, సభ ముందు ఉంచారు. అతిపెద్ద ప్రజాస్వామ్యంలో అత్యున్నత రాజ్యాంగ హోదా అయిన ఉపరాష్ట్రపతిని అప్రతిష్టపాలు చేసే చర్యలు దుస్సాహసమని డిప్యూటీ ఛైర్మన్ పేర్కొన్నారు. తనపై నోటీసులు రావడం వల్ల అభిశంసన తీర్మానంపై నిర్ణయం తీసుకోకుండా తప్పుకున్నారు. ఈ నేపథ్యంలో డిప్యూటీ ఛైర్మన్ నిర్ణయం నోటీసులు కొట్టివేశారు. డిసెంబర్ 10న వివిధ అంశాలపై అధికార-ప్రతిపక్ష సభ్యుల ఆందోళనలతో పార్లమెంటు ఉభయసభలు వాయిదాపడ్డాయి.

వివరాలు-6లో

## బీసీ హాస్టళ్ల పనితీరు మెరుగుకు త్వరలో
# ఇన్‌స్పెక్షన్ యాప్


2లో

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి
- హాస్టళ్ల నిర్వహణ-విద్యార్థుల భద్రతపై మంత్రి వీడియో కాన్ఫరెన్స్
- హాస్టళ్లలో ఖాళీగా ఉన్నపోస్టుల భర్తీకి చర్యలు
- వసతి గృహాలను తరుచూ తనిఖీ చేయండి
- డీబీసీడబ్ల్యూవోలకు మంత్రి ఆదేశం

రాష్ట్రంలో బీసీ హాస్టళ్ల పనితీరు మెరుగుపర్చడానికి ఇన్ స్పెక్షన్ యాప్ రూపొందిస్తున్నట్లు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. హాస్టళ్ల ఖాళీగా ఉన్నపోస్టులను త్వరలో భర్తీ చేయనున్నట్లు తెలిపారు. విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులపై హెల్త్ డైరీ నిర్వహించాలని ఆదేశించారు.

## దేశవ్యాప్తంగా ఉద్యమిస్తాం


6లో

- అంబేడ్కర్‌ను అవమానించిన అమిత్ షా
- దృష్టి మళ్లించేందుకే బీజేపీ కుట్ర
- హోం మంత్రిని తక్షణం బర్త రఫ్ చేయాలి
- కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే డిమాండ్

డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్‌పై కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఉద్యమం చేపడతామని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తెలిపారు. అంబేడ్కర్‌పై అమిత్ షా వ్యాఖ్యల వ్యవహారం నుంచి దృష్టి మళ్లించేందుకే బీజేపీ ప్రతిస్తోందని ఆరోపించారు.

## ఏపీ ఫైబర్ నెట్ అభివృద్ధి మాటున
# భారీ అవినీతి

- 2019కి 10 లక్షల కేబుల్ కనెక్షన్లు ఉంటే 2024కి 5 లక్షల కనెక్షన్లకు తగ్గాయి
- గత పాలకులు 5 ఏళ్లలో ఫైబర్ నెట్ సేవలను నిర్వీర్యం చేశారు
- దివాలా అంచున ఫైబర్ నెట్ సంస్థ సంస్థ అప్పులు రూ. 1262 కోట్లు
- జీవీ రెడ్డి, ఛైర్మన్, ఏపి ఫైబర్ నెట్ లిమిటెడ్



2లో

సూర్య వెబ్‌సైట్


సూర్య ఈ - పేపర్

## జి20 టాలెంట్ వీసాకు
# కేంద్రం ఆమోదం


- జి20 సమ్మిట్‌లో ప్రతిపాదనలు తెచ్చిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ
- సైన్స్ అండ్ టెక్నాలజీ పరంగా దేశం మరింత అభివృద్ధికి అవశ్యం
- ఇప్పటికే ఆస్ట్రేలియా, అమెరికా, బ్రిటన్ దేశాల్లో అమలు

గ్లోబల్ అకడమిక్, టెక్నాలజికల్ సహకారం కోసం కేంద్ర హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ జి20 టాలెంట్ వీసాను ఆమోదించింది. జి20 దేశాలకు చెందిన పండితులు, పరిశోధకులు నిపుణులను ఆకర్షించడం, భారతదేశ శాస్త్రీయ, విద్యా పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం

వివరాలు-6లో



## సీతారామాంజనేయుల్ని
## ఎందుకు అరెస్టు చేయలేదు



కక్ష సాధింపులు అనుకుంటారన్న మోహమాటంతో నేరస్తుల్ని ఏపీ ప్రభుత్వం ఎలా వదిలి వేస్తుందో చెప్పే ఘటన ఇది. స్వయంగా ఏపీ హైకోర్టే కనీసం ముందస్తు బెయిల్ పిటిషన్ కూడా వేయని ఐపీఎస్ అధికారి పీఎస్ఆర్ ఆంజనేయుల్ని ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించింది. హీరోయిన్ జత్వానీని వేధించిన కేసులో.. కేసులు నమోదు కావడంతో ఇతర ఐపీఎస్లు, పోలీసులు ముందస్తు బెయిల్ కోసంకోర్టుకెళ్లారు. విచారణ పూర్తయ్యే వరకూ వారిని అరెస్టు చేయవద్దని కోర్టు చెప్పింది.

వివరాలు-2లో

## సీఎంఆర్ఎఫ్ ద్వారా పేద ప్రజల ప్రాణాలు
# కాపాడుతున్నాం

- ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు సీఎం సహాయ నిధి ద్వారా తక్షణ ఆర్థిక సాయం
- వైద్యం, విద్యకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది
- మంత్రి వాసంశెట్టి సుభాష్


2లో

సీఎంర్ఎఫ్ లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్వోసీ) ద్వారా ఎందరో పేద ప్రజల ప్రాణాలను కాపాడగలుగుతున్నామని మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. ఈ మేరకు రాష్ట్ర సచివాలయంలోని తన కార్యాలయంలో గురువారం తూర్పుగోదావరి జిల్లా కోడూరుపాడు రూరల్ మండలం అల్లవరానికి చెందిన తలసేమియాతో బాధపడుతున్న పాటి యామినికి మంజూరైన సీఎంఆర్ఎఫ్ రూ. 10 లక్షల లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్వోసీ) చెక్కును మంత్రి సుభాష్ ఆమె తండ్రి శ్రీనివాసరావు స్వయంగా అందజేశారు.



## మోటారు వాహన చట్టం ఉల్లంఘించిన వారిపై కఠినంగా వ్యవహరించండి : హై కోర్టు ఆదేశాలు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ ట్రాఫిక్ సమస్యలు, రోడ్డు ప్రమాదాలు, నిబంధనల ఉల్లంఘనలపై ఆంధ్రప్రదేశ్ హై కోర్టు సీరియస్ అయ్యింది. మోటారు వాహన చట్టం నిబంధనలను ఉల్లఘించిన వారిపై పోలీసులు కఠినంగా చర్యలు తీసుకోవాలని, అప్పుడే వాహన ల్లో భయం ఉంటుందని హైకోర్టు వ్యాఖ్యానించింది. రహదారుల్లో తనిఖీలు ముమ్మరం చేయాలని పోలీసులను ఆదేశించింది. నిబంధనలను అతిక్రమించిన పై స్పాట్లోనే జరిమానాలు విధించాలని పేర్కొంది. అలా చేసినప్పుడే నదారుల్లో భయం ఉంటుందని వాహనదారులపై సీరియస్ అయ్యింది. 9 కీకాకుండా రోడ్లపైన తనిఖీలు చేయడంతో పాటుగా పోలీసులు రోడ్లపై ఉంటే నదారులు నిబంధనలు అతిక్రమించేందుకు వెనకడుగు వేస్తారని పాఖ్యానించింది. మోటారు వాహన చట్టం అమలు, రోడ్డు ప్రమాదాలపై హైకోర్టు విచారణ జరువుతున్నప్పుడు సంబంధిత ట్రాఫిక్ ఐజీ హాజరు కావలసి ఉంటుంది. ఈ సారి ట్రాఫిక్ ఐజీ తప్పనిసరిగా వ్యక్తిగతంగా హాజరు కావాలని హై కోర్టు ఆదేశించింది. ఆంధ్రప్రదేశ్లో మోటారు వాహన చట్టం సరిగా అమలు కావడం లేదని, నిబంధనలు పాటించడం లేదని, దీంతో ప్రామాదాలు జరిగి పెద్ద ఎత్తున ప్రాణ నష్టం జరుగుతోందని పేర్కొంటూ తాండవ యోగేష్ అనే న్యాయవాది ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ప్రజా వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. దీనిపైన విచారణ జరిపిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అటు పోలీసులపై, ఇటు వాహనదారుల పైన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. మోటారు వాహన చట్టం నిబంధనలు సక్రమంగా అదమలు చేస్తే మంచి మార్పులు వస్తాయని హై కోర్టు పేర్కొంది. ఎలా అమలు చేయాలో కూడా సూచనలు చేసింది. మోటారు వాహన చట్టం నిబందనలు, రోడ్డు ప్రమాదాలు, నష్టాలు వంటి అంశాల పైన ముందుగా ప్రజలను చైతన్యం తీసుకొని రావాలి. దీని కోసం సదస్సులు నిర్వహించాలి. పత్రికలు, టీవీలు, ఎఫ్ఎం రేడియోలు, అడ్వటైజ్ మెంట్ బోర్డులు, సినిమా హాళ్లల్లో ప్రకటనలు ఇవ్వాలని అధికారులను, ట్రాఫిక్ విభాగాన్ని హైకోర్టు ఆదేశించింది. మోటారు వాహన చట్టం నిబంధనలు అతిక్రమించిన వాహనదారులపై జరిమానాలు విధించాలి. కట్టకపోతే అలాంటి వాహనాలను సీజ్ చేయాలని హై కోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది.

### ఏపీ కేబినెట్‌లో పలు కీలక నిర్ణయాలు ఎన్జీ రంగా వర్సిటీకి

# 50 ఎకరాల భూమి

## జూనియర్ కాలేజీల్లోనూ మధ్యాహ్న భోజనం



- పోలవరం ప్రాజెక్టు కోసం కొత్త టెండర్లు ● ధాన్యం కొనుగోలుకు మరో రూ..1000 కోట్ల సాయం
- మంత్రి మండలి భేటీలో 21 అంశాలపై చర్చ ● కొన్ని కీలక బిల్లులకు ఆమోదం తెలిపిన కేబినెట్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అమరావతి పనులకు ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన గురువారం జ్రగిన కేబినెట్ భేటీలో వ్ల కీల్క నిర్ణ్యాలు తీసుకున్నారు. 21 అంశాల్తో కూడాన ఏజెండాపై ఈ భేటీలో చ్రించి.. పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అమరావతి రాజధానిలో మొత్తం 20 ఇంజనీరింగ్ పనులకు ఛ8821 కోట్లు పరిపాలన అనుమతులకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. అమరావతిలో 25 ఇంజినీరింగ్ పనులు చేపట్టేందుకు 24,316 కోట్లు మంజూరుకు ప్రతిపాదనకు ఆమోదించారు. 176 పనుల మంజూరు కేదర్ స్త్రింత్‌ను నూతనంగా ఏర్పాడిన 12 నగర పంచాయతీలు మున్సిపాలిటీలకు బదిలీకి కేబినెట్‌లో ఆమోదించారు. జల్ జీవన్ మిషన్లో కొన్ని పనులను రద్దుచేసి తిరిగి మోడిఫై చేసిన అయిదు పనులకు రీ టెండర్ పిలిచేందుకు, అగ్రిమెంటు గడువు పొడిగించేందుకు కేబినెట్‌లో ఆమోదించారు.

ఆమోదిత కీలక బిల్లులివే..

ఆంధ్రప్రదేశ్ రియల్ ఎస్టేట్ అప్పిలేట్ ట్రిబ్యునల్‌కు 14 పోస్టులకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చేందుకు కేబినెట్ అనుమతిచ్చింది. అమరావతి అభివృఎద్ధికి హడ్కో నుంచి ఛ11 వేల కోట్లు కేఎఫ్ డబ్ల్యు నుంచి ఛ16 వేల కోట్లు రుణం తీసుకోవడానికి ఆమోదం తెలిపింది. ఏపీ రీసర్వే ప్రాజెక్టుకు సంబంధించి గ్రామ కంఠం భూముల సర్వే కోసం తీసుకున్న 679 సూపర్ న్యూమరి డిప్యూటీ తహసీల్దార్‌లను మరో రెండేళ్లు కొనసాగించేందుకు మంత్రి మండలి ఆమోదించింది. ఆచార్య ఎన్జీ రంగా అగ్రికల్చర్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో కృఎషి విజ్ఞాన కేంద్ర ఏర్పాటుకు 50 ఎకరాల 20 సెంట్లు భూమికి కేబినెట్ ఆమోదం తెలిపింది.

స్టాంప్ డ్యూటీ మినహాయింపు..

ఎంప్లాయి స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్‌కు కర్నూలు రూరల్ మండలంలో బి టాంద్రపాడు గ్రామంలో కేటాయిస్తూ చేసిన ప్రతిపాదనకు కేబినెట్‌లో ఆమోదించారు. వరద బాధితులకు స్టాంప్ డ్యూటీ మినహాయింపులకు ఆమోదం తెలిపారు. ధాన్యం కొనుగోలుకు ఏపీ మార్క్‌ఫెడ్‌కు అదనంగా మరో ఛ1000 కోట్లు రుణం జాతీయ సహకార అభివృఎద్ధి కార్పొరేషన్ నుంచి తీసుకొని పౌరసరఫరాల శాఖకు బదిలీ చేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది.

పోలవరం కోసం కొత్త టెండర్లు..

పోలవరం ప్రాజెక్టు ఎడమ ప్రధాన కాలువ పనులకు ఒప్పందం ఇప్పటికే గడువు ముగిసినందున టెండర్లు పిలవడానికి కేబినెట్ అనుమతి ఇచ్చింది. క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టుల కోసం ఎన్టీపీసీ, ఎన్ఆర్ఈడీసీఏపీ జాయింట్ వెంచర్ ప్రతిపాదనకు కేబినెట్లో ఆమోదం తెలిపారు.

ప్రభుత్వ కళాశాలలు, కేజీబీవీ మోడల్ స్కూలు, ఏపీ రెసిడెన్షియల్ కళాశాలల్లో చదివే ఇంటర్ విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృఎష్ణన్ విద్యార్థి మిత్ర కింద పాఠ్యపుస్తకాలు, పోటీ పరీక్షల మెటీరియల్, నోట్ బుక్కులు, ప్రాక్టికల్ రికార్డుల కోసం 32,45,88,679 రూపాయల కోసం కేబినెట్‌లో పరిపాలనా అనుమతి మంజూరు చేశారు. 475 ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఈ డిసెంబర్ 2024 నుంచి మధ్యాహ్న భోజనం అమలుకు నిధులు కేటాయింపునకు పరిపాలన అనుమతి మంజూరు చేశారు.

### సీఎంఆర్ఎఫ్ ద్వారా పేద ప్రజల ప్రాణాలు

# కాపాడుతున్నాం..

- ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు సీఎం సహాయ నిధి ద్వారా తక్షణ ఆర్థిక సాయం.. ● వైద్యం, విద్యకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది.. ● మంత్రి వాసంశెట్టి సుభాష్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : సీఎంఆర్ఎఫ్ లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్వోసీ) ద్వారా ఎందరో పేద ప్రజల ప్రాణాలను కాపాడగలుగుతున్నామని రాష్ట్ర కార్మిక, ఫ్యాక్టరీలు,బాయిలర్స్ మరియు వైద్య బీమా సేవల శాఖామాత్యులు వాసంశెట్టి సుభాష్ అన్నారు. ఈ మేరకు రాష్ట్ర సచివాలయంలోని తన కార్యాలయంలో గురువారం తూర్పుగోదావరి జిల్లా కోడూరుపాడు రూరల్ మండలం అల్లవరానికి చెందిన తలసేమియాతో బాధపడుతున్న పాటి యామినికి మంజూరైన సీఎంఆర్ఎఫ్ రూ.10 లక్షల లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్వోసీ) చెక్కును మంత్రి సుభాష్ ఆమె తండ్రి శ్రీనివాసరావు స్వయంగా అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ.. గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృఎత్వంలో రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందన్నారు. అదేవిధంగా ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం త్వరితగతిన అందిస్తోందని తెలిపారు. ప్రైవేట్, కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఖరీదైన వైద్య చికిత్స చేయించుకోలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న ఎన్నో కుటుంబాలకు రిలీఫ్ ఫండ్ ఆసరాగా నిలుస్తోందన్నారు. ఈ మేరకు కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో వైద్యం, విద్యకు పెద్దపీట వేస్తోందన్నారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి వాసంశెట్టి సుభాష్ కు కృఎతజ్ఞతలు తెలిపారు.

## విజన్‌తో ముందుకెళితే అద్భుతాలు సృష్టించవచ్చు

- ఐటీ రంగంలోనూ మహిళలు రాణించడం సంతోషకరం ● నిత్యం ప్రజల గురించి ఆలోచించే చంద్రబాబే నాకు స్ఫూర్తి
- కుప్పం డిగ్రీ కాలేజీ విద్యార్థులతో నారా భువనేశ్వరి ముఖాముఖి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పట్టుదల, దృఎఢ సంకల్పం ఉంటే విజయం మన సొంతమవు తుందని, ఒక ప్రణాళిక ప్రకారం కష్టపడితే ఏదైనా సాధించవచ్చని సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. మన దేశ భవిష్యత్ యువత చేతిలోనే ఉందన్నారు. కుప్పం ప్రభుత్వ డిగ్రీ కాలేజీ విద్యార్థులతో గురువారం ముఖాముఖి నిర్వహించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి భువనేశ్వరి మాట్లాడారు. తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్ బాగుండాలని ఎంతో కష్టపడి చదివిస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందని చెప్పారు.

విద్యార్థులను చూస్తుంటే నా కాలేజీ రోజులు గుర్తొస్తున్నాయని ఆమె తెలిపారు. విద్యార్థులను చూస్తుంటే నా కాలేజీ రోజులు గుర్తొస్తున్నాయి. నేనూ మీలాగే సరదాగా గడిపాను. కాలేజ్ డేస్ లైఫ్ అంతా గుర్తుంటాయి. నేను చదువుకుంటూ ఉండగా 19 ఏళ్లకే పెళ్లి చేశారు. నాకు ఆ వయసులో ఏమీ తెలీదు. నా భర్త చంద్రబాబు నాయుడు నాపై నమ్మకంతో హెరిటేజ్ బాధ్యతలు అప్పగించారని తెలిపారు. ఒక చాలెంజ్ గా తీసుకుని పనిచేశాను. విద్యార్థులు బాగా చదివి ఉన్నతస్థానాలకు వెళ్లాలని కోరారు. ఆటపాటలే కాదు కెరీర్ పైనా విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. విజయం ఊరికే ఏమీ రాదని కష్టపడకుండా వచ్చేది ఏదీ నిలబడదన్నారు. ఎంత హార్డ్ వర్క్ చేస్తే అంత ఉన్నత స్థానాలకు మనం చేరుకోగలమన్నారు.

విజయానికి షార్ట్ కట్ లేదని, విద్యార్థి దశ నుంచే లక్ష్యంతో ముందుకెళితే అద్భుతాలు సృఎష్టించవచ్చునని ఆమె అన్నారు. నేను నా కుమారుడు లోకేష్ కి కూడా అదే చెప్పేదాన్ని అని తెలిపారు. అదేవిధంగా అన్ని రంగాల్లోనూ మహిళలదే హవా అని, ఒకప్పుడు మహిళలు ఇంటికే పరిమితమయ్యేవాళ్లని, తర్వాత పరిస్థితులు మారాయని, అన్ని రంగాల్లోనూ మహిళలు ముందున్నారని ఆమె పేర్కొన్నారు. మహిళలు తలుచుకుంటే సాధించలేనిది ఏమీ లేదని, ఐటీ రంగంలో కూడా మహిళలు అద్భుతంగా రాణిస్తున్నారని, మగవారితో సమానంగా ప్రతిభ కనబరుస్తున్న విషయం గుర్తు చేశారు.

కుప్పం అభివృఎద్ధి మా బాధ్యత..

చంద్రబాబు ఎప్పుడూ ప్రజల గురించే ఆలోచిస్తారు. ప్రజలకు సేవ చేయాలని తపిస్తారని, ఇప్పుడు స్వర్ణాంధ్ర-విజన్ 2047 లక్ష్యంతో ముందుకెళుతున్నారని నారా భువనేశ్వరి తెలిపారు.

పేదరికం లేని సమాజమే ఆయన లక్ష్యమని చంద్రబాబు ను సొంత బిడ్డగా భావిస్తూ ఆయనపై ప్రేమాభిమానాలు చూపిస్తున్న కుప్పం నియోజకవర్గ ప్రజల రుణం మేము తీర్చుకోలేమని ఆమె తెలిపారు.

రాబోయే ఐదేళ్లలో కుప్పంను అభివృఎద్ధిలో దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతామని మాటిస్తున్నానని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా కుప్పం డిగ్రీ కాలేజీ ఆవరణలో ప్లే గ్రౌండ్ ఏర్పాటు చేయాలని విద్యార్థులు కోరగా.. ప్రభుత్వం దృఎష్టికి తీసుకెళ్తానని భువనేశ్వరి హామీ ఇచ్చారు. అనంతరం కాలేజీ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఎమ్మెల్సీ శ్రీకాంత్, సహా పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు.

## సజ్జల భార్గవ్ కేసు ఫిబ్రవరికి వాయిదా

### ప్రతివాదులకు నోటీసులు జారీ చేసిన హైకోర్టు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కీలక నేత సజ్జల రామకృఎష్ణారెడ్డి కుమారుడు, వైఎస్ఆర్సీపీ సోషల్ మీడియా ఇన్చార్జ్ సజ్జల భార్గవ్డి కేసును ఫిబ్రవరికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు వాయిదా వేసింది. సజ్జల భార్గవ్డి దాఖలు చేసిన క్వాష్ పిటీషన న్ను గురువారం హైకోర్టు విచారణ చేపట్టింది. ప్రతి వాదులకు నోటీసులు జారీ చేసిన హైకోర్టు తదుపరి విచారణను ఫిబ్రవరి మొదటి వారానికి వాయిదా వేసింది. సజ్జల భార్గవ్డి దాఖలు చేసిన క్వాష్ పిటీషన్పై సీనియర్ అడ్వకేట్, మాజీ ఏఏజీ పొన్నవోలు సుధాకర్రెడ్డి వాదనలు వినిపించారు. విచారణ అర్హత లేని కేసంటూ కోర్టు దృఎష్టికి తీసుకెళ్లారు. సజ్జల భార్గవ్డి ఎవరుపైన అయితే సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారో వాళ్లు ఫిర్యాదులు చేయలేదు. ఎవరో థర్డ్ పర్సన్, సంబంధం లేని వ్యక్తి ఫిర్యాదు చేశారు. ఆ కంప్లెయింట్ ఆధారంగా సజ్జల భార్గవ్రెడ్డిపైన సోషల్ మీడియా కేసులు పెట్టారు. ఈ పోస్టులపైన ఐటీ సెక్షన్స్కు బదులుగా పోలీసులు నాన్ బెయిలబుల్ సెక్షన్స్ పెట్టారని కోర్టు దృఎష్టికి తీసుకెళ్లారు. అయితే ఇది ఆర్గనైజ్డ్ క్రైమ్ అని పోలీసులు చెబుతున్నారని, కానీ ఇది అలాంటి నేరమేమి కాదని పొన్నవోలు కోర్టులో వాదనలు వినిపించారు. పొన్నవోలు చేసిన వాదనలు, కోర్టు దృష్టికి తీసుకెళ్లిన అంశాలను పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు తదుపరి విచారణను ఫిబ్రవరి మొదటి వారానికి వాయిదా వేస్తూ.. సజ్జల భార్గవడ్డిపైన ఎలాంటి కఠిన చర్యలు తీసుకోవద్దని ఇది వరకు జారీ చేసిన ఆదేశాలను పొడిగిస్తున్నట్లు తెలిపింది.

## ఏపీ ఫైబర్ నెట్ అభివృద్ధి మాటున భారీ అవినీతి

- 2019కి 10 లక్షల కేబుల్ కనెక్షన్లు ఉంటే 2024కి 5 లక్షల కనెక్షన్లకు తగ్గాయి
- గత పాలకులు 5 ఏళ్లలో ఫైబర్ నెట్ సేవలను నిర్వీర్యం చేశారు ● దివాలా అంచున ఫైబర్ నెట్ సంస్థ సంస్థ అప్పులు రూ. 1262 కోట్లు ● జీవీ రెడ్డి, చైర్మన్, ఎపి ఫైబర్ నెట్ లిమిటెడ్




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఇంటర్నెట్ కేబుల్ సర్వీసులను ప్రజలకు తక్కువ రేట్లకే అందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 2014 లో ఎపి ఫైబర్ నెట్ ను ప్రారంభించారని, ఇది సర్వీస్ ప్రొవైడర్ కేబుల్ నెట్ వర్క్ అని ఎపి ఫైబర్ నెట్ సంస్థ చైర్మన్ జీవీ రెడ్డి తెలిపారు. ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ లో ఉన్న ఫైబర్ నెట్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో చైర్మన్ మాట్లాడుతూ ఫైబర్ నెట్ వల్ల గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఇంటర్నెట్ నెట్ సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు. వాటి ఫలాలను ప్రజలు, ఉద్యోగులు చూశారన్నారు.. 2019 నాటికి పది లక్షల కనెక్షన్లు ఉండగా 2024 నాటికి కేవలం ఐదు లక్షల కనెక్షన్లు కు పడిపోయాయన్నారు. పది రెట్లు పెరగాల్సిన కనెక్షన్లు సగానికి తగ్గి దివాళా అంచుకి సంస్థ ను తెచ్చారన్నారు. ఇంతమంది ఉన్నా ఎందుకు కనెక్షన్లు తగ్గాయో అర్థం కావడం లేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కాలంలో 108 మంది ఉద్యోగుల కి నెలకు రూ. 40 లక్షలు చెల్లించగా గత ప్రభుత్వం లో 1,360 మంది ఉద్యోగులకు నెలకు రూ. 4 కోట్లు చెల్లించారన్నారు. గతంలో జీతాలపై చేస్తున్న ఖర్చు 10 రెట్లు పెరిగాయన్నారు. ఈ ఐదేళ్లల్లో ఫైబర్ నెట్ సేవలను నిర్వీర్యం చేశారన్నారు.. పురోగమనం లేకపోగా తిరోగమనం దిశగా గత పాలకులు ఫైబర్ నెట్ సంస్థ ను మార్చారన్నారు. సంస్థను పూర్తిగా ప్రక్షాళన చేస్తామన్నారు. ప్రభుత్వ కార్పొరేట్ ఆఫీసులో ఒక పద్ధతి అనేది లేకుండా గతంలో సంస్థను నడిపారన్నారు.. ఐదేళ్లల్లో జరిగిన అవినీతి పై విజిలెన్స్ విచారణ జరుగుతుందన్నారు.. నివేదిక వచ్చిన పిదప పూర్తి వివరాలు వెల్లడిస్తామన్నారు.. గతంలో కేబుల్ ఆపరేటర్లను ఇబ్బందులకు గురి చేసినట్లు అంతేకాకుండా వారి నుంచి డబ్బులు కూడా వసూలు చేసి కనెక్షన్లు ఇవ్వలేదన్నారు.. రూ. 1,262 కోట్ల రూపాయల అప్పు నేడు ఫైబర్ నెట్ సంస్థ పై ఉందని, ఆదాయం వచ్చే సంస్థ ను కూడా అప్పుల ఊబిలోకి నెట్టారన్నారు. ఫైబర్ నెట్ సంస్థను 2016 లో రూ. 3,580 కోట్ల తో అన్ని విధాలా ఏర్పాటు చేసి మొదలు పెట్టారన్నారు. అంతా సిద్ధం చేసిన సంస్థ కు గత పభుత్వ హయాంలో 6,800 కోట్ల రెట్టింపు ఖర్చు చేశారన్నారు. అన్ని విధాలా నెలకొల్పిన సంస్థ కు ఇన్ని వేల కోట్లు ఎలా ఖర్చు చేశారన్నారు. కేవలం మెయింటెనెన్స్ కు అన్ని వేల కోట్లు ఎక్కడ ఖర్చు పెట్టారో తెలియడం లేదన్నారు. అన్ని విషయాలపై విచారణ జరుగుతుందన్నారు. నియామక పత్రాలు లేకుండా ఫైబర్ నెట్ సంస్థ లో ఉద్యోగాలు ఇచ్చారని, వారు ఎక్కడ పనిచేస్తున్నారో తెలయకుండా ఉందని, ఒక్క వాట్సప్ మెసేజ్ తో ఉద్యోగం, వేల రూపాయలు జీతం ఇచ్చారన్నారు. ఇలా వేలాది మందికి ఉద్యోగాలు కల్పించారని, వీరంతా వేరే చోట పనిచేస్తూ, సంస్థలో మాత్రం జీతాలు తీసుకున్నారన్నారు. విచారణ మొత్తం పూర్తి అయ్యాక గత ప్రభుత్వం చేసిన అవకతవకల మొత్తాన్ని బయట పెడతామన్నారు. కేబుల్ ఆపరేటర్ లను స్థానికంగా ఉన్న విద్యుత్ అధికారులు ఇబ్బందులు పెడుతున్నారని, పోల్ కి వైర్లు ఉంటే తొలగించడం సరి కాదని, మీకు ఇబ్బంది ఉంటే మా దృఎష్టి కి తీసుకురమ్మని, ఇటువంటి చర్యలు చేయవద్దని విద్యుత్ శాఖ అధికారులను కోరుతున్నామన్నారు. అనేక ఆరోపణలు వచ్చిన ఓ మహిళా ఉద్యోగినిని ఉద్యోగం నుంచి తొలగించామన్నారు. గతంలో వ్యూహం సినిమాకు 2.15 కోట్లు సంస్థ తరవున చెల్లించారన్నారు.. వ్యూస్ ప్రకారం డబ్బులు చెల్లించేలా సంస్థతో ఒప్పందం జరిగిందన్నారు.. ఆ సినిమాకి 1863 వ్యూస్ మాత్రమే రాగా అంటే ఒక్కో వ్యూస్ కి 11 వేలు చెల్లించినట్లు అయ్యిందన్నారు.. ఇలా అనేక అవకతవకలు జరిగాయని నిర్ధారణ అయ్యిందన్నారు.. గతంలో అక్రమంగా ఎంపిక చేసిన వారిని పూర్తిగా తొలగిస్తామని, పూర్తి పారదర్శకంగా నోటిఫికేషన్ ఇచ్చి ఖాళీలను భర్తీ చేస్తామన్నారు.. కేబుల్ ఆపరేటర్ లతో సమావేశాలు పెట్టి ఫైబర్ నెట్ ను మరింత అభివృఎద్ధి చేస్తామన్నారు. స్టేట్ ఫైబర్ నెట్ కనెక్షన్లను రెండేళ్లలో 50 లక్షలకు పెంచుతామన్నారు.

## దివాళా అంచున ఫైబర్ నెట్

- వ్యూహం సినిమాను ఫైబర్ నెట్‌లో టెలికాస్ట్ ● ఆ సినిమా దర్శకుడు రామ్ గోపాల్ వర్మకు పెద్ద ఎత్తున డబ్బులు చెల్లింపులు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రదేశ్ ఫైబర్ నెట్ (ఏపీఎస్ఎఫ్ఎల్) పరిస్థితి బాగా లేదని, ప్రస్తుతం దివాళా మన ఉందని, దీనికి గత జగన్ ప్రభుత్వం తీరే కారణమని ఆ సంస్థ చైర్మన్ జీవీ రెడ్డి ధ్వజమెత్తారు. ఆంధ్రప్రదేశ్లోని గ్రామీణ ప్రాంతాల్లోని పేద, మధ్యతరగతి ప్రజలకు తక్కువ ధరలకే ఇంటర్నెట్ సేవలు, టీవీ చానల్స్ అందించేందుకు దీనిని లో సీఎం చంద్రబాబు నాయుడు ప్రారంభించారని తెలిపారు. గత టీడీపీ 9 నాంలో 2019 నాటికి 24 వేల కిమీ మేర కేబుల్ లైన్లు వేసి 10లక్షల కనెక్షన్లు ఇచ్చారని తెలిపారు. అయితే తర్వాత కనెక్షన్ల సంఖ్య దారుణంగా పడిపోయిందని, దాదావు 5 లక్షల కనెక్షన్లకు పడిపోయిందని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో ఏపీ ఫైబర్నెట్ సంస్థలో భారీ ఎత్తున అవినీతి జరిగిందని, ప్రస్తుతం దీని పైన విజిలెన్స్ విచారణ జరుగుతోందన్నారు.

గత వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం కేబుల్ ఆపరేటర్లను కూడా విధింపులకు గురి చేసిందని మండిపడ్డారు. గత ప్రభుత్వంలో ఎండీగా పని చేసిన మధుసూదన్ అక్రమాలపైనా విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

అయితే గత ప్రభుత్వంలో చోటు చేసుకున్న అక్రమాలు బయటపడకుండా ఉండేందుకు అనేక జాగ్రత్తలు తీసుకున్నారని, కీలక ఫైళ్లను కూడా మర్చేశారని, కీలకమైన అనేక డాక్యుమెంట్లను వైఎస్ఆర్సీపీ ఎంపీ విజయసాయిరెడ్డికి ఓ మహిళా ఉద్యోగి చేరవేశారని ఆరోపించారు. అయితే ఆ మహిళా ఉద్యోగిని ఉద్యోగం నుంచి తొలగించామని తెలిపారు. వ్యూహం సినిమాను ఫైబర్ నెట్లో టెలికాస్ట్ చేసి, ఆ సినిమా దర్శకుడు రామ్ గోపాల్ వర్మకు పెద్ద ఎత్తున డబ్బులు చెల్లించి అధికారులు అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. వ్యూహం సినిమాకు 18లక్షల వ్యూస్ వస్తే రూ. 2 లక్షలు చెల్లించాల్సి ఉండగా, ఏకంగా రూ. 2.10 కోట్లు అక్రమంగా అధికారులు చెల్లించారని ఆరోపణలు చేశారు.

### సీతారామాంజనేయుల్ని

## ఎందుకు అరెస్టు చేయలేదు



ఏపీ స్టేట్ బూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కక్ష సాధింపులు అనుకుంటారన్న మోహమాటంతో నేరస్తుల్ని ఏపీ ప్రభుత్వం ఎలా వదిలి వేస్తుందో చెప్పే ఘటన ఇది. స్వయంగా ఏపీ హైకోర్టే కనీసం ముందస్తు బెయిల్ పిటిషన్ కూడా వేయని ఐపీఎస్ అధికారి పీఎస్ఆర్ ఆంజనేయుల్ని ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించింది. హీరోయిన్ జత్వానీని వేధించిన కేసులో.. కేసులు నమోదు కావడంతో ఇతర ఐపీఎస్లు, పోలీసులు ముందస్తు బెయిల్ కోసంకోర్టుకెళ్లారు. విచారణ పూర్తయ్యే వరకూ వారిని అరెస్టు చేయవద్దని కోర్టు చెప్పింది. ఈ విచారణ జరుగుతోంది. తాజాగా విచారణలో హైకోర్టు.. ఈ కేసులో ఏ 2గా ఉన్న ఐపీఎస్ అధికారి సీతారామాంజనేయుల్ని ఎందుకు అరెస్టు చేయలేదని .. ఆయన ముందస్తు బెయిల్ పిటిషన్ వేయలేదు కదా అని ప్రశ్నించింది.ఈ ప్రశ్నకు ప్రభుత్వ న్యాయవాది వద్ద.. ఏపీసీఐడీ వత్త సమాధానం లేదు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు టీడీపీ నేతల పట్ల అత్యంత ఘోరంగా వ్యవహరించిన ఐఫీసర్ పీఎస్ఆర్ ఆంజనేయులు. ఆయన వల్ల కోడెల శివప్రసాదరావు ఆత్మహత్య చేసుకున్నారు. జేసీ ప్రభాకర్ రెడ్డి తన వ్యాపారాలను కోల్పోయాడు. చంద్రబాబు అరెస్టు వెనుక మాస్టర్ర మైండ్ ఆయనే. చంద్రబాబును జైలుకు పంపడానికి వ్యవస్థలతో కూడా ఓ ఆటాడుకున్నారని ఆయనపై ఆరోపణలు ఉన్నాయి. బ్రాహ్మణి, భువనేశ్వరి వ్యక్తిగత సమాచారాన్ని తప్పుడు పద్దతుల్లో సేకరించి బ్లాక్ మెయిల్ చేశారు. వారిని కూడా అరెస్టు చేస్తామని హెచ్చరించారు.

## బీసీ హాస్టళ్ల పనితీరు మెరుగుకు త్వరలో ఇన్‌స్పెక్షన్ యాప్

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ● హాస్టళ్ల నిర్వహణ-విద్యార్థుల భద్రతపై మంత్రి వీడియో కాన్ఫరెన్స్ ● హాస్టళ్లలో ఖాళీగా ఉన్నపోస్టుల భర్తీకి చర్యలు ● వసతి గృహాలను తరుచూ తనిఖీ చేయండి ● డీబీసీడబ్ల్యూవోలకు మంత్రి ఆదేశం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతి నిధి : రాష్ట్రంలో బీసీ హాస్టళ్ల పనితీరు మెరుగుపర్చడానికి ఇన్ స్పెక్షన్ యాప్ రూపొందిస్తున్నట్లు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. హాస్టళ్ల ఖాళీగా ఉన్నపోస్టులను త్వరలో భర్తీ చేయనున్నట్లు తెలిపారు. విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులపై హెల్త్ డైరీ నిర్వహించాలని ఆదేశించారు. వెలగవూడిలో రాష్ట్ర సచివాలయంలోని తన కార్యాలయంలో హాస్టళ్ల నిర్వహణ-విద్యార్థుల భద్రతపై అనే అంశంపై డీబీసీడబ్ల్యూవోలు, హెచ్ డబ్ల్యూవోలతో మంత్రి గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ముందుగా బీసీ సంక్షేమ శాఖ డైరెక్టర్ మల్లికార్జున మాట్లాడుతూ, వెనుకబడిన తరగతుల హాస్టళ్ల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ, డీబీసీడబ్ల్యూవోలు తరుచూ హాస్టళ్లను తనిఖీలు చేయాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు హాస్టళ్ల పరిశీలనతో హెచ్ డబ్ల్యూవోలు, ఇతర సిబ్బంది అప్రమత్తంగా ఉంటారన్నారు. దీనివల్ల అటు హాస్టళ్ల నిర్వహణ మెరుగుపడుతుందన్నారు.

డీబీసీడబ్ల్యూవోల తనిఖీలపై రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ఇన్ స్పెక్షన్ యాప్ రూపొందించనున్నట్లు తెలిపారు. ఈ యాప్ లో డీబీసీడబ్ల్యూవోలు చేసిన తనిఖీల వివరాలను అప్ లోడ్ చేయాలన్నారు. తాను కూడా గడిచిన 6 నెలల కాలంలో 70 హాస్టళ్ల వరకు ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. హాస్టళ్ల తరుచూ ఉన్నతాధికారులు సందర్శించడం వల్ల సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేస్తుంటారని వెల్లడించారు.హాస్టళ్ పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృఎష్టిసారించాలన్నారు. ఇందుకోసం పంచాయతీ, మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది సేవలను వినియోగించుకోవాలని మంత్రి తెలిపారు. అవసరమైతే మున్సిపల్, పంచాయతీ పారిశుధ్య సిబ్బంది సేవల అందించేలా కలెక్టర్ల నుంచి ఉత్తర్వులు జారీచేయిస్తామన్నారు. ముఖ్యంగా స్టాక్ రిజిస్టర్లు పారదర్శకంగా నిర్వహించాలని మంత్రి స్పష్టంచేశారు.

స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ సాయంతో మరుగుదొడ్ల నిర్మాణం

స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ సాయంతో హాస్టళ్లలో మరుగుదొడ్లు నిర్మాణం చేపట్టనున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. ఇందుకోసం ఆయా హాస్టళ్లలో స్థలంతో పాటు నీటి సదుపాయం కలిగి ఉండాలన్నారు. మరుగుదొడ్ల నిర్మాణానికి ఆయా హెచ్ డబ్ల్యూవోలు జిల్లా ఉన్నతాధికారుల దృఎష్టి తీసుకెళ్లాలన్నారు. హాస్టళ్లలో ప్రస్తుతమున్న మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. పరిశుభ్రం లేకుండా విద్యార్థుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే అవకాశముందని మంత్రి హెచ్చరించారు. వంట గదులను కూడా పరిశుభ్రంగా ఉంచాలని, తడి లేకుండా చూసుకోవాలని తెలిపారు. శీతాకాలం దృఎష్టిలో పెట్టుకుని వేడి ఆహారంతో పాటు గోరువెచ్చటి తాగునీరు మాత్రమే అందించాలని మంత్రి ఆదేశించారు.

హాస్టళ్ల చుట్టు పక్కల పోలీసు పెట్రోలింగ్

విద్యార్థుల భద్రతకు అధిక ప్రాధాన్యమివ్వాలని మంత్రి సవిత ఆదేశించారు. ప్రతి నెలా రెండు పర్యాయాలు స్థానిక పీహెచ్సీ సిబ్బంది చేత విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలన్నారు. ముఖ్యంగా సెలవులకు ఇంటికెళ్లి తిరిగి వచ్చే విద్యార్థుల ఆరోగ్యాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. రాత్ర సమయాల్లో పోలీసులతో హాస్టళ్ల చుట్టు పక్కల పెట్రోలింగ్ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. దీనివల్ల విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం పెరగడంతో పాటు పోలీసు భద్రతలో ఉన్నామన్న భావన కలుగుతుందన్నారు. అదే సమయంలో హాస్టళ్ల చుట్టూ అసాంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్ట వేయొచ్చునన్నారు.

వంద శాతం ఫలితాలు సాధించాల్సిందే...

విద్యా ప్రగతి ఆధారంగా టెన్త్ విద్యార్థులను ఏ, బీ, సీ గ్రేడ్ లు గా విభజించినట్లు పలువురు హెచ్ డబ్ల్యూబోలు మంత్రి సవితకి తెలిపారు.

## రైతు ఉచ్చులో పడి చిరుత మృతి

- గన్నవరం మండలంలో మెట్లపల్లి గ్రామంలో చిక్కిన పులి
- ఆందోళనలో ప్రజలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : గన్నవరం మండలం మెట్లపల్లి గ్రామానికి చెందిన ఓ రైతు తన పంట పొలాన్ని అడవి పందులు నుంచి కాపాడుకోడానికి ఆలోచనలు చేశారు. దీని కోసం అనేక ప్రయత్నాలు చేశారు. చివరికి ఉచ్చును ఏర్పాటు చేసుకున్నాడు. తన పంట పొలాన్ని నాశనం చేసేందుకు వచ్చిన పందులు ఆ ఉచ్చులో పడుతాయని భావించాడు. ఆ మేరకు అనువైన చోట ఏర్పాటు చేశాడు. అయితే అలా అడవి పందుల కోసం ఏర్పాటు చేసిన ఉచ్చులో చిరుత పులి చిక్కుకుంది. ఉచ్చు బలంగా బిగించుకొని పోవడంతో చివరికి ఆ పులి మృఎతి చెందింది. ఉదయాన్నే ఆ రైతు పొలానికి వెళ్లి చూడగా ఉచ్చులో చిక్కి మృఎతి చెందిన చిరుత పులి కనిపించింది. దీంతో ఆ రైతు అవాక్కయ్యాడు. ఇది చుట్టు పక్కల ప్రాంతాలకు పాకింది. ఈ దృఎశ్యాన్ని చూసిన ఇతర చూసిన ఆ ప్రాంతవు రైతులు, స్థానికులు ఒక్కసారిగా ఆశ్చర్య పోయారు. భయాందోళనలకు గురయ్యారు. తమ ప్రాంతంతో చిరుతపులి సంచరించడం ఏమిటి? అది ఉచ్చులో చిక్కి మరణించడం ఏమిటని మెట్లపల్లి గ్రామం చుట్టుపక్కల ప్రాంతాల్లో ఒక్క సారిగా భయానక వాతావరణం నెలకొంది. ఉచ్చులో పడి పులి మరణించిందంటే.. ఇంకా ఈ ప్రాంతంలో చిరుతవులు ఉన్నాయేమోనని, అవి ఈ ప్రాంతాల్లోనే సంచరిస్తున్నాయోమో అని తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. మరో వైపు చిరుతవులి మృఎతి ఘటన సమాచారం అందుకున్న అటవీ శాఖ అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని చిరుత కళేబరాన్ని పరిశీలించారు. దీనిపై విచారణ జరిపి వన్యప్రాణుల రక్షణతో పాటు ప్రజల భద్రతకు అవసరమైన చర్యలు తీసుకుంటామని అటవీ శాఖ అధికారులు తెలిపారు.

# హరీశ్‌రావు ఏ హోదాతో మాట్లాడుతున్నారు?



తెలంగాణ బ్యూరో్రప్రతినిధిః శాసనసభలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు మధ్య వాడీవేడి సంభాషణ జరిగింది. తొలుత మంత్రి మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో నీటి సమస్యపై చెప్పారు. ఓ వైపు ఫ్లోరైడ్, మరోవైపు మూసీ మురుగునీటితో ప్రజలు దుర్భర పరిస్థితిని ఎదుర్కొంటున్నారన్నారు. గతంలో కాంగ్రెస్ హయాంలో 70శాతం పూర్తిచేసిన ప్రాజెక్టును బీఆర్ఎస్ ప్రభుత్వం పక్కన పెట్టిందని ఆరోపించారు. పదేళ్లలో రూ.7లక్షల కోట్ల అప్పు చేసినా దీన్ని పూర్తిచేయలేదన్నారు. తమ ప్రభుత్వం గంధమల్ల రిజర్వాయర్ పనులు పూర్తిచేస్తుందని తెలిపారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని 40లక్షల మంది జీవితాలను కాపాడాలని జలవనరులశాఖ మంత్రి ఉత్తమ్‌ను కోమటిరెడ్డి కోరారు. సీఎం, మంత్రులు అందరూ తమ జిల్లాకు అండగా నిలబడాలన్నారు. బీఆర్ఎస్ఎమ్మెల్యే హరీశ్‌రావు మాట్లాడుతూ సభలో ఒక మంత్రి లేచి మరో మంత్రిని ప్రశ్నించే పరిస్థితి ఉండకూడదన్నారు. ఇలా ప్రశ్నలు అడిగేందుకు అవకాశమిస్తే ప్రశ్నోత్తరాలకు అర్థమే మారిపోతుందని.. లేని సంస్కృతిని తీసుకురావద్దని స్పీకర్‌ను కోరారు. "ఉమ్మడి రాష్ట్రాన్ని ఎక్కువకాలం పాలించింది కాంగ్రెస్ పార్టీ. మా ప్రభుత్వ హయాంలో ఎస్సారెస్పీ స్టేజ్-2 పనులు పూర్తిచేసి కాళేశ్వరం జలాలను ఉమ్మడి నల్గొండ జిల్లాలో సూర్యాపేట, తుంగతుర్తి, కోదాడ ప్రజలకు అందించాం. దీనిపై చర్చ పెట్టండి.. ఎవరేం చేశారో చర్చిద్దాం. మంత్రులు లేచి రాజకీయ ప్రసంగాలు చేస్తే మేం కలగజేసుకోవాల్సి ఉంటుంది. గతంలో కోమటిరెడ్డి మంత్రిగా ఉన్నారు. ఆయన హయాంలోనే మూసీ ఈవిధంగా తయారైంది" అని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. అనంతరం కోమటిరెడ్డి మాట్లాడుతూ ఘాటుగా స్పందించారు. "హరీశ్‌రావు బీఆర్ఎస్‌కు డిప్యూటీ లీడరా? ఎమ్మెల్యేనా? ఏ హోదాతో మాట్లాడుతున్నారు?ఆయనకు ప్రశ్నించే హక్కు లేదు. ప్రతిపక్ష నేత ఏడాదిగా సభకు రాకపోవడం.. తెలంగాణ ప్రజలను అవమానపరచడమే. లేని వాళ్లు అక్కడ ఇబ్బందులు పడుతున్నారు. బీఆర్ఎస్ నేతలకు కనికరం లేదు. ఎస్ఎల్‌బీసీ సొరంగం 70 శాతం పూర్తిచేశాం. నీటిపారుదలశాఖ మంత్రిగా ఉన్న సమయంలో హరీశ్‌రావు ఒక్కసారీ సొరంగం వద్దకు రాలేదు. ఆయనకు నల్గొండ గురించి, నా గురించి మాట్లాడే హక్కు లేదు" అని అన్నారు.

## తెలంగాణ ఉద్యమంలో పోరాట యోధుల పేర్లు

# చరిత్రలో నిలవాలి

● తెలంగాణ బిల్లు పెట్టినప్పుడు తెలంగాణ ప్రాంతాన్ని కించపరిచారు ● ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ చరిత్ర కనుమరుగయింది ● డిజిటల్ మీడియాతో పుస్తకాల ప్రాధాన్యత తగ్గుతుంది ● బుక్ ఫెయిర్‌ను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది ● సీఎం రేవంత్ రెడ్డి





తెలంగాణ బ్యూరో ప్రతినిధి: చరిత్రలో ఉద్యమకారుల, ఉద్యమ నేపథ్యం గురించి పుస్తకాల్లో సంక్షిప్తంగా ఉంటుందని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ బుక్ ఫెయిర్ కార్యక్రమానికి హాజరైన సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ తమ కలం, గళం ద్వారా సమాజానికి చైతన్యాన్ని అందించడంతో పాటు ప్రజా పోరాటాలు చేసిన కవులు, కళాకారుల పేర్లు బుక్ ఫెయిర్ వేదికలకు పెట్టడం ద్వారా సందేశాన్ని ఇచ్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో తెలంగాణ బిల్లు పెట్టినప్పుడు పోరాటంలో అమరులైన వారి గురించి చరిత్రలో కొంత నిర్లక్ష్యం ఉంటుందని నేను మాట్లాడారు అని అన్నారు. సాయుధ రైతాంగ పోరాటం, తొలి , మలి దశ తెలంగాణ ఉద్యమంలో కూడా చరిత కొంత వక్రీకరణకు గురైందన్నారు. తెలంగాణ ఉద్యమంలో సమిదలైన వారి కంటే రాజకీయ ప్రయోజనం పొందిన వారికే ఎక్కువ పేరు వచ్చిందన్నారు. తెలంగాణ ఉద్యమంలో పోరాటంలో చేసిన వారి పేర్లు చరిత్రలో ఉండాలి. చదివిన పుస్తకాలు, చైతన్య పర్చిన గానం నుంచి క్రోడీకరించి నేను ఉమ్మడి ఏపీ అసెంబ్లీలో తెలంగాణ బిల్లు పైన మాట్లాడానని గుర్తు చేశారు. సాంకేతిక పరిజ్ఞానం పెరగడంతో డిజిటల్ మీడియా కారణంగా పుస్తకాల ప్రాధాన్యత తగ్గిపోతోందని, హైదరాబాద్ బుక్ ఫెయిర్ ను నిర్వహించడం ద్వారా వచ్చే తరానికి స్ఫూర్తిని స్తున్నారు..చరిత్ర చదువుకుంటూనే భవిష్యత్తు తరాలకు మంచి సందేశం ఇవ్వగలం అని అన్నారు.

**హైదరాబాద్ బుక్ ఫెయిర్‌ను రాష్ట్ర ప్రభుత్వం తప్పకుండా ప్రోత్సహిస్తుంది..**

మంచి సందేశం ఇవ్వడం కోసమే : బుక్ ఫెయిర్‌లో నేను, మా మంత్రులు పాల్గొన్నాం అని గుర్తు చేశారు. సామాజిక చైతన్యం , సమాజంలో వచ్చే మార్పుల పై చర్చించడానికి బుక్ ఫెయిర్ మంచి వేదిక గా ఉంటుందన్నారు. కొత్త తరానికి తెలిసింది గూగుల్ మాత్రమే. చరిత్రకారులు రాసిన పుస్తకాలు చదవడం ద్వారా చరిత్రలో కనుమరుగైన వారికి చరిత్ర తెలుస్తుందన్నారు. పోరాడి అమరులైన వారి గురించి చరిత్ర కారులు రాస్తేనే తెలుస్తుంది. తమ కనుకూలంగా రాయించుకున్న చరిత్ర నే అసలైన చరిత్ర అని గత పదేళ్ల నుంచి కొందరు ప్రచార చేయించుకుంటున్నారు. చరిత్రకారులను గుర్తించుకోవడం కోసమే తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాప్ రెడ్డి పేరు పెట్టుకున్నాం. కాళోజీ, దాశరథి లాంటి కవులెందరో తెలంగాణ తొలి ఉద్యమానికి స్ఫూర్తి ఇచ్చారన్నారు.

## ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులు

# రెండేళ్లలో పూర్తి



తెలంగాణ బ్యూరో్రప్రతినిధి: బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు భూసేకరణకు రూ.37 కోట్లు విడుదల చేశామని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. ఈ వారంలో మరో రూ.22 కోట్లు విడుదల చేస్తామన్నారు. శాసనసభలో ఆయన మాట్లాడారు. అన్ని ప్రాజెక్టులను పద్ధతి ప్రకారం పూర్తి చేస్తున్నట్లు ఉత్తమ్ చెప్పారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయన్నారు. రెండేళ్లలో దీన్ని పూర్తి చేస్తామని తెలిపారు. కాస్ట్ బెనిఫిట్ రేషియో చూసుకుని సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తామని చెప్పారు. స్టేషన్ ఘన్‌పూర్ కాల్వకు రూ.120 కోట్లు మంజూరు చేశామని.. త్వరలో టెండర్లు పిలుస్తామని ఉత్తమ్ పేర్కొన్నారు.

**సభాహక్కుల ఉల్లంఘన నోటీసు ఇచ్చిన బీఆర్ఎస్...**

మరోవైపు బీఆర్ఎస్ సభ్యులు సభాహక్కుల ఉల్లంఘన నోటీసు ఇచ్చారు. సభ ఆమోదం పొందని భూ భారతి బిల్లును చట్టంగా ఎలా ప్రకటిస్తారని ప్రశ్నించారు. సభ్యుల హక్కులకు భంగం కలిగించేలా వ్యవహరించారంటూ నోటీసులు ఇచ్చారు. శాసనసభ్యుల హక్కులను పరిరక్షించాలని సభాపతిని కోరారు.

## అంబేద్కర్ నడయాడిన ప్రాంతాన్ని

# పంచ తీర్థగా అభివృద్ధి చేసింది బిజెపి సర్కార్

● రాహుల్ గాంధీపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి ● ఒక చేతిలో రాజ్యాంగం పట్టుకుని మరొక చేతితో దాడి చేస్తున్నారు ● పార్లమెంట్‌లో దాడిలో నేను ప్రత్యక్ష సాక్షిని ● బిజెపి ఎంపీ రఘునందన్ రావు




న్యూఢిల్లీ బ్యూరో ప్రతినిధి: ఓట్ల కోసం కాంగ్రెస్ నేతలు బీఆర్ అంబేద్కర్ వారసులమని చెప్పుకుంటున్నారని బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్‌రావు ధ్వజమెత్తారు. అంబేద్కర్ నడయాడిన ప్రాంతాలను పంచ తీర్థగా బీజేపీ సర్కార్ అభివృద్ధి చేసిందని తెలిపారు. పార్లమెంట్‌లో జరిగిన దాడికి తాను ప్రత్యక్ష సాక్షిని అని ఎంపీ రఘునందన్‌రావు పేర్కొన్నారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్‌రావు అన్నారు. రాహుల్ వ్యవహార శైలిపై స్పీకర్‌కు, పోలీసులకు ఫిర్యాదు చేస్తామన్నారు. అంబేద్కర్ పేరిట కాంగ్రెస్ చేసిన నీచ రాజకీయాల నిరసిస్తూ ఎన్డీఏ ఎంపీలు శాంతియుతంగా, పార్లమెంట్‌లో నిరసన తెలిపారని గుర్తుచేశారు. ఇవాళ గురువారం పార్లమెంట్ వేదికగా రఘునందన్‌రావు మీడియా పాయింట్‌లో మాట్లాడారు. ఒక చేతిలో రాజ్యాంగం పట్టుకుని, పక్కన దౌర్జన్యం చేసే వాళ్లను పెట్టుకొని సీనియర్లను, మహిళలను కూడా గౌరవించకుండా రాహుల్ గాంధీ వ్యవహరించారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ మంత్రి, ఎంపీ సారంగి గాయాలకు కారణమైన రాహుల్ గాంధీపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అంబేద్కర్‌కు వారసులమని చెప్పే ప్రయత్నం చేస్తుందన్నారు.రెండుసార్లు అంబేద్కర్‌ని ఓడించిన పార్టీ కాంగ్రెస్ అని గుర్తుచేశారు.

ప్రత్యక్ష ఎన్నికల్లో అంబేద్కర్‌నీ ఓడించడమే కాకుండా, తమ కుటుంబానికి కాంగ్రెస్ భారతరత్న ఇచ్చుకుందని మండిపడ్డారు. ఈ దేశ రాజ్యాంగ నిర్మాతకు అంబేద్కర్‌కు మాత్రం ఎందుకు భారతరత్న ఇవ్వలేదని ప్రశ్నించారు. ఓట్ల కోసం కాంగ్రెస్ నేతలు బీఆర్ అంబేద్కర్ వారసులమని చెప్పుకుంటున్నారని ధ్వజమెత్తారు. అంబేద్కర్ నడయాడిన ప్రాంతాలను పంచ తీర్థగా బీజేపీ సర్కార్ అభివృద్ధి చేసిందని తెలిపారు. పార్లమెంట్‌లో జరిగిన దాడికి తాను ప్రత్యక్ష సాక్షిని అని ఎంపీ రఘునందన్‌రావు పేర్కొన్నారు. ప్రతి దానికీ అంబేద్కర్ పేరు ప్రస్తావించడం కాంగ్రెస్‌కు ఫ్యాషన్‌గా మారిందని.. ఆయన పేరు కాకుండా దేవుడిని స్మరించుకుంటే ఏడు జన్మలు స్వర్గం లభిస్తుందని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలను ప్రధాని నరేంద్రమోదీ గట్టిగా సమర్థించారు. అంబేద్కర్ చరిత్రను తుడిచిపెట్టేందుకు ఆ పార్టీ పన్నని కుట్ర లేదని విమర్శించారు. బాబాసాహెబ్‌ను అవమానించిన ఆ పార్టీ చరిత్రను, వాస్తవాల చిట్టాను షా రాజ్యసభలో బయటపెట్టారని.. అది చూసి కాంగ్రెస్ నేతలు బిత్తరపోయారని అన్నారు. అందుకే అంబేద్కర్‌ను ఆయన అవమానించారని, కేబినెట్ నుంచి బహిష్కరించాలంటూ కొత్త నాటకాలు మొదలుపెట్టారని మండిపడ్డారు. 'వారి దురదృష్టం ఏమిటంటే.. ప్రజలకు నిజం తెలుసు' అని ప్రధాని బుధవారం 'ఎక్స్'లో వరుస ట్వీట్లు చేశారు. అటు కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్‌సింగ్, అశ్వినీ వైష్ణవ్, కిరెన్ రిజిజు కూడా షాకు అండగా నిలిచారు. తాను అంబేద్కర్‌కు వ్యతిరేకంగా ఒక్కనాటికీ మాట్లాడనని షా తేల్చిచెప్పారు.

## తెచ్చిన అప్పుల కంటే

# కట్టిన చెల్లింపులే ఎక్కువ

● అసెంబ్లీలో అప్పులు, వాటి చెల్లింపులపై స్వల్పకాలిక చర్చ ● అధికారంలోకి వచ్చిన వెంటనే ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేశాం ● మొత్తం అప్పు రూ.6లక్షల 71 వేల కోట్లు ● అప్పులపై హరీష్‌రావు అనేక ఆరోపణలు చేశారు ● ఉన్నవి లేనట్టు, లేనివి ఉన్నట్లు చెప్పడం హరీష్‌రావుకు వెన్నతో పెట్టిన విద్య ● డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



తెలంగాణ బ్యూరో్రప్రతినిధిః తెలంగాణ అసెంబ్లీలో అప్పులు, వాటి చెల్లింపులపై స్వల్పకాలిక చర్చ జరిగింది. ఈ చర్చలో భాగంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడారు. తాము అధికారంలోకి వచ్చినప్పుడు ఆర్థిక పరిస్థితిపై శ్వేత పత్రం విడుదల చేశామని తెలిపారు. మొత్తం అప్పు 6 లక్షల 71 వేల కోట్లు ఉంది.. చేసిన అప్పులు సరిగా చెప్పలేదు.. సభను తప్పుదోవ పట్టించారని ప్రతిపక్షం తప్పు పట్టిందని అన్నారు. ఏడాదిలో మీరు అప్పులు చేశారంటూ సభ్యులు ప్రశ్నించారు.. అప్పులపై హరీష్‌రావు అనేక ఆరోపణలు చేశారన్నారు. తాను చెప్పే వివరాలు తప్పని ఆర్బీఐ పేరుతో కొన్ని పత్రాలు చూపిస్తున్నారు.. ఉన్నవి లేనట్టు.. లేనివి ఉన్నట్లు చెప్పడం హరీష్ రావుకు వెన్నతో పెట్టిన విద్య అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విమర్శించారు. బీఆర్ఎస్ నేతలు పెండింగ్ బిల్లులే రూ.40వేల 150 కోట్లు పెట్టారు.. అప్పులు, పెండింగ్ బిల్లులు కలిపితే రూ.7లక్షల 19వేల కోట్లు అని భట్టి విక్రమార్క తెలిపారు.

తాము అధికారంలోకి వచ్చాక లక్ష కోట్లు అప్పు చేశామని.. తాము ఏం చేయలేదని ఆరోపిస్తున్నారని డిప్యూటీ సీఎం అన్నారు. ఏడాదిలో తాము చేసిన అప్పుల వివరాలను సభ దృష్టికి తీసుకొస్తున్నాం.. రూ.52 వేల 118 కోట్లు అప్పు చేశాం.. రూ. 26 వేల కోట్లు వడ్డీ చెల్లించామని తెలిపారు. రూ. 8855 కోట్లు అదనంగా ఆదాయం నుండి వచ్చింది కట్టామని డిప్యూటీ సీఎం తెలిపారు. దుబారా ఎవరు ఖర్చు చేయలేదు.. 1 లక్ష 18 వేల 364 కోట్లు అప్పులకు చెల్లించాం.. తెచ్చిన అప్పుల కంటే కట్టిన చెల్లింపులే ఎక్కువ అని అన్నారు. రూ. 40 వేల కోట్లు పెండింగ్ బిల్లులు పెడితే.. రూ. 12 వేల కోట్ల బిల్లులు క్లియర్ చేశామని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. పదేళ్ల భోజనం సప్లై చేసే కాంట్రాక్టర్లకు కూడా బిల్లులు ఇవ్వలేదు.. దీంతో పిల్లలకి ముక్కిపోయిన బియ్యం సరఫరా చేస్తున్నారన్నారు. బిడ్డల భవిష్యత్తు రాష్ట్ర భవిష్యత్తు అని భావించే తాము.. మెస్ ఛార్జీలను పెంచామని, కాస్మొటిక్ చార్జీలు పెంచామని తెలిపారు. ఇది తమ కమిట్‌మెంట్ అని భట్టి విక్రమార్క అన్నారు. ఆర్బీఐ రిపోర్ట్ అంటూ హరీష్ చెప్తున్నారు.. 2024లో 3లక్షల 88 వేల కోట్లు హరీష్ పెట్టిన బడ్జెట్ వివరాలే ఆర్బీఐ పేరుతో చెప్తున్నారన్నారు. బడ్జెట్‌లో పెట్టిన అంశాలే ఆర్బీఐ చెప్తుంది.. ఆర్బీఐ కొత్తగా ఆడిట్ చేయదని డిప్యూటీ సీఎం తెలిపారు. రాష్ట్ర బడ్జెట్ వివరాలతోనే ఆర్బీఐ వివరాలు చెప్తుంది.. హరీష్ రావు చెప్తున్న వివరాలుఆయన పెట్టిన బడ్జెట్ పత్రాల లోనివేనని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# నేను పేదల పక్షపాతిని

● మిల్లు భూములు కార్మికుల కుటుంబాలకు చెందాల్సిందే ● అజంజాహీ మిల్స్ స్థలం కోసం పోరాటం చేశా ● మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి



తెలంగాణ బ్యూరో్రప్రతినిధి: తాను పేదలకు అన్యాయం చేసే వ్యక్తిని కాదని, అవినీతి సొమ్ము తినే వ్యక్తిని అస్సలు కాదని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి అన్నారు. తన రాజకీయ జీవితం జీవితం మొత్తంలో పేదల కోసమె పోరాటం చేశాన్నారు. కొందరు రాజకీయ ప్రత్యర్థులు కావాలనే తనపై విమర్శలు చేస్తున్నారన్నారు. కార్మికుల పక్షాన పోరాటం చేసి వారికి న్యాయం జరిగేలా చేస్తానని కొండా మురళి చెప్పుకొచ్చారు. అజంజాహీ మిల్స్ యూనియన్ కార్యాలయ స్థలం కబ్జా ఆరోపణలపై కొండా మురళి స్పందిస్తూ పై వ్యాఖ్యలు చేశారు. మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి మాట్లాడుతూ... 'ఆజంజాహీ మిల్లు భూములు కార్మికుల కుటుంబాలకు చెందాల్సిందే. నా రాజకీయ జీవితం మొత్తం పేదల పక్షాన పోరాటం చేస్తున్నాను. నేను బీఆర్ఎస్‌లో ఉన్నప్పుడు అజంజాహీ మిల్లును కుడాకు ఇవ్వొద్దని కేటీఆర్‌కు చెప్పాను. అప్పటి ఎమ్మెల్యే, కుడా చైర్మన్ నన్ను విభేదించారు. అజంజాహీ మిల్స్ స్థలం కోసం పోరాటం చేశాను. నేను హైదరాబాద్‌లో ఉన్నపుడు నమశ్శివాయ నాకు ఫోన్ చేశాడు. వేల మందికి ఉపాధి ఇచ్చే షాపింగ్ మాల్ ప్రారంభానికి రావాలని చెప్పారు. చట్టపరంగా 1200 గజాల కొనుక్కున్నానని చెప్పాడు. కేటీఆర్, సంతోష్, కవితకు అప్పులిచ్చిన వ్యక్తి నమశ్శివాయ. అలాంటి వ్యక్తి నా దగ్గరకు వస్తే కాదనలేకపోయాను. అందుకే ఆ స్థలంలో షాపింగ్ మాల్ భూమి పూజకు హాజరయ్యాను' అని తెలిపారు. 'నేను పేదలకు అన్యాయం చేసే వ్యక్తిని కాదు. నమశ్శివాయ స్థలం కుడాకు చెందినది కాదు, ఏ సంస్థకు చెందినది కూడా కాదు. అయినప్పటికీ ఆ స్థలంలో ఎలాంటి పని చేయొద్దని చెప్పాను. కార్మికుల పక్షాన పోరాటం చేసి వారికి న్యాయం జరిగేలా చేస్తాను. నేను అవినీతి సొమ్ము తినే వ్యక్తిని కాదు. అజంజాహి కార్మిక భవనం స్థలంపై కార్మికుల పక్షాన కొట్లాడిందే నేను. ఓం నమశ్శివాయ అనే వస్త్ర వ్యాపారి నా సహాయం కోరాడు. శత్రువుకు భయం పుట్టించేందుకే ఆ వ్యాపారితో మాట్లాడిన మాట వాస్తవమే. కానీ నేనెప్పుడూ కార్మికుల పక్షమే. ఆ భూమిపై పూర్తి స్థాయిలో సర్వేచేయించి, కార్మికులకు ఫంక్షన్ హాల్ నిర్మిస్తాము. కొందరు రాజకీయ ప్రత్యర్థులు కావాలనే విమర్శలు చేస్తున్నారు. రికార్డుల్లో కార్మికుల పేర్లు లేవు. ఆ స్థలం 2015లోనే వస్త్ర వ్యాపారికి మ్యుటేషన్ అయింది. అయినా వారికి సగం స్థలం ఇప్పిస్తాము. అజంజాహి మిల్ 11 గుంటలపై వివాదం చేస్తున్నారు. వరంగల్ సెంట్రల్ జైలును ఎందుకు తరలించారు?. ఆ జైలులో ఉన్న విలువైన బండలు ఏమయ్యాయ్?' అని కొండా మురళి ప్రశ్నించారు.

## మోహన్‌బాబు ముందస్తు బెయిల్ పిటిషన్‌పై తీర్పు వాయిదా

తెలంగాణ బ్యూరో్రప్రతినిధి: నటుడు మోహన్‌బాబు హైకోర్టులో దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ ముగిసింది. తీర్పును న్యాయస్థానం ఈనెల 23వ తేదీకి వాయిదా వేసింది.



# అసెంబ్లీలో మాటల యుద్ధం

● అధికార, విపక్ష నేతల మధ్య తీవ్ర వాగ్వాదం ● సభ నడిపే తీరు ఇదేనా అని మాజీ మంత్రి హరీశ్ రావు ప్రశ్న ● సభ్యులకు సమాచారం లేకుండా ఎలా మాట్లాడుతారన్న బీజేపీ పక్ష నేత మహేశ్వర్‌రెడ్డి ● నిబంధనల ప్రకారం సభ నిర్వహించాలన్న ఎంఐఎం నేత అక్బరుద్దీన్ ● స్పీకర్ క్షమాపణ ఎందుకు చెబుతారన్న మంత్రి శ్రీధర్‌బాబు

తెలంగాణ బ్యూరో్రప్రతినిధి: తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు వాడీవేడిగా సాగుతున్నాయి. సభ కార్యకలాపాలపై సభ్యులకు సరిగ్గా సమాచారం ఇవ్వట్లేదని విపక్షాలు అసహనం వ్యక్తం చేశాయి. శాసనసభ నడుపుతున్న తీరుపై విపక్షాలు ఆక్షేపించాయి. సమాచారం లేకుండా ఆర్థిక పరిస్థితిపై చర్చ పెట్టారని విమర్శించాయి. శాసనసభ నిబంధనల ప్రకారం సభ నిర్వహించాలని ఎంఐఎం పక్షనేత అక్బరుద్దీన్.. స్పీకర్ దృష్టికి తెచ్చారు. శాసనసభ నడిపే తీరు ఇది కాదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. సభ్యులకు సమాచారం లేకుండా ఎలా మాట్లాడతారని బీజేపీ పక్షనేత మహేశ్వర్‌రెడ్డి స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో విపక్ష, అధికార సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగి.. సభలో గందరగోళం నెలకొంది. విపక్ష సభ్యుల విమర్శలపై మంత్రి శ్రీధర్‌బాబు స్పందించారు. సభ నిర్వహణలో కొంత సమాచార లోపం జరిగింది... దీనికే స్పీకర్ సారీ చెబుతారా? అని మండిపడ్డారు. స్పీకర్ కార్యాలయం తీసుకునే నిర్ణయాలకు అన్ని పార్టీలు కట్టుబడి ఉండాల్సిందేనని స్పష్టం చేశారు. విపక్షాల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్నపాటి సమాచార లోపానికి క్షమాపణ చెప్పాల్సిన అవసరం లేదన్నారు. "హరీశ్‌రావు, అక్బరుద్దీన్.. ఇద్దరూ సీనియర్ సభ్యులు. సమాచార లోపం జరిగిందని మేమే చెబుతున్నాం. అయినా క్షమాపణ చెప్పాలంటున్నారు. వారు ఏదైనా చెప్పాలనుకుంటే రిక్వెస్ట్ చేయాలి. అంతేకానీ హుకుం జారీ చేయొద్దు. తప్పు చేస్తే తప్పకుండా క్షమాపణ చెబుతాం. ఎంతో ముఖ్యమైన అంశంపై సభలో చర్చ కొనసాగుతుండగా.. చర్చను పక్కదారి పట్టించేందుకే ఇదంతా చేస్తున్నారు. సభ సజావుగా జరగాలని భారాస నేతలు భావించడం లేదు. ప్రభుత్వ పరంగా ఏదైనా పొరపాటు జరిగితే శాసనసభ వ్యవహారాల మంత్రిగా నేను బాధ్యత తీసుకుంటా.. జవాబుదారీగా ఉంటా. అంతేకానీ స్పీకర్ క్షమాపణ చెప్పాలంటే.. ఎలా సాధ్యం అవుతుంది" అని శ్రీధర్‌బాబు అన్నారు.

# అమిత్ షాపై ఆ కేసు బుక్ చేయాలి

● మంత్రి పొన్నం ప్రభాకర్ వార్నింగ్



తెలంగాణ బ్యూరో్రప్రతినిధి: కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై అట్రాసిటీ కేసు బుక్ చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. అంబేద్కర్‌పై బీజేపీ స్టాండ్ ఎంటో అమిత్ షా బయట పెట్టారని చెప్పారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. అమిత్ షా వ్యాఖ్యలపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందించాలన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో బీజేపీ పాత్రనే లేదని స్పష్టం చేశారు. స్వాతంత్ర్య పోరాటం చేస్తుంటే బీజేపీ నేతలు బ్రిటిష్ వారికి తాబేదార్లుగా పని చేశారని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు.

**అమిత్ షా వ్యాఖ్యలు దేశ ప్రజల గుండెలను గాయపరిచింది : టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్..**

అంబేద్కర్ తమకు దేవుడు లాంటివారని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ తెలిపారు. అంబేద్కర్‌పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నానని అన్నారు. అమిత్ షా వ్యాఖ్యలు దేశ ప్రజల గుండెలను గాయపరిచిందని చెప్పారు. అమిత్ షా మాట్లాడిన భాష మనువాద సంస్కృతిని గుర్తు చేసిందని అన్నారు. అమిత్ షాను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని కాంగ్రెస్, సీఎల్పీ డిమాండ్ చేస్తోందని మహేష్ గౌడ్ అన్నారు.

**అమిత్ షా క్షమాపణ చెప్పాలి: కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి..**

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పట్ల అమర్యాదగా మాట్లాడిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా వ్యాఖ్యలకు నిరసనగా పార్లమెంట్ ఎదుట కాంగ్రెస్ ఎంపీలు ఆందోళనకు దిగారు. అమిత్ షా క్షమాపణ చెప్పాలి, రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... రాజ్యసభలో అమిత్ షా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పట్ల చేసిన వ్యాఖ్యలను చూస్తుంటే వారికి రాజ్యాంగం పట్ల నమ్మకం, గౌరవం లేదని అర్థమవుతుందని తెలిపారు. మొన్నటి రోజు రాజ్యసభలో అమిత్ షా మాట్లాడిన మాటలను తాను మాట్లాడలేదు ఎవరో ఎడిట్ చేశారని చెప్పటం హాస్యాస్పదంగా ఉందన్నారు. అమిత్ షా చేసిన తప్పును కప్పి పుచ్చుకొని దేశ ప్రజలను బీజేపీ నాయకులు తప్పుదోవ పట్టిస్తున్నారని ధ్వజమెత్తారు. అంబేద్కర్ పట్ల ఆమర్యాదగా మాట్లాడి బీజేపీ నాయకుల మనసులో ఏముందో వెలిబుచ్చారని అన్నారు. బీజేపీ నేతలకు త్రివర్ణ పతాకం పట్ల కూడా భక్తి లేదని కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు.

## బలగం సినిమా గాయకుడు

# మొగిలయ్య కన్నుమూత



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: బలగం సినిమా గాయకుడు బలగం మొగిలయ్య కన్నుమూశారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన వరంగల్ లోని సంరక్ష ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున మృతి చెందారు. బలగం సినిమా గ్రామీణ నేపథ్యం పాటలతో మొగిలయ్య ఆకట్టుకున్నారు. మొగిలయ్య స్వగ్రామం వరంగల్ జిల్లా, దుగ్గొండి. గతంలో మొగిలయ్య అనారోగ్యంపై ఏబీఎన్ ఆంధ్రజ్యోతిలో కథనాలు వచ్చాయి. దీనిపై ప్రభుత్వం స్పందించి చికిత్స అందించింది. కిడ్నీలు ఫెయిల్ కావడంతో ప్రతి రోజూ డయాలసిస్ చేయించుకుంటున్నారు. ఇవాళ తెల్లవారుజామున ఒక్కసారిగా ఆయన ఆరోగ్యం క్షీణించడంతో మృతి చెందారు. మొగిలయ్య మృతితో టాలీవుడ్?లో విషాదం నెలకొంది. మొగిలయ్య మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో కమెడియన్ వేణు దర్శకత్వంలో తెరకెక్కిన బలగం సినిమా సూపర్ హిట్?గా నిలిచిన విషయం తెలిసిందే. ఎలాంటి అంచనాలు లేకుండా వచ్చిన ఈ సినిమా ఇండస్ట్రీని షేక్ చేసింది. ప్రస్తుత ఉరుకుల పరుగుల జీవితంలో మర్చిపోయిన మానవ సంబంధాలను ఈ సినిమా ద్వారా వేణు అద్భుతంగా చూపించడంతో బలగం సినిమా అందరినీ ఆకట్టుకుంది.

# ఫార్ములా ఈ-కార్ రేసింగ్ కేసు - ఏ1గా కేటీఆర్

● 13(1)(ఏ)13(2)పిసి యాక్ట్, 409, 120బి ఐపిసి సెక్షన్స్ కింద కేసు నమోదు ● ఏసీబీకి అందిన ఫిర్యాదు ప్రభుత్వం విచారణ ● బయటపడ్డ అవకతవకలు ● ప్రభుత్వ నిధులు 54 కోట్ల 88లక్షల 87వేల043 అక్రమ బదిలీలు ● యూకేకి చెందిన ఎఫ్ఈఓ ఫార్ములా ఈ ఆపరేషన్ లిమిటెడ్ కంపెనీ ● స్పందించిన మాజీ మంత్రి - అన్ని వాస్తవాలు వివరిస్తానని స్పష్టం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఫార్ములా ఈ-కార్ రేసింగ్?పై ఏసీబీ విచారణ మొదలైంది. రేసింగ్‌లో అవకతవకలపై కేసు నమోదు చేసింది. ఇందులో ఏ1గా అప్పటి మున్సిపల్ శాఖ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఏ2గా ఐఏఎస్ అధికారి అర్వింద్ కుమార్, ఏ3గా హెచ్ఎండీఏ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డి పేర్లను చేర్చింది. త్వరలోనే ఈ కేసు విచారణ నిమిత్తం ఏసీబీ వీరికి నోటీసులు జారీ చేసే అవకాశముంది.

**ఆర్బీఐ అనుమతి లేకుండానే చెల్లింపులు :** ఈ వ్యవహారంలో కేటీఆర్‌పై విచారణ జరిపేందుకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఇటీవలే ప్రభుత్వానికి అనుమతి మంజూరు చేశారు. గవర్నర్ అనుమతితో సర్కారు తదుపరి చర్యలకు ఉపక్రమించింది. సోమవారం కేబినెట్ సమావేశంలో నిర్ణయం మేరకు ఈ-కార్ రేసింగ్?పై విచారణ చేపట్టాలని ఏసీబీకి మంగళవారం సీఎస్ శాంతికుమారి లేఖ రాశారు. ఈ-కార్ రేసింగ్‌లో వివాదాస్పదంగా మారిన విదేశీ సంస్థకు నగదు చెల్లింపులపై ప్రధానంగా దర్యాప్తు జరగనుంది. హెచ్ఎండీఏ బోర్డు, ఆర్థికశాఖ, ఆర్బీఐ అనుమతి లేకుండానే రూ.55 కోట్ల చెల్లింపులు జరిగాయి.

వీటిలోనూ రూ.46 కోట్ల వరకు డాలర్ల రూపంలో చెల్లించారనేది ప్రధాన అభియోగం. విదేశీ సంస్థకు నగదు చెల్లింపులపై ఏసీబీ దర్యాప్తు చేయనుంది. ఫార్ములా ఈ-కార్ రేసింగ్‌పై 2022 అక్టోబరు 25న కుదిరిన ఒప్పందం కుదిరింది. ఫార్ములా-ఈ ఆపరేషన్స్, ఏస్ నెక్స్ట్ జెన్, పురపాలక శాఖలు ఒప్పందం కుదుర్చుకున్నాయి. 9, 10, 11, 12వ సీజన్ల కార్ రేస్‌లు హైదరాబాద్‌లో నిర్వహించేలా ఒప్పందం కుదిరింది. 2023 ఫిబ్రవరి 10, 11 తేదీల్లో నెక్లెస్‌రోడ్‌లో తొమ్మిదో సీజన్ రేసింగ్ నిర్వహించారు.

నిబంధనలు విరుద్ధంగా అనుమతులు ఎవరిచ్చారు : ప్రభుత్వ ఆదేశాల మేరకు కేసు నమోదు చేసిన ఏసీబీ తన విచారణలో నిబంధనలకు విరుద్ధంగా ఈ-రేసింగ్‌కు నిధుల చెల్లింపునకు అనుమతులు ఎవరు ఇచ్చారు?, నిధులు ఎక్కడికి చేరాయి, ఎవరెవరి చేతులు మారాయో దర్యాప్తు చేయనుంది.

**అన్ని వాస్తవాలు వివరిస్తా :** కాగా ఫార్ములా ఈ-కార్ రేసింగ్ కేసు నమోదుపై మాజీ మంత్రి కేటీఆర్ స్పందించారు. ఈ-కార్ రేసులో కుంభకోణం జరిగిందని అంటున్నారని, కావాలంటే దీనిపై శుక్రవారం శాసనసభలో చర్చ పెట్టాలని డిమాండ్ చేశారు. తాను సభలో అన్ని వాస్తవాలు వివరిస్తానని ప్రభుత్వానికి దమ్ముంటే చర్చ పెట్టాలని సవాల్ విసిరారు. ఇదిలావుంటే, కేటీఆర్ మీద నమోదైన కేసుపై మాజీ మంత్రి హరీష్ రావు అసెంబ్లీలో స్పందించారు. రాష్ట్ర ప్రతిష్టను పెంచడానికి ఈ ఫార్ములా రేసు నిర్వహించామన్నారు. చెల్లింపులు కూడా పారదర్శకంగా జరిగాయని తెలిపారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే గొంతు నొక్కడానికి కేసులు పెడుతున్నారని హరీష్ రావు మండిపడ్డారు. ఫార్ములా రేస్‌పై అసెంబ్లీలో చర్చ పెట్టాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావు డిమాండ్ చేశారు.

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION
Tender Notice No.: 414/2023/F5/PH/CVO/CMOH, Dt: 19.12.2024
Name of the Works: 4, Value of Works : Dog Food (supply food for 3,000 dogs for a period of 3 months i.e from 01.01.2025 to 31.03.2025), Rs.4,05,000/-, 6 Nos. of Dog Catching Vehicles for a period of 3 months i.e from 01.01.2025 to 31.03.2025, Rs.9,90,00/- & 2 Nos. of Cattle Catching Vehicles for a period of 3 months i.e. from 01.01.2025 to 31.03.2025, Rs.8,10,000/-, 500 no. of Doses of Human ARV (including intra- Dermal Syringes) for a period of 3 months i.e from 01.01.2025 to 31.03.2025, Rs.1,85,000/-
Tender Opening Date : 20-12-2024; Closing Dt : 28-12-2024.
Note : Further details at http://www.tender.apeprocurement.gov.in
O/o. the CMOH, Cell No. 8886338111.
For Commissioner

# సంపాదకీయం

editpage@suryaa.com

ప్రపంచ మానవాళి పలు సమస్యల సంక్షోభాల్లో కూరుకుపోతున్నది. పేదరికం కోరలు చాస్తున్నది. అసమానతలు రాజ్యమేలుతున్నాయి. వివక్షలు ఒళ్లు విరుస్తున్నాయి. అనారోగ్యాలు ఆగం చేస్తున్నాయి. ఆకలి కేకలు ప్రాణాలు తీస్తున్నా యి. యుద్ధాలు మారణహెూమాలా సృష్టిస్తున్నాయి. కన్నీటి వరదలు పారుతు న్నాయి. అంతర్గత సంక్షోభాలు అంతుచూస్తున్నాయి. సామాజిక న్యాయం సత్తు బడుతున్నది. ఆహార అభద్రత నరకం చూపిస్తున్నది. సమస్యలు ప్రపంచ మానవాళిని తరుముతున్నాయి. కుల మత విభేదాల కాళ్లు కంపుకొడుతున్నది. మానవత్వం మంటగలుస్తున్నది.

ప్రపంచవ్యాప్త 8.2 బిలియన్ల ప్రజలు పలు సమస్యలతో సతమతం అవుతున్న వేళ మానవీయ కోణాన్ని తట్టి లేపుతూ, అభాగ్యుల శ్రేయస్సుకు సంఘీభావం తెలుపవలసిన సందర్భం వచ్చిందని గుర్తు చేయడానికి ప్రతి ఏట 20 డిసెంబర్ రోజుల ప్రపంచ దేశాలు "అంతర్జాతీయ మానవ సంఘీభావ దినం (ఇంటర్నే షనల్ హూమన్ సాలిడారిటీ డే)" పాటించుట 2005 నుంచి ఆనవాయితీగా మారింది. ప్రపంచమే ఓ అద్భుత వైవిధ్యత నెలవు. సంస్కృతి వారసత్వాలకు అదో ఆదరువు. ప్రపంచ దేశాలు, ప్రాంతాలు విలక్షణ జీవన విధానాలతో కొన సాగుతున్నాయి. మానవ

## మానవ సంఘీభావ హస్తాలే పేదల సంక్షేమానికి గొడుగులు

సమాజం మానవీయతను ప్రదర్శిస్తూ పేదల పాలిట దైవాలుగా నిలిచి, ఆకలిని అంతం చేయడానికి తమ సహాయ సంఘీభావాలను తెలియజేయాల్సిన సమయం ఆసన్నమైనదని ఐరాస భావిస్తున్నది.

అంతర్జాతీయమానవ సంఘీభావ దినం వేదికగా భిన్నత్వ ప్రపంచాన్ని ఏకత్వ భావనతో చూడడం, ప్రభుత్వాలు మానవ సమస్యల పరిష్కారాలకు తగు చర్యలు తీసుకోవడం, మానవ ఏకీకరణ ప్రాధాన్యాలను అవగాహన పర్చడం, ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనకు సంఘీభావ ప్రదర్శనలు చేయడం, పేదరిక నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయడం, సామాజిక న్యాయాలను కల్పించడం లాంటి అంశాలను చర్చించడం జరుగుతుంది. పరమత సహనం, పరహిత సద్గుణాలు నేటి తక్షణ అవసరం అని ప్రచారం చేయాల్సిన శుభ సందర్భం. దయ, కరుణ భావాలను పెంచి పోషించడం, విశ్వ మానవ ఐక్యతకు సంఘీ భావాన్ని ప్రకటించడం కొనసాగాలి.

విభేదాలు తాత్కాలికమైనవని, చర్చలతో సమస్యలకు పరిష్కారాలు దొరుకుతా యని, ప్రపంచ శాంతి శాశ్వతమని, ప్రజా శ్రేయస్సే మన నినాదం కావాలని కోరుకుంటేనే రేపటి తరం సుఖశాంతులతో మనగలుగుతుందని తెలుసుకొని మానవత్వ పంట పండించడానికి సహాయ, సలహా, సంఘీభావాలను తెలియజేద్దాం. ప్రపంచ మానవ ఏకీకరణకు సంఘీభావ విత్తులు నాటుదాం.

# సిరియాలో ప్రజాస్వామ్యం చిగురిస్తుందా?

- అసద్ ఒక నియంతలా శాసించాడు
- కొన్ని లక్షల మంది దేశం విడిచి పెట్టి వెళ్లి పోయారు
- సొంత పౌరులపై జరిపిన రసాయన దాడులు
- రసాయన దాడి లో 1300 మంది పౌరులు బలి
- అంతర్యుద్ధం కారణంగా ఆర్థిక అనిశ్చితి

ఏకేవీ ప్రకాష్,
9490254161




పశ్చిమ ఆసియాలోని సిరియా తన ఆర్థిక వ్యవస్థలో 40 శాతం ఆయిల్ ఎగుమతులపై ఆధారపడ్డ దేశం. ఇరాక్, జోర్డాన్, ఇజ్రాయిల్, టర్కీ, లెబనాన్, మధ్యధరా సముద్రంతో సరిహద్దులు పంచుకుంటున్న దేశం సిరియా. 2000సం.లో తండ్రి మరణానంతరం పాలనాపగ్గాలు చేపట్టిన బషర్ అల్ అసద్ కొంతకాలం ప్రజాస్వామ్యయుతంగా పాలించాడు. 2011 నుండి అసద్ నియంతృత్వ పోకడలతో సిరియాలో అంతర్యుద్ధం మొదలైంది. అసద్ ఒక నియంతలా శాసించాడు. అసద్ జైళ్లలో అమానుషంగా లక్ష మందికి మరణశిక్షలు, అనధికారికంగా 3లక్షల మందికి మరణశిక్షలు విధించాడు. కొన్ని లక్షల మంది దేశం విడిచి పెట్టి వెళ్లారు. 2013 ఆగష్టు 21న అసద్ ప్రభుత్వం సొంత పౌరులపై జరిపిన రసాయన దాడి కారణంగా 1300 మంది పౌరులు బలయ్యారు. అసద్ వికృత పాలనకు ఇది పరాకాష్ట.

అంతర్యుద్ధం కారణంగా ఆర్థిక అనిశ్చితి నెలకొనడంతో పాటు, సిరియాకు ప్రధానంగా సాయం అందిస్తున్న దేశాలు రష్యా, ఇరాన్ లు తమ స్వంత యుద్ధాల కారణంగా సాయం అందించడం ఆపేసాయి. సిరియా ఆర్థికంగా కుదేలైంది. సిరియాలో కొంత భాగాన్ని ఐసిస్ ఉగ్రవాద సంస్థ, కొంత భాగాన్ని హయత్ తహ్రీర్ అల్ షమ్, కొంత భాగాన్ని సిరియన్ నేషనల్ ఆర్మీ ఆక్రమించగా 65 శాతం భూభాగం మాత్రమే అసద్ పాలనలో ఉంది.

అసద్ పాలనతో విసిగి వేసారిన ప్రజలు హయత్ తహ్రీర్ అల్ షమ్ సాయుధ సంస్థకు (హెచ్ టి ఎస్) మద్దతు పలకడంతో,టర్కీ ప్రోద్బలంతో అబూ మహమ్మద్ అల్ జోలాని నేతృత్వంలో హెచ్ టి ఎస్ అసద్ మిలటరీ పై పెద్ద ఎత్తున దాడులు చేసి డిసెంబర్ 8వ తేదీన రాజధాని దమాస్కస్ ను స్వాధీనం చేసుకున్నారు. అసద్ రష్యాకు పారిపోయాడు. అసద్ ప్రభుత్వం కూలిపోవడంతో అక్కడి ప్రజలు, యూరోపియన్ దేశాలు హర్షాతిరేకాలు వ్యక్తం చేశాయి. తిరుగుబాటు దారుల చేతుల్లో ఉన్న సిరియా భవిష్యత్తు పెనం నుంచి పొయ్యిలో పడ్డట్టు అగమ్య గోచరంగా మారింది.

కుక్కలు చింపిన విస్తరి ఆయిన సిరియాపై ఇదే అదనుగా పక్కనే ఉన్న ఇజ్రాయిల్ బఫర్ జోన్ లో ఉన్న గోల్డెన్ హైట్స్ ప్రాంతాన్ని వశం చేసుకుంది. అంతేకాకుండా తిరుగుబాటు శక్తులకు ఆయుధాలు దొరక కూడదనే నెపంతో సిరియా సైనిక స్థావరాలపై వందలకొద్దీ వైమానిక దాడులు చేసింది.

గతంలో అమెరికాను వ్యతిరేకించిన గడాఫీ ప్రభుత్వాన్ని కూలదోసేందుకు నాటో కూటమి దేశాలన్నీ తిరుగుబాటు శక్తులను ఆనాడు ప్రోత్సహించాయి. 2011 లో గడాఫీ సర్కారు కూలిపోయిన తర్వాత లిబియాలో ఇప్పటివరకు అధికారం కోసం కుమ్ములాడుకుంటూనే ఉన్నారు. మరి సిరియాలో ప్రజాస్వామ్య ప్రభుత్వం చిగురించగలదా? అల్ ఖైదా, అల్ నుస్రా వంటి ఉగ్రవాద సంస్థల నేపథ్యం ఉన్న రెబల్స్ నేత అబూ మహమ్మద్ అల్ జోలాని చేతుల్లో సిరియా భవిష్యత్తు మరింత అంధకారంగా మారనుందా? సిరియాలో నిజమైన ప్రజాస్వామ్యం రాజ్యమేలుతుందా? అనేదే లక్ష డాలర్ల ప్రశ్న.

సిరియాను అదుపులోకి తెచ్చుకునేందుకు ఎప్పటి నుండో అమెరికా పెద్ద ఎత్తున తిరుగుబాటుదారులను ప్రోత్సహించింది. అమెరికా మిల టరీ కూడా 50 కోట్ల డాలర్లతో తిరుగుబాటుదారులకు శిక్షణ, ఆయుధాలను అందించింది. అమెరికా నుంచి నిధులు పొందిన ఫ్రీ సిరియన్ ఆర్మీ వంటి సంస్థలు చివరకు టర్కీ అనుకూల సిరియన్ నేషనల్ ఆర్మీగా మారిపోయింది. సిరియాలో ఇప్పటికీ చమురు నిల్వలు ఉన్న ప్రాంతాలపై అమెరికా ఆధిపత్యం ఉంది. కానీ అమెరికా ప్రయత్నాలన్నీ విఫలమై అమెరికా ప్రమేయం లేకుండానే టర్కీ కనుసన్నల్లో సిరియాలో పరిస్థితులు చకచకా మారిపోవడం అమెరికా నూతన అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌కు మింగుడు పడడం లేదు. సిరియా భవిష్యత్తు ఏమిటని విలేకరులు అడిగిన ప్రశ్నకు డోనాల్డ్ ట్రంప్ టర్కీ కీలక పాత్ర పోషించినుందని అన్నారు. ఇప్పటికే సిరియాలో ఉన్న 900 మంది తమ సైన్యాన్ని ఉపసంహరించుకుంటారా అన్న ప్రశ్నను ట్రంప్ దాటవేశారు. సిరియా తమ తొత్తుల చేతికి చిక్కనందుకు ట్రంప్ అసహనాన్ని ప్రదర్శించాడు. ట్రంప్ అసహనం ఇజ్రాయిల్ కు మరింత బలాన్ని చేకూర్చుతుందా? ఇజ్రాయిల్ గోల్డెన్ హైట్స్ నిషేధాజ్ఞలు ఉల్లంఘించడంపై ఐక్యరాజ్యసమితి ఎలా స్పందిస్తుంది? రష్యా, ఇరాన్ ల మౌనాన్ని ఎలా అర్థం చేసుకోవాలి? డ్రూజ్ లు, అల్లావిట్, సున్నిలు, మైనారిటీలు అందరికీ సమాన హక్కు లు ఉంటాయని రెబల్స్ ఇప్పటికే ప్రకటించారు. ఏదీ ఏమైనా తగిన ఆర్థిక సాయం లేనిదే సిరియాలో పరిస్థితులు కుదుటపడేటట్టు లేవు. రెబల్స్ నేత మహమ్మద్ అల్ జోలాని (హెచ్ టి ఎస్) సిరియా భవిష్యత్తు కోసం ఎవరి వైపు మొగ్గుతారనేది ఇప్పుడు అందరినీ ఆలోచింపజేసే ప్రశ్న.

# రైతులకు చేసింది గోరంత,చేయాల్సింది కొండంత!

- దేశవ్యాప్తంగా 60% శాతానికి పైగా ప్రజలు వ్యవసాయ రంగంలోనే
- అనుబంధ పరిశ్రమలపైనా ప్రభుత్వాలు దృష్టి పెట్టాలి
- కొన్ని పంటలకు మాత్రమే ఇస్తున్న నష్ట పరిహారం
- వ్యవసాయ పనిముట్లపై అరకొరగా రైతులకు సబ్సిడీ
- ప్రతి రైతుకు హెల్త్ ఇన్సూరెన్సు అత్యంత అవశ్యకం

- బుగ్గన మధుసూదనరెడ్డి,
9000369660



ఇప్పటివరకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ రంగానికి కొద్దో గొప్పో ప్రాముఖ్యత ఇచ్చే పనిలో భాగంగా పీఎం కిసాన్ నిధి,రైతు భరోసా, కొన్ని పంటలకు మాత్రమే ఇస్తున్న నష్ట పరిహారం ,రైతు పండించే పంటలకు అతి కొద్ది శాతం మాత్రమే ఇచ్చే సబ్సిడీ విత్తనాలు,ట్రాక్టర్, వ్యవసాయ పరికరాల కొనుగోలు వంటి వాటిపై అరకొరగా మాత్రమే రైతులకు సబ్సిడీగా అందజేస్తున్నారు అనే మాట సత్య దూరం కాదు.అయితే దేశ వ్యాప్తంగా 60 % శాతానికి పైగా ప్రజానీకం ఇప్పటికి వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవనం సాగిస్తున్న నేపథ్యంలో అయా రంగ అభివృద్ధిపై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మరింతగా శ్రద్ధ కనబరచాల్సిన ఆవశ్యకత ఎంతైనా వుంది. ఎందుకంటే దేశవ్యాప్తంగా వున్న రైతులలో చాలా మటుకు ఎక్కువ భాగం చిన్న,సన్నకారు రైతులు వున్న నేపథ్యంలో వారికున్న అరకొర ఆదాయాన్ని దృష్టిలో ఉంచుకొని వారికి పెన్షన్ సౌకర్యం కలిగించడంతో పాటు ఏదేని కుటుంబాన్ని పోషించే రైతు అనుకోని పరిస్థితుల్లో ఏదేని ప్రమాదం వల్లనో లేక అన్యూహమైన రీతిలో ఆ రైతుకు మరణం సంభవించినప్పుడో ఆ రైతు తరపున ఆ కుటుంబానికి ఆర్థిక వెసులు బాటు లభించేలా ఆ రైతు తరపున లైఫ్ ఇన్సూరెన్సు సౌకర్యం మన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడితే వారి జీవితాలకు ఎనలేని భరోసాను కల్పించిన వారవుతారు.అదేవిధంగా ఒక చిన్న,పెద్ద కుటుంబాన్ని పోషించే రైతు దురదృష్టవశాత్తు అనారోగ్యం పాలు అయితే ఆయనపై ఆధారపడిన కుటుంబం ఆ రైతుకు వచ్చిన జబ్బును నయం చేసేందుకు తగినంత ఆర్థిక వనరులు వారి దగ్గర లేకపోవొచ్చు అలాంటి సందర్భాలలో హెల్త్ ఇన్సూరెన్సు అత్యంత అవశ్యకం.ఈ స్కీమ్ సైతం అమలు చేసేందుకు కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ఆలోచించాల్సిన అవశ్యకత ఎంతైనా వుంది.ఇంకా చెప్పుకుంటూ పోతే రాత్రనక,పగలనక, వాననక,

ఎండనక ఆరుగాలాలు శ్రమించి పండించే పంటలకు గిట్టుబాటు ధరలు లభించేలా ఈ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర కృషి సల్పాల్సిన గురుతర బాధ్యత వారి భుజస్కంధాలపై ఎంతైనా వుంది. అదేవిధంగా రైతు సోదరులు పంటలు విత్తే విషయంలో వారు తీసుకునే విత్తనాలపై సబ్సిడీ సౌకర్యం,అలాగే పంట వేసిన తరువాత వాటిని కాపాడే నిమిత్తమై వాడే బయో ఫర్టిలైజర్,బయో ఫెస్టిసైడ్స్ మందులపై సబ్సిడీ సౌకర్యాన్ని ప్రవేశపెడితే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సోదరులకు ఎంతో మేలు చేసిన వారవుతారు.ఇలాంటి సౌకర్యాలు అన్ని ప్రతి రైతు పొందేలా వారికి ఒక ప్రత్యేక కార్డును అందజేస్తే ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ప్రతి ఒక్క రైతు వీటి వల్ల లబ్ధి పొందగలడు.అన్నింటికి మించి ఇప్పటి కాలంలో వ్యవసాయరంగం అనేది మోయలేని భారం వంటిది అని ప్రతి ఒక్కరూ భావిస్తూ అయా రంగం వైపు వెళ్లాలంటేనే జంకే పరిస్థితులు ప్రస్తుతం నెలకొన్న నేపథ్యంలో,ప్రస్తుత యువతరం సైతం ఈ రంగంపై అనాశక్తి కనబరుస్తున్న నేపథ్యంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయంలో ఒకటికి,రెండు సార్లు ఆలోచించి ఎలాంటి స్ఫూర్తిదాయకమైన సంస్కరణలు వ్యవసాయరంగంలో చేపడితే యువత వ్యవసాయరంగంపై మెగ్గచూపుతారో, అయా వ్యవసాయ నిపుణులతో చర్చించి మరీ కసరత్తు చేయా ల్సిన తక్షణ కర్తవ్యం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పెద్దలపై ఎంతైనా వుంది.

ఏదిఏమైన ఆనాదిగా భారతదేశ సంస్కృతి,సంప్రదాయాలలో ఒక భాగంగా వుంటూ రావడమే కాదు నిన్న,మొన్నటి వరకు ఒక వెలుగు వెలిగిన వ్యవసాయరంగం అనేక కారణాల రీత్యా, ఒక విధంగా కర్ణుడి చావుకు సవాలక్ష కారణాలు అన్న తరహాలో ప్రస్తుతం తీవ్ర గడ్డు పరిస్థితులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో వ్యవసాయ రంగం తిరిగి పూర్వపు వైభవం దిశగా పయనించేలా, అది ప్రస్తుత,రాబోయే తరం యువతకు మంచి లాభదాయకమైన వృత్తిగా మారేలా చేయాల్సిన గురుతర బాధ్యత మాత్రం ముమ్మాటికీ మన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వల పెద్దలదే అనడంలో ఇసుమంతైనను సందేహం లేదు. ఏమైనా యావత్ దేశానికి పట్టేడు అన్నం పెట్టే అన్నదాతలు తమ వ్యవసాయ రంగంలో ఎలాంటి ఇబ్బందులు, ఒడిదుడుగులు,ఆటుపోట్లు,ప్రతికూల, దయనీయ పరిస్థితులు ఎదుర్కొనకుండా పచ్చగా, సుభిక్ష్యంగా ఉంటేనే మన దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోయేది అనే మాట అక్షర సత్యం.ఎందుకంటే ఇప్పటికి దేశవ్యాప్తంగా కూడా మెజారిటీ ప్రజలు ఎక్కువగా ఆధారపడేది వ్యవసాయరంగం మీదే కాబట్టి మన దేశ పాలకులు ఎక్కువగా వ్యవసాయరంగం మీద మరింతగా ఫోకస్ చేసి,యుద్ధ ప్రాతిపదికన ప్రత్యేక శ్రద్ధాశక్తులు చూపించి ఆరంగ అభివృద్ధికి పెద్ద పీట వేయగలిగితే మన దేశ రూపు రేఖలు,ఆర్థిక స్థితిగతులు సమూలంగా మారిపోవడంతో పాటు,రైతన్నల బాగుదలకు కూడా ఒక బంగారు బాటను చూపినవారవుతారు అనడంలో ఎలాంటి సందేహానికి తావు లేదు.జై కిసాన్! అన్న దాత సుఖీభవ!దేశావ్యాప్తంగా కూడా వ్యవసాయ రంగం మరో పది కాలాల పాటు అంగరంగ వైభవంగా ఒక వెలుగు వెలగాలి!

# సీమ కిచ్చే నీళ్ల కంటే సముద్రంలో కలిసేవే ఎక్కువ



- శ్రీశైలం జలాశయంలో నీటి మట్టం 854 అడుగుల్లో ఉంటేనే ఫలితం
- కానీ 800 అడుగుల నుంచి తెలంగాణ సర్కార్ నీటిని తరలిస్తోంది
- పోతిరెడ్డిపాడు దిగువ భాగంలోకి కాల్వద్వారా రోజు మూడు టిఎంసిలు తరలించాలి
- రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని చేపట్టడమే మార్గం
- తెలంగాణ అభ్యంతరాలను సాంకేతికంగా నివృత్తి చేస్తేనే అదిసాధ్యం

డా. ముచ్చుకోట. సురేష్ బాబు
9989988912

శ్రీశైలం నుంచి రాయలసీమ, నెల్లూరు జిల్లాలకు సరఫరా చేస్తున్న కృష్ణా జలాల కంటే ప్రకాశం బ్యారేజీ నుంచి సముద్రంలో కలుస్తున్న జలాలే అధికం. ఈ నీటిని ఒడిసి పట్టి దుర్భిక్ష ప్రాంతాలను సస్యశ్యామలం చేయాలనే లక్ష్యంతో దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి 2004లో పీహెచ్‌పీ సామర్థ్యాన్ని 44 వేల క్యూసెక్కులకు పెంచారు. శ్రీశైలంలో నీటి మట్టం 881 అడుగుల మేర ఉన్నప్పుడే పీహెచ్‌పీ ద్వారా ప్రస్తుతం ఉన్న డిజైన్ మేరకు 44 వేల క్యూసెక్కులను తరలించవచ్చు. అయితే ఆ మేరకు శ్రీశైలం నీటి మట్టం ఏడాదికి సగటున 15 నుంచి 20 రోజులు కూడా ఉండటం లేదు. ఈ నేపథ్యంలో పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్, శ్రీశైలం కుడి గట్టు కాలువ సామర్థ్యాన్ని 80 వేల క్యూసెక్కులకు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. దుర్భిక్ష ప్రాంతాలకు వరదాయిని 'శ్రీశైలం జలాశయంలో నీటి మట్టం 854 అడుగుల్లో ఉంటేనే రాయలసీమ, నెల్లూరు ప్రాజెక్టులకు కనీసం ఏడు వేల క్యూసెక్కులైనా నీళ్లందుతాయి. కానీ 800 అడుగుల నుంచి తెలంగాణ సర్కార్ నీటిని తరలిస్తుండటం వల్ల జలాశయంలో నీటి మట్టం మెయింటెయిన్ చేయడం కష్టమవుతోంది. కృష్ణా బోర్డు కేటాయింపులు ఉన్నా సరే నీళ్లందని పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో మన వాటా నీటిని వినియోగించుకుని సాగు, తాగునీటి కష్టాలను అధిగమించేందుకు రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని చేపడితే, అది దుర్భిక్ష ప్రాంతాలకు కల్పతరువు.

కృష్ణ జలాలపై రాయలసీమకున్న హక్కులను, శ్రీశైలం జలాశయంలో కేటాయింపులను సద్వినియోగం చేసుకునేందుకు ఉద్దేశించిన రాయలసీమ ఎత్తిపోతల పథకం ప్రశ్నార్థకంగా మారింది. తెలంగాణ నుండి అభ్యంతరాలు అలాగే నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ కేసులతో అర్ధాంతరంగా నిలిచిపోయింది. కృష్ణ బోర్డు పరిధిలోకి వచ్చిన 36 ప్రాజెక్టుల్లో పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యూలేటర్ కూడా ఉంది. శ్రీశైలం 800 అడుగులు నుంచి పోతిరెడ్డిపాడు దిగువ భాగంలోకి కాల్వద్వారా రోజు మూడు టిఎంసిల నీటిని తరలించేందుకు రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని డిజైన్ చేసారు. శ్రీశైలం కుడిగట్టు కాలువతో పాటు తెలుగు గంగ, గాలేరు నగరికి కృష్ణ జలాల్లో కేటాయింపుల మేరకు 102 టిఎంసిల నీరు వరద సమయంలో 30 రోజుల్లో తరలించేందుకు వీలుగా పోతిరెడ్డిపాడు సామర్థ్యాన్ని ప్రభుత్వం పెంపుదల చేసింది. గత రెండు దశాబ్దాలుగా రాయలసీమలోని ప్రాజెక్టులు అసంపూర్తిగా ఉన్నాయి. అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులలో కొన్ని పూర్తయినా వాటికి నీళ్లివ్వాలన్న పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యూలేటర్ సామర్థ్యం పెంచటమే మార్గమని నిపుణులు చెబుతున్నారు. తెలంగాణ అభ్యంతరం తో పాటు గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలతో ఒడిదుడుకులు ఎదుర్కొంటున్న ప్రాజెక్టు ముందుకు కదలాలంటే అటవీ పర్యావరణ అనుమతులు తప్పనిసరి, బోర్డు పరిధిలో పోతిరెడ్డిపాడు ఉన్నంత మాత్రాన అనుమతులు ఉన్నట్లు కాదు. పునర్విభజన చట్టంలోని 11 వ షెడ్యూలులో ప్రస్తావించిన ప్రాజెక్టులన్నీ బోర్డు పరిధిలోకి వచ్చాయి. శ్రీశైలం నుంచి పోతిరెడ్డిపాడు కు నీటిని తరలించే ప్రాజెక్టుకు గతంలో రాష్ట్ర ప్రభుత్వం సవరించిన డిపిఆర్ ప్రస్తుతం అపెక్స్ కౌన్సిల్ పరిశీలనలో ఉంది. పర్యావరణ అనుమతులు వస్తే తప్ప అపెక్స్ కౌన్సిల్ అనుమతించే అవకాశం లేదు. రాయలసీమ జిల్లాలకు కృష్ణ నీరు రావాలంటే ఇదొక్కటే మార్గం. రాయలసీమ ఎత్తిపోతల పథకం ద్వారా శ్రీశైలంలో 881 అడుగులు ఉన్నప్పుడు 44 వేల క్యూసెక్కులు, 854 అడుగులు ఉన్నప్పుడు 6 వేల క్యూసెక్కులు తీసుకెళ్లే అవకాశం ఉంటుంది. ఎప్పుడో తప్ప ఆ స్థాయిలో శ్రీశైలం నీటి మట్టం ఉండదు. శ్రీశైలం ప్రాజెక్ట్ నీటి మట్టం 841 అడుగులకు తగ్గిపోతే పోతిరెడ్డిపాడు నుంచి నీటిని తరలించడం సాధ్యం కాదు. అందువల్లనే 800 అడుగుల నుంచే నీటిని తరలించేలా ఎత్తిపోతల పథకాన్ని డిజైన్ చేసారు. పోతిరెడ్డిపాడు నుంచి వినియోగించుకుంటున్న నీటి కన్నా శ్రీశైలం నుంచి కృష్ణలోకి పరవళ్లు తొక్కుతూ ప్రకాశం బ్యారేజి మీదుగా సముద్రం లోకి కలుస్తున్న నీరు శాతం కనిష్టంగా రెండు రేట్లు, గరిష్టంగా 20 రెట్లు అధికంగా ఉంటుంది. వరదజలాలతో పాటు రెండు రాష్ట్రాల కేటాయింపుల మేరకు వాడుకోలేకపోతున్న నీళ్లు కూడా ఉన్నాయి. ప్రభుత్వం తెలంగాణ అభ్యంతరాలను సాంకేతికంగా నివృత్తి చేసి రాయలసీమ ఎత్తిపోతలను సాధించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అత్యంత కరువు పీడిత అనంతపురం జిల్లాకు కాస్త దప్పిక తీర్చడానికి వీలుగా బచావత్ ట్రిబ్యునల్ తుంగభద్ర జలాశయం నుంచి కె.సి.కెనాల్ కు కేటాయించిన 10 టిఎంసిలను పెన్నా అహెూబిలం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్(పిఎబిఆర్)కు కేటాయించి, ఆ మేరకు కె.సి.కెనాల్ కు శ్రీశైలం జలాశయం నుండి 10 టీఎంసీల నీటిని సర్దుబాటు చేయాలన్న చిరకాల కోరికను మన్నించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో జరిగిన అఖిల పక్ష సమావేశం ఏకగ్రీవ0గా తీర్మానం చేసింది. ఆ మేరకు 2005 ఆగస్టు 14న ప్రభుత్వం ఉత్తర్వులు కూడా జారీ చేసింది.కృష్ణా నదిలో వరద ప్రవాహం 30 రోజులకు మించి ఉండటం లేదని, చెన్నై నగరానికి సరఫరా చేయాల్సిన 15, యస్.ఆర్.బి.సి.కి 19 మరియు కె.సి.కెనాల్ కు 10, మొత్తం 44 టియంసిల నికరజలాలతో పాటు తెలుగు గంగకు 29, గాలేరు – నగరి సుజల స్రవంతి పథకానికి 38 కలిపి 67 టిఎంసిల మిగులు జలాలు, అలాగే త్రాగు నీటి అవసరాలకు స్థూలంగా 112 టిఎంసిలను 30 రోజుల్లో సరఫరా చేయాలంటే పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ను 44,000 క్యూసెక్కుల సామర్థ్యానికి విస్తరించడానికి 2005 లో జరిగిన అఖిలపక్ష సమావేశం ఆమోద ముద్ర వేసింది. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి పూర్తి స్థాయిలో నీటిని తరలించాలంటే శ్రీశైలం జలాశయంలో 854 అడుగుల నీటి మట్టం ఉంటే తప్ప సాధ్యం కాదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1996 జూన్ 15న జారీ చేసిన జి.ఓ.నెం.69 అవరోధంగా ఉన్నాయన్న భావన బలంగా ఉన్నది. దాని ప్రకారం కనీస నీటి మట్టం 834 అడుగులుగా నిర్ధారించబడింది. అంత కంటే దిగువకు నీటి మట్టం పడిపోతే కేవలం త్రాగు నీటి అవసరాలకే నీటిని విడుదల చేయాలి. కానీ, ఆ నిబంధన తరచూ ఉల్లంఘనలకు గురవుతున్నది. 834 అడుగుల నీటి మట్టం లేకపోతే హంద్రీ – నీవా సుజల స్రవంతికి మల్యాల దగ్గర నిర్మించిన ఎత్తిపోతల నుండి నీటి సరఫరా సాధ్యం కాదు. అందుకే కె.సి.కెనాల్ మరియు హంద్రీ – నీవాకు నీటిని తరలించడానికి ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకాన్ని 2008లోనే నిర్మించ తలపెట్టారు. ఈ పథకం ద్వారా 810 అడుగుల నీటి మట్టం దగ్గర నుంచే నీటిని తీసుకెళ్లవచ్చు. అప్రోచ్ కెనాల్ నిర్మాణం కూడా పూర్తైతే 798 అడుగుల నీటి మట్టం నుండి కూడా నీటిని తీసుకెళ్ళవచ్చని చెబుతున్నారు. అందులో ఉన్న ప్రమాదాన్ని కూడా గుర్తెరిగి మాట్లాడితే బాగుంటుంది. ఆ నీటి మట్టం దగ్గర అసలు నీటి లభ్యత ఎంత? శ్రీశైలం జలాశయంలో ఒండ్రుమట్టి చేరిపోతూ నీటి నిల్వ సామర్థ్యం కూడా తరిగిపోతున్న నేపథ్యంలో ఇది సాధ్యమేనా! రాయలసీమకు నీళ్ళిచ్చి మాకు ఇవ్వలేదన్నఅపోహ నాగార్జునసాగర్ కుడి కాలువ ఆయకట్టుదారుల లో, వచ్చిన నీళ్ళ అన్నింటినీ రాయలసీమకు మళ్ళించుకు పోతున్నారన్న దుష్ప్రచారం నిరంతరం విద్వేషాలు రెచ్చగొట్టే దుష్టశక్తులకు అవకాశం కల్పించడానికి ఉపయోగపడుతుంది. అంతే కానీ, ఆచరణలో రాయలసీమకు నేడున్న పరిస్థితుల్లో పై నుంచి శ్రీశైలం జలాశయంలోకి ప్రవాహం పెరిగితే తప్ప సాధ్యం కాదని అందరికీ విధితమే. శ్రీశైలం జలాశయంలో నీటి నిల్వ పెరిగితే ముచ్చుమర్రి నుండి నీటిని తరలించడానికి వీలవుతుంది. ఆ మేరకు తప్పని సరిగా హర్షించ తగ్గ చర్యే. మిగిలి ఉన్న నిర్మాణ పనులను కూడా సత్వరం పూర్తి చేసి, వినియోగంలోకి వస్తే ప్రజలు హర్షిస్తారు. శాస్త్రీయమైన, హేతుబద్ధమైన ఆలోచనలను, ధృక్పథాన్ని పెంపొందించాల్సిన ప్రభుత్వం పుష్కరాలు, పూజలు, పునస్కారాలు, జలహారతులు వగైరా కార్యక్రమాల ద్వారా మూఢనమ్మకాలను, అశాస్త్రీయ భావాలను పెంపొందించే రీతిలో వ్యవహరించడం కూడా ఏ మాత్రం సమర్థనీయం కాదు. పైపెచ్చు, ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడమే. తుంగభద్ర నదీ జలాలు దాదాపు ప్రతి ఏడాది 50, 60 టియంసిలు శ్రీశైలం జలాశయానికి వచ్చి చేరుతున్నాయి. శ్రీశైలం జలాశయానికి చేరిన నీటిని మళ్ళీ ఎత్తిపోతల పథకాల ద్వారా కె.సి.కెనాల్ కు, హంద్రీ – నీవాకు తరలించాల్సి వస్తున్నది. సుంకేసుల ఆనకట్టకు పై భాగంలో తుంగభద్రా నదిపై 15–20 టియంసిల సామర్థ్యంతో గుండ్రేవుల రిజర్వాయరును నిర్మిస్తే ప్రయోజనకరంగా ఉంటుందన్న ప్రతిపాదన ఉన్నది. దానిపై తక్షణం రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించాలి.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.


# రాజ్యసభ ఉపాధ్యక్షుడిపై అభిశంసన తీర్మానం తిరస్కరణ

న్యూఢిల్లీః రాజ్యసభ ఛైర్మన్ జగ్దీప్ ధనడ్ అభిశంసనకు ప్రతిపక్షాలు ఇచ్చిన నోటీసును సభ డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ తిరస్కరించారు. ధన?డ్ను వ్యక్తిగతంగా లక్ష్యంగా చేసుకుని నిరాధార ఆరోపణలతో, ప్రచారం కోసమే నోటీ సు ఇచ్చినట్లు వెల్లడించారు. ఈ మేరకు రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ ఆదేశాలను రాజ్యసభ సెక్రటరీ జనరల్, సభ ముందు ఉంచారు.
అతిపెద్ద ప్రజాస్వామ్యంలో అత్యున్నత రాజ్యాంగ హోదా అయిన ఉపరాష్ట్రపతిని అప్రతిష్టపాలు చేసే చర్యలు దుస్సాహసమని డిప్యూటీ ఛైర్మన్ పేర్కొన్నారు. తనపై నోటీసులు రావడం వల్ల అభిశంసన తీర్మానంపై నిర్ణయం తీసుకోకుండా ధన?డ్ తప్పుకున్నారు. ఈ నేపథ్యంలో డిప్యూటీ ఛైర్మన్ నిర్ణయం నోటీసులు కొట్టివేశారు. డిసెంబర్ 10న వివిధ అంశాలపై అధికార-ప్రతిపక్ష సభ్యుల ఆందోళనలతో పార్లమెంటు ఉభయసభలు వాయిదాపడ్డాయి. ఆ తర్వాత విపక్ష పార్టీల ఎంపీలు రాజ్యసభ ఛైర్పర్సన్ జగదీప్ ధన?డ్పై అవిశ్వాస తీర్మానానికి నోటీసు అందజేశాయి.
సభలో ఆయన ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని వారు ఆరోపి స్తున్నారు. మొత్తం 60 మంది ఎంపీలు అవిశ్వాస తీర్మానం నోటీసుపై సంతకాలు చేశారు. కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ, సమాజ్వాదీ పార్టీ, డీఎంకే, ఆర్జేడీ, సీపీఐ, సీపీఎమ్, జేఎమ్ఎమ్కు చెందిన దాదాపు 60 మంది ఎంపీలు అవిశ్వాస తీర్మానం నోటీసుపై సంతకాలు చేశారు. అయితే, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్పర్సన్ సోనియా గాంధీ, ఇతర పార్టీల ఫ్లోర్ లీడర్లు తీర్మానంపై సంతకాలు చేయలేదు. రాజ్యాంగ పదవుల్లో ఉన్న కాంగ్రెస్ అగ్రనేతలు తీర్మానంపై సంతకం చేయలేదని ఆ పార్టీ వెల్లడించింది.



# జి20 టాలెంట్ వీసాకు కేంద్రం ఆమోదం

- జి20 సమ్మిట్లో ప్రతిపాదనలు తెచ్చిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ
- సైన్స్ అండ్ టెక్నాలజీ పరంగా దేశం మరింత అభివృద్ధి కి అవశ్యం
- ఇప్పటికే ఆస్ట్రేలియా, అమెరికా, బ్రిటన్ దేశాల్లో అమలు



న్యూఢిల్లీః గ్లోబల్ అకడమిక్, టెక్నాలజికల్ సహకారం కోసం కేంద్ర హెూం వ్యవహారాల మంత్రిత్వ శాఖ జి20టాలెంట్ వీసాను ఆమోదించింది . జి20 దేశాలకు చెందిన పండితులు, పరిశోధకులు నిపుణులను ఆకర్షించడం, భారతదేశ శాస్త్రీయ, విద్యా పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం. సెప్టెంబరులో జరిగిన జి20 సమ్మిట్లో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ %+%20 టాలెంట్ వీసా ప్రతి పాదనను తీసుకొచ్చారు. ఇక్కడ సైన్స్ అండ్ టెక్నాలజీలో అత్యుత్తమ ప్రతిభావంతులకు అవకాశాలను సృష్టించాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు. సమ్మిట్లో ప్రధాని మోదీ మాట్లాడుతూ, 'అన్ని దేశాలు వివిధ కేటగిరీల వీసాలను ఎలా జారీ చేస్తున్నాయో, అదే విధంగా మనం కూడా జి20 టాలెంట్ వీసా'ని ప్రత్యేక కేటగిరీగా ఏర్పాటు చేయవచ్చు. ప్రపంచ అవకాశాలను అన్వేషించడానికి మా అగ్రశ్రేణి సైన్స్, టెక్నాలజీ ప్రతిభకు ఈ రకమైన వీసా చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. వారి ప్రతిభ, ప్రయత్నాలు మన ఆర్థిక వ్యవస్థలకు గణనీయంగా దోహదపడతాయి' జి20 టాలెంట్ వీసాను ప్రవేశపెట్టడం ద్వారా, భారతదేశం ప్రపంచ విద్య, సాంకేతిక రంగాలలో తన స్థానాన్ని బలోపేతం చేయడానికి ప్రయత్నిస్తుంది. వీసా భారతీయ సంస్థలకు అసాధారణమైన ప్రతిభను ఆకర్షించడం, ఆవిష్కరణలను ప్రోత్సహించడం, కీలక రంగాలలో పురోగతిని పెంచడం లక్ష్యంగా పెట్టుకుంది.
జి20 టాలెంట్ వీసా, స్టూడెంట్ వీసా ఫ్రేమ్వర్క్ ఎస్-5 సబ్-కేటగిరీ కింద వర్గీకరించారు. పోస్ట్-డాక్టోరల్ పరిశోధన, అకడమిక్ ప్రాజెక్టు, ఫెలోషిప్లు, ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలలో నిమగ్నమైన వ్యక్తులకు ప్రవేశాన్ని సులభతరం చేస్తుంది. జి20 దేశాల నుండి అధిక-క్యాలిబర్ ప్రతిభను ఆకర్షించడానికి రూపొందించబడిన ఈ వీసా భారతదేశంలో ప్రపంచ భాగస్వామ్యాలు, ఆవిష్కరణలను ప్రోత్సహించడంలో ఒక ముఖ్యమైన దశను సూచిస్తుంది. కాగా యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్ కు దేశవ్యాప్తంగా ఉన్నత విద్యా సంస్థలకు వీసాను ప్రోత్సహించే బాధ్యతను అప్పగించింది.
జి20 టాలెంట్ వీసా అంతర్జాతీయ పండితులు, పరిశోధకులను భారతదేశంలో వివిధ విద్యా, పరిశోధన-కేంద్రీకృత కార్యకలాపాలలో పాల్గొనేలా చేస్తుంది. ఇది ప్రత్యేకంగా సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, అకాడెమియాలోని వ్యక్తుల కోసం రూపొందించారు. క్రాస్-బోర్డర్ అకడమిక్ టెక్నలాజికల్ ఎక్స్ఛేంజ్లు సులభతరం చేయడం దీని ప్రధాన లక్ష్యం.

# దేశవ్యాప్తంగా ఉద్యమిస్తాం

- అంబేడ్కర్ ను అవమానించిన అమిత్ షా
- దృష్టి మళ్లించేందు కే బీజేపీ కుట్ర
- హెూం మంత్రి ని తక్షణం బర్త రఫ్ చేయాలి
- కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లి కార్జున ఖర్గే డిమాండ్



న్యూఢిల్లీ : డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్పై కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఉద్యమం చేపడతామని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తెలిపారు. అంబేద్కర్పై అమిత్ షా వ్యాఖ్యల వ్యవహారం నుంచి దృష్టి మళ్లించేందుకే బీజేపీ ప్రతిస్తోందని ఆరోపించారు. ఆయన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, అందుకు అమిత్ షా క్షమాపణలు చెప్పి, రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నట్లు ఖర్గే తెలిపారు. దిల్లీలోని కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో ఖర్గే, రాహుల్ సంయుక్తంగా నిర్వహించిన మీడియా సమావేశంలో ఖర్గే మాట్లాడారు.'అమిత్ షాను తొలగి ంచాలని చేయాలని డిమాండ్ చేశాం. కానీ అది జరగదని మాకు తెలుసు. అందుకే శాంతియుతం గా నిరసనలు చేపట్టాం. అంబేద్కర్పై అమిత్ షా వ్యాఖ్యల అంశం నుంచి ప్రజల దృష్టి మళ్లేందుకు బీజేపీ ఇతర అంశాలను లేవనెత్తుతోంది. బీజేపీ ఎంపీలు మమ్మల్ని పార్లమెంటులోకి రానీయకుండా అడ్డుకున్నారు. నన్ను నెట్టారు. నేను బ్యాలెన్స్ తప్పి కింద పడ్డాను' అని ఖర్గే చెప్పారు.
**'బీజేపీ రాజ్యాంగానికి వ్యతిరేకం' :** అప్పుడు అదానీ గురించి, ఇప్పుడు అమిత్ షా చేసిన వ్యాఖ్యల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని రాహుల్గాంధీ ఆరోపించారు. 'పార్లమెంటు సమావేశాలకు కొన్నిరోజుల ముందు అదానీపై అమెరికాలో కేసు నమోదైంది. ఆ అంశంపై చర్చ జరగకుండా బీజేపీ సర్వశక్తులా ప్రయత్నించింది. అదానీ అంశాన్ని మరుగున పడేయాలని భావించిన బీజేపీ ఎలాంటి చర్చ జరగకుండా వ్యూహరచన చేసింది. ఆ తర్వాత అమిత్ షా ప్రకటన వచ్చింది. బీజేపీ, ఆర్ఎస్ఎస్ ఆలోచనావిధానం రాజ్యాంగానికి, అంబేద్కర్కు వ్యతిరేకమని, మేము మొదటి నుంచి చెబుతున్నాం. ఆయన గుర్తులు లేకుండా చేయాలన్నది వారి లక్ష్యం. హెూంమంత్రి తన మనసులో ఉన్నది అందరి ముందు పెట్టారు. అందుకు క్షమాపణ చెప్పాలి. అలాగే ఆయన రాజీనామా చేయాలని కోరాం' అని మీడియా సమావేశంలో రాహుల్ గాంధీ తెలిపారు.
**'రాహుల్ గాంధీ కావాలనే చేశారు' :** రాహుల్ గాంధీ ఈ రోజు చేసిన పనికి క్షమాపణలు చెబుతారని అనుకున్నారని, కానీ ఆ పని చేయాలని కేంద్ర మంత్రి శివరాజ్సింగ్ చౌహాన్ అన్నారు. 'ఖర్గే, రాహుల్గాంధీ మీడియా సమావేశం నిర్వహించారు. పార్లమెంటు వద్ద వారి వల్ల జరిగిన తప్పునకు, పాపానికి క్షమాపణలు చెబుతారని మేము అనుకున్నాం. కానీ వారు క్షమాపణ కోరలేదు. వారు మీడియా సమావేశం ఎందుకు నిర్వహించారో నాకైతే అర్థం కాలేదు. అక్కడ కూడా వారి అహంకారం కనిపించింది. నేను 12సార్లు లోక్సభ లేదా శాసనసభ సభ్యుడిగా ఉన్నాను. శాసన సభ, పార్లమెంటు సభ్యుల వ్యవహారశైలిని చూశాను. ఇప్పుడు పార్లమెంటులో జరిగిన ఘటనను ఊహించలేను. రాహుల్ ఓ గూండాలా ప్రవర్తించారు.' అని శివరాజ్ సింగ్ చౌహాన్ విమర్శించారు.

# పార్లమెంట్ ప్రాంగణంలో గందరగోళం

- అధికార పక్ష ఎంపీలను అడ్డుకున్న విపక్ష నేతలు
- సమయంలో ఇరువర్గాల మధ్య తోపులాట
- ఇద్దరు బిజేపీ ఎంపీలకు తీవ్ర గాయాలు
- ఆసుపత్రిలో ఎంపీలను పరామర్శాంచిన కేంద్రమంత్రులు, తెదేపా ఎంపీ కలిశెట్టి
- రాహుల్ గాంధీ ఎంపీలను నెట్టేశారంటూ బిజేపి ఆరోపణలు



డిల్లీ: పార్లమెంట్ ప్రాంగణంలో గురువారం గందరగోళ వాతావరణం నెలకొంది. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్పై అమిత్ షా వ్యాఖ్యలకు నిరసనగా ప్రతి పక్ష ఎంపీలు ఆందోళన చేపట్టారు. అటు అంబేద్కర్ను కాంగ్రెస్ అవమానిం చిందని ఆరోపిస్తూ అధికార పక్షం ఎంపీలు కూడా నిరసన చేపట్టారు. ఇరు వర్గాల ఆందోళనలతో పార్లమెంట్ ప్రాంగణంలో ఉద్రిక్త వాతావ రణం నెల కొంది. ఇందులో భాజపాకు చెందిన ఇద్దరు ఎంపీలు తీవ్రంగా గాయపడ్డారు. కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ తోయడం వల్లే వీరు గాయపడ్డారని భాజపా ఆరోపిస్తోంది.
పార్లమెంట్లోని మకరద్వారం వద్ద ఉన్న గోడ ఎక్కి ప్రతిపక్ష ఇండియా కూటమి ఎంపీలు ప్లకార్డులు చూపిస్తూ ఆందోళన చేపట్టారు. అదే సమయంలో అక్కడ కు ఎన్డీయే కూటమి ఎంపీలు వచ్చారు. వీరిని లోపలికి వెళ్లకుండా విపక్ష నేతలు అడ్డుకున్నారని భాజపా ఆరోపించింది. ఈ క్రమంలోనే కొంత గందరగోళం చోటుచేసుకుని భాజపా ఎంపీలు ముకేశ్ రాజ్పుత్, ప్రతాప్ చంద్ర సారంగి కిందపడి గాయపడ్డారు వీరిని హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు.
ప్రస్తుతం ఎంపీ ముకేశ్ రాజ్పుత్కు ఐసీయూలో చికిత్స అందించారు. మరో ఎంపీ ప్రతాప్ చంద్ర సారంగి తలకు గాయమైంది. వీరి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులు స్పందించారు. "ఇద్దరు ఎంపీల తలలకు దెబ్బలు తగిలాయి. సారంగి తలకు లోతైన గాయం కావడంతో తీవ్ర రక్తస్రావం జరిగింది. తలకు కుట్లు వేశాం. ముకేశ్ రాజ్పుత్ స్పృహ కోల్పోయిన స్థితిలో వచ్చారు. వైద్యం అందించాక ఆయన కోలుకుని స్పృహలోకి వచ్చారు" అని వైద్యులు వెల్లడించారు. వీరిని పలువురు కేంద్రమంత్రులు, తెదేపా ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తదితరులు ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. ప్రధాని మోదీ ఫోన్లో పరామర్శించారు. వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు.
ఆసుపత్రికి తీసుకెళ్లే సమయంలో ఎంపీ ప్రతాప్ సారంగి మీడియాతో మాట్లాడుతూ.. "నేను మెట్ల వద్ద నిల్చొని ఉండగా.. రాహుల్ గాంధీ ఓ ఎంపీని నెట్టేశారు. ఆయన వచ్చి నాపై పడటంతో నేను కిందపడ్డాను" అని ఆరోపించారు. ఈ ఘటన నేపథ్యంలో రాహుల్ గాంధీపై పోలీసులకు ఫిర్యాదు చేయాలని భాజపా యోచిస్తున్నట్లు తెలుస్తోంది.
బాబాసాహెబ్ అంబేద్కర్ను అవమానించేలా మాట్లాడిన కేంద్ర హెూంమంత్రి అమిత్ షా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్ష ఇండి కూటమి ఎంపీలు నీలపు రంగు దుస్తులు, కండువాలతో ఆందోళనకు దిగారు. అంబేద్కర్ ప్లకార్డులు పట్టుకుని అమిత్ షా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ, ప్రియాంక, ఇతర ఎంపీలు పార్లమెంటు ఆవరణలోని అంబేద్కర్ విగ్రహం వద్దకు వెళ్లి ఆందోళన నిర్వహించారు. జై భీమ్ అంటూ నినాదాలు చేశారు. మరోవైపు, బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ఎంపీలు సైతం ప్లకార్డులు పట్టుకుని అంబేద్కర్ను అవమానించిన కాంగ్రెస్ క్షమాపణ చెప్పాలని నిరసన తెలిపారు. అంబేద్కర్ను అవమానించడం తగదని నినాదాలు చేశారు. కాంగ్రెస్ ఎప్పుడూ అంబేద్కర్ను గౌరవించలేదని ఆరోపించారు.
**రాహుల్ నెట్టారు :**
పోటాపోటీ ఆందోళనలు చేసే క్రమంలో పార్లమెంటు ఆవరణలో తీవ్ర గందరగోళం జరిగింది. పార్లమెంటు మకరద్వారం వద్ద గోడపైకి ఎక్కి విపక్ష సభ్యులు నినాదాలు చేశారు. తర్వాత పార్లమెంటు లోపలికి వెళ్తుంటే తోపులాట జరిగింది. ఈ సందర్భంగా ఒడిశా బీజేపీ ఎంపీ ప్రతాప్ చంద్ర సారంగికి గాయమైంది. ఒక ఎంపీని రాహుల్గాంధీ నెట్టారని, ఆ ఎంపీ తనపై పడడం వల్ల కింద పడ్డానని సారంగి చెప్పారు. అప్పుడు మెట్ల వద్ద ఉన్న తాను కిందపడినట్లు సారంగి చెప్పారు. ఆయన తలపై గాయం కాగా వెంటనే ఆసుపత్రికి తరలించారు. పార్లమెంట్ ప్రవేశం వద్ద బీజేపీ మహిళ ఎంపీలను రాహుల్ గాంధీ నెట్టివేసినట్లు జేపీ నడ్డా, కిరెన్ రిజిజు ఆరోపించారు. వాళ్లకి రాహుల్ గాంధీ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. బీజేపీ ఎంపీలతో రాహుల్ ప్రవర్తించిన తీరును ఖండిస్తున్నట్లు నడ్డా తెలిపారు. అయితే సారంగి ఆరోపణలను రాహుల్ గాంధీ తోసిపుచ్చారు. తాను పార్లమెంటు లోపలికి వెళుతుంటే బీజేపీ ఎంపీలే తమను అడ్డుకుని నెట్టేశారని, బెదిరించారని రాహుల్ చెప్పారు. మల్లికార్జున ఖర్గేను కూడా తోసివేశారని ఆ సమయంలోనే ఈ ఘటన జరిగిందన్నారు. ఇదంతా కెమెరాల్లో నిక్షిప్తమై ఉంటుందన్నారు.
**నన్ను బెదిరించారు: రాహుల్**
ఈ ఘటనపై కాంగ్రెస్ ఎంపీ, లోక్సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు. "జరిగిందంతా మీ కెమెరాల్లో కనబడి ఉండొచ్చు. నేను పార్లమెంట్ లోపలికి వెళ్తుండగా భాజపా ఎంపీలు నన్ను అడ్డుకొనే ప్రయత్నం చేశారు. తోసేశారు. బెదిరించారు. మల్లికార్జున్ ఖర్గేను కూడా నెట్టేశారు. మాకు లోపలికి వెళ్లే హక్కు ఉంది. కానీ, వారు అడ్డుకుంటున్నారు. ఇక్కడ ప్రధాన సమస్య ఏంటంటే.. రాజ్యాంగంపై వారు (భాజపా) దాడి చేస్తున్నారు. అంబేద్కర్ను అవమానించారు" అని రాహుల్ దుయ్యబట్టారు. భాజపా ఎంపీలే తమను అడ్డుకున్నారని ఆరోపిస్తూ అందుకు సంబంధించిన వీడియోను కాంగెస్ 'ఎక్స్'లో షేర్ చేసింది.
**నాకూ గాయమైంది: ఖర్గే**
అంతేగాక, ప్రస్తుత వ్యవహారంపై స్పీకర్ ఓం బిర్లాకు కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే లేఖ రాశారు. "ఆందోళన సమయంలో భాజపా ఎంపీలు నన్ను నెట్టేశారు. దాంతో నా మోకాలికి గాయమైంది" అని తెలిపారు. తోపులాట ఘటనపై విచారణ జరపాలని లేఖలో పేర్కొన్నారు. ఈ పరిణామాల వేళ పార్లమెంట్ ఉభయ సభలు మధ్యాహ్నానికి వాయిదా పడ్డాయి.

# సేవే మానవాళి ధర్మం

- హిందూ మతం ప్రపంచ శాంతి ని కోరుకుంటుంది.
- పూణేలో ఘనం గా హిందూ సేవా మహెూత్స వం
- హిందూ సంస్కృతి ని ప్రచారం చేయడమే పండుగ ఉద్దేశం
- ఆర్ఎస్ఎస్ చీఫ్ డాక్టర్ మోహన్ భగవత్



పుణేః భారతదేశంలో మైనారిటీల సమస్యలను పరిష్కరించాలంటూ తరచుగా సలహా ఇస్తారు, ప్రస్తుతం ఇతర దేశాలలో మైనారిటీ వర్గాలు ఎదుర్కొంటున్న పరిస్థితిపై ఎవరూ స్పందించడం లేదని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ( ఆర్ఎస్ఎస్ ) చీఫ్ మోహన్ భగవత్ అన్నారు. మహారాష్ట్ర పుణేలో జరిగిన 'హిందూ సేవా మహెూత్సవ్' ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ప్రపంచ శాంతి గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రపంచ శాంతి గురించి మన దేశానికి సలహా ఇస్తున్నారు. కానీ అయా దేశాల్లో యుద్ధాలు ఆగడం లేదన్నారు. మన దేశంలోని మైనారిటీల గురించి ఆందోళన చెందుతారు. బయట దేశాల్లో మైనార్టీలు ఎలాంటి పరిస్థితులను ఎదుర్కొంటున్నారో ఏ ఒక్కరూ ప్రశ్నించరని మోహన్ భగవత్ అన్నారు.హిందూ స్పిరిచ్యువల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ద్వారా హిందూ సేవా మహెూత్సవ్ను పూణేలోని శిక్షణ్ ప్రసార మండలి కళాశాల మైదానంలో నిర్వహించారు. ఈ ఉత్సవాలు డిసెంబర్ 22 వరకు కొనసాగుతాయి. ఈ సందర్భంగా మోహన్ భగవత్ ప్రసంగించారు. ఈ సందర్భంగా హిందూ సంస్కృతి, ఆచార వ్యవహారాలు, సామాజిక సేవ గురించిన సమాచారం అందించారు. మహారాష్ట్రలోని అనేక దేవాలయాలు, సామాజిక, మత సంస్థలు, మఠాలు మరియు దేవాలయాల సేవా కార్యక్రమాలు ఈ పండుగలో భాగంగా ఉన్నాయి.మానవాళికి సేవ చేస్తూ ప్రచారానికి దూరంగా ఉండాలని సర్సంఘచాలక్ అన్నారు. హిందూత్వం అనేది శాశ్వత ధర్మం. ఈ శాశ్వతమైన, సనాతన ధర్మానికి చెందిన ఆచార్యులు సేవా ధర్మాన్ని అనుసరించాలన్నా మోహన్ భగవత్. సేవా ధర్మం మానవత్వ ధర్మమని అయస అన్నారు. హిందూ సంస్కృతి, ఆచారాలు, సామాజిక సేవా కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. సేవ చేస్తున్నప్పుడు ప్రచారానికి దూరంగా ఉండడం మన స్వభావమన్న మోహన్ భగవత్, సేవ చేసే వారు, కనపడకుండా చేస్తారన్నారు. నిరంతరం ఎక్కువ సేవ చేయాలని కోరుకుంటారు. సేవా ధర్మాన్ని అనుసరిస్తూనే, మనం అతివాదులుగా ఉండకూడదన్నారు. మానవాళి ధర్మమే ప్రపంచ ధర్మం. అది సేవ ద్వారా వ్యక్తపరచాలని అన్నారు. హిందూ మతం ప్రపంచ శాంతిని కోరుకుంటుందని, అయితే మైనారిటీల పట్ల శ్రద్ధ వహించడం కూడా ముఖ్యమని ఆయన అన్నారు.మన జీవనోపాధికి ఏది అవసరమో అది తప్పక చేస్తామని, అందుకు అనుగుణంగా రెట్టింపు సేవ కూడా చేయాలని డాక్టర్ మోహన్ భగవత్ అన్నారు. ప్రపంచం మన రక్షకుడనే భావన కలిగి ఉండాలి, వినియోగం కోసం కాదన్నారు. ఈ సందర్భంగా శిక్షణ ప్రసార మండలి అధ్యక్షుడు న్యాయవాది ఎస్కే జైన్, ఉపాధ్యక్షుడు శ్రీ కృష్ణ చితాలే, హిందూ సేవా మహెూత్సవ్ అధ్యక్షుడు కృష్ణకుమార్ గోయల్, స్వామి గోవింద్ దేవ్ గిరి మహరాజ్, జ్యోతిష్యుడు లభేష్ ముని మహరాజ్, ఇస్కాన్ గౌరంగ్ ప్రభు, హిందూ ఆధ్యాత్మిక సేవా సంస్థ జాతీయ కన్వీనర్ గున్వాన్ కొఠారి తదితరులు పాల్గొన్నారు.

# ఏడేళ్లలో 18,714 కిలోమీటర్ల హైవేల నిర్మాణం..

- భారతమాల పరియోజన పథకం కింద మొత్తం 26,425 కి.మీ
- నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా రూ. 4.72 లక్షల కోట్లు పెట్టుబడి
- ఇప్పటికే హైవే ప్రాజెక్టులు మంజూరు
- రాజ్యసభలో రోడ్డు రవాణా & రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ

న్యూఢిల్లీః భారతమాల పరియోజన పథకం కింద అక్టోబర్ 31, 2024 నాటికి మొత్తం 26,425 కి.మీ పొడవున హైవే ప్రాజెక్టులు మంజూరు చేసినట్లు రోడ్డు రవాణా %ద% రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ రాజ్యసభలో లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. 18,714 కి.మీ హైవే ప్రాజెక్టులు నిర్మించినట్లు చెప్పారు. భారతదేశంలో కనెక్టివిటీని మెరుగుపరచడానికి, లాజిస్టిక్ ఖర్చును తగ్గించడానికి 34,800 కి.మీ పొడవుతో కూడిన భారతమాల పరియోజన 2017లో భారత ప్రభుత్వం ఆమోదించబడింది. నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా ఈ ఏడాది అక్టోబర్ 30 వరకు భారతమాల పరియోజన కింద రూ. 4.72 లక్షల కోట్లు పెట్టుబడి పెట్టిందని ఆయన పేర్కొన్నారు.
అలాగే పోర్టు, కోస్టల్ కనెక్టివిటీ రోడ్ల కేటగిరీ కింద 424 కి.మీ పొడవుతో 18 ప్రాజెక్టులు మంజూరు కాగా ఇప్పటి వరకు 189 కి.మీ నిర్మించామని తెలిపారు. గుజరాత్, మహారాష్ట్ర, కర్నాటక, కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్తో సహా వివిధ తీరప్రాంత రాష్ట్రాల్లోని వివిధ పెద్ద చిన్న ఓడరేవులకు భారత్మాల పథకం కింద వివిధ ప్రాజెక్టులు కనెక్టివిటీని అందిస్తున్నాయన్నారు. మరో ప్రశ్నకు సమాధానంగా నితిన్ గడ్కరీ మాట్లాడుతూ.. ఈశాన్య ప్రాంతంలోని జాతీయ రహదారులపై (ఎన్హెచ్లు) రూ.81,540 కోట్లతో మంజూరైన మొత్తం 3,856 కిలోమీటర్ల పొడవుతో 190 ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయని చెప్పారు.
నిర్మాణంలో ఉన్న పనులన్నీ సెప్టెంబరు 2028 నాటికి పూర్తి చేయడానికి షెడ్యూల్ చేసినట్లు చెప్పారు. రాష్ట్రంలోని అన్ని NH పనులకు రాష్ట్రాల వారీగా, సంవత్సరం వారీగా కేటాయింపులు చేయబడతాయన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఈశాన్య ప్రాంతంలో ఎన్హెచ్ పనుల కోసం మొత్తం రూ.19,338 కోట్లు కేటాయించినట్లు కేంద్ర మంత్రి తెలిపారు. ఈ ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. వీటిలో భూసేకరణను క్రమబద్ధీకరించడం, వివాదాల పరిష్కార యంత్రాంగాన్ని పునరుద్ధరించడం వంటివి ఉన్నట్లు సభలో తెలియజేశారు. తదుపరి జాప్యాన్ని నివారించేందుకు భూసేకరణ, అనుమతుల విషయంలో తగిన సన్నద్ధతతో ప్రాజెక్టులను మంజూరు చేస్తున్నట్లు వెల్లడంచారు. పనిని వేగవంతం చేయడానికి వివిధ స్థాయిలలో క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పరిధి మార్పు, గడువు పొడిగింపు ప్రతిపాదనల ఆమోదం కూడా వేగంగా జరుగుతోందన్నారు. అంతేకాకుండా, పనుల మంజూరుకు ముందు నెట్వర్క్ ప్లానింగ్ గ్రూప్ మదింపు జరుగుతోందని, తద్వారా ప్రాజెక్టు సంబంధించిన సమస్యలను ముందుగా గుర్తించిన క్లియరెన్సు, పరిష్కారానికి ముందుగానే పని చేయవచ్చని నితిన్ గడ్కరీ చెప్పుకొచ్చారు.

# జమ్ము కాశ్మీర్‌లో ఎన్‌కౌంటర్

## ఐదుగురు ఉగ్రవాదులు హతం



కశ్మీర్: జమ్ముకశ్మీర్లోని కుల్గాం జిల్లాలో గురువారం ఎన్కౌంటర్ జరిగింది. భద్రతా బలగాలు జరిపిన ఎదురు కాల్పుల్లో ఐదుగురు ఉగ్రవాదులు హతమయ్యారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. కుల్గాం ప్రాంతంలో ఉగ్రవాద ఉనికికి సంబంధించి సమాచారం అందడంతో భద్రతా బలగాలు, పోలీసులు కలిసి సంయుక్త ఆపరేషన్ ప్రారంభించాయి. బెహిబాగ్ ప్రాంతంలోని కద్దర్లో నిర్బంధ తనిఖీలు నిర్వహిస్తుండగా ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. దీంతో భద్రతా సిబ్బంది కూడా ప్రతిదాడికి దిగారు. ఈ ఎన్కౌంటర్లో ఐదుగురు ఉగ్రవాదులు మృతి చెందినట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం ఈ ప్రాంతంలో గాలింపు కొనసాగుతోంది. ఈ మధ్యకాలంలో ఉగ్రవాదులు, భద్రతా బలగాలకు మధ్య వరుస కాల్పులు చోటుచేసుకుంటున్నాయి. ఇన్నాళ్లు పూంఛ్, రాజౌరీ తదితర జిల్లాల్లోనే క్రియాశీలకంగా ఉన్న ఉగ్ర ముఠాలు ఇప్పుడు ఇతర జిల్లాల్లోనూ క్రియాశీలకంగా మారాయి. ఈ ముఠాలపై భారత భద్రతా బలగాలు దృష్టిసారించాయి.

IN THE COURT OF THE HON'BLE I ADDL DISTRICT JUDGE MAHABUBNAGAR DIST AT: MAHABUBNAGAR
O.S. NO 34 OF 2023
BETWEEN.
P.Bikshapathi & another ...Plaintiffs
AND
A.Gopal& others ... Defendants
To,
1. Vasana Venkata Bikshamaiah S/o Vasana Narayana Rao, Aged about:41years, Occ: Business, Address: Shop no:40-25-81,KSN Complex, 2ndfloor, Beside SVS Kalyana Mandapam, Patamata Main Road, Vijayawada, Krishna Dist-520015.
2. Aerva Mahesh S/o Sri Aerva Gopal , Aged about: 37years. Occ: Business, Address1: H no:7-5-115/F/1,laxmianagar colony, Mahabubnagar -509002& Address2: Shop no:40-25-81,KSN Complex, 2ndfloor, Beside SVS kalyana Mandapam,Patamata Main Road, Vijayawada,Krishna Dist-520015.
Please take summons that, P.Bikshapathi & another have filed OS. No. 34 Of 2023Defamation suit and claiming amount Rs:50,00,000/- against defendants and the matter is posted to 13-2-2025.
Therefore you are hereby summoned to attend before the Honorable Ist Addl District Judge, Mahabubnagar dist, at: Mahabub nagar,Telangana, on 13-2-2025 at 10-30 A.M either personally or through advocate, failing which the matter may be decided in your absence.
E. Vishwa Prasad, Advocate
Office No. 448&449, 4th floor,
Chintalkunta, LB Nagar,
Hyderabad -74. Cell: 98480 74478.
(counsel for the Plaintiffs )

# అమెరికాకు మళ్లీ 'షట్ డౌన్' గండం!

- మస్క్ డైరెక్షన్.. ట్రంప్ యాక్షన్
- అమెరికా ద్వైపాక్షిక నిధుల బిల్లుకు ట్రంప్ అభ్యంతరం
- బైడెన్ తెచ్చిన నిధుల ప్లాన్లో ఖర్చులు భారీగా పెరిగాయనే తాజా నిర్ణయం
- భారత్ భారీగా పన్నులు వేస్తోంది
- ప్రతీకార పన్ను తప్పదంటున్న అధికార వర్గాలు

వాషింగ్టన్: అధికార మార్పిడికి సిద్ధమవుతున్న అగ్రరాజ్యం అమెరికాలో మరోసారి ఆర్థిక ప్రతిష్టంభన తలెత్తింది. క్రిస్మస్ సమయంలో షట్డౌన్ ముప్పును తప్పించేందుకు ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్ ప్రభుత్వం తీసుకొచ్చిన ద్వైపాక్షిక ప్లాన్ను కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ( హఠాత్తుగా తిరస్కరించారు. దీనిపై తప్పనిసరిగా చర్చ జరిగేలా చూడాలని స్పీకర్ మైక్ జాన్సన్, రిపబ్లికన్ చట్టసభ్యులకు సూచించారు. ఫెడరల్ ప్రభుత్వం వద్ద నిధులు తరిగిపోతున్నవేళ ఈ అనూహ్య పరిణామంతో కార్యకలాపాలు స్తంభించిపోయే పరిస్థితి నెలకొంది. అయితే, ట్రంప్ ఈ నిర్ణయం వెనక ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ ప్రభావం ఉన్నట్లు తెలుస్తోంది.బైడెన్ ప్రభుత్వం తీసుకొచ్చిన నిధుల ప్లాన్లో ఖర్చులు భారీగా పెరిగాయంటూ మస్క్ సామాజిక మాధ్యమాల వేదికగా పోస్ట్ చేశారు. 1500 పేజీల ఈ బిల్లు మంగళవారం రాత్రి బయటకు రాగానే టెస్లా అధినేత దీనిపై స్పందించారు. 'దీన్ని ఆమోదించకూడదు' అని రాసుకొచ్చారు. ఈ బిల్లు )పై ఓటు వేసే చట్టసభ్యులు తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని పరోక్షంగా హెచ్చరిక చేశారు. ఈ పోస్ట్ పెట్టిన కొద్ది గంటలకే ట్రంప్ దీనిపై రిపబ్లికన్ నేతలకు అల్టిమేటం ఇవ్వడం చర్చనీయాశంగా మారింది.
వాస్తవానికి ప్రభుత్వ కార్యకలాపాలు యథావిధిగా కొనసాగాలంటే ఈ ద్రవ్య వినిమయ బిల్లుకు శుక్రవారం లోగా ఆమోదం లభించాలి. ఈ నేపథ్యంలో బుధవారం దీనిపై ట్రంప్, తన కాబోయే ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్తో కలిసి ఓ ప్రకటన విడుదల చేశారు. 'రిపబ్లికన్లు చాలా తెలివైనవారు' అని పేర్కొన్నారు. ఈ బిల్లును ఆమోదించకూడదని, దీనిపై చర్చ చేపట్టాల్సిందేనని స్పీకర్ మైక్ జాన్సన్, ఇతర రిపబ్లికన్ చట్టసభ్యులకు గట్టిగా సూచించారు. దీంతో పాటు కొన్ని డిమాండ్లు కూడా తెరపైకి తెచ్చినట్లు తెలుస్తోంది. దీంతో ఇప్పుడీ బిల్లుపై ప్రతిష్టంభన నెలకొంది.
తాజాగా తీసుకొచ్చిన ఆర్థిక ప్రణాళికలో హరికేన్ బాధిత రాష్ట్రాలు, ఇతర ప్రకృతి విపత్తుల బాధితుల కోసం 100.4 బిలియన్ డాలర్లు విపత్తు సహాయ నిధి కింద కేటాయించారు. తాజా పరిణామాలపై డెమోక్రటిక్ నేతలు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. "ప్రభుత్వ కార్యకలాపాలు స్తంభించిపోవాలని రిపబ్లికన్లు కోరుకుంటున్నారు. అలా జరిగితే యావత్ అమెరికన్లు ప్రతిరోజూ ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుంది" అని వారు విచారం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా.. తన విజయంలో కీలక పాత్ర పోషించిన ఎలాన్ మస్కు ట్రంప్ తన కొత్త పాలకవర్గంలో కీలక పదవి అప్పగించిన విషయం తెలిసిందే. ప్రభుత్వ వ్యవస్థలో సమూల మార్పులే లక్ష్యంగా తీసుకురాబోతున్న డిపార్ట్మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియెన్సీ కి సంయుక్త సారథిగా నియమిస్తున్నట్లు ప్రకటించారు. అయితే, ఇంకా ఈ బాధ్యతలు చేపట్టకముందే ట్రంప్ నిర్ణయాలను మస్క్ నియంత్రిస్తున్నారనే ప్రచారం జరుగుతోంది.


# మోడీ లక్ష్యం గ్రీన్ భారత్

- నెట్ వర్క్ 18 సదస్సు లో కేంద్ర మంత్రులు నితిన్ గడ్కారి, పీయుష్ గోయల్




న్యూఢిల్లీ , భారతదేశపు ప్రముఖ మీడియా సమ్మేళనం, ఓలా ఎలక్ట్రిక్, భారతదేశపు అతి పెద్ద ప్యూర్-ప్లే ఎలక్ట్రిక్ వెహికిల్ కంపెనీ సహకారంలో వార్షిక సదస్సు గ్రీన్ భారత్ ప్రారంభపు ఎడిషన్ ను ముగించింది.ఈవీల ఆర్థిక, పర్యావరణ, మరియు సామాజిక ప్రయోజనాలను పరిష్కరించడం ద్వారా సుస్థిరమైన సంచారానికి భారతదేశపు పరివర్తన లక్ష్యాన్ని ఈ కార్యక్రమం కలిగి ఉంది. అదే విధంగా, వాటి విస్తృతమైన అనుసరణకు ఆటంకం కలిగించే ప్రధానమైన సవాళ్లను నిర్వహిస్తోంది.ఈ కార్యక్రమం భారతదేశంలో ఎలక్ట్రిక్ సంచారం భవిష్యత్తు కోసం ఏకీకృత ప్రణాళికను రూపొందించడానికి విధాన రూపకర్తలు, పరిశ్రమ మార్గదర్శకులు, సుస్థిరతను సమర్థించే వారిని ఒక చోట చేర్చింది. నితిన్ గడ్కారి, రోడ్ రవాణా - జాతీయ రహదారుల యూనియన్ మంత్రి, మరియు పీయుష్ గోయల్, వాణిజ్యం -పరిశ్రమ యూనియన్ మంత్రి సహా గౌరవ అతిథులుగా సమావేశానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నితిన్ గడ్కారి మాట్లాడుతూ "సంవత్సరాలుగా, హరిత సంచార విభాగంలో మేము అతుల్యమైన పురోగతి సాధించాము. భారతదేశపు సుస్థిరమైన భవిష్యత్తు కోసం మన గౌరవనీయులైన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రతిష్టాత్మకమైన కల మమ్మల్ని సరైన మార్గం పైన ఉంచింది మరియు దీనికి ఆకాశమే హద్దు. విజ్ఞానం మరియు ఆరోగ్యాల యొక్క వర్తమాన ఆవరణ వ్యవస్థ పరిశోధన మరియు ఆవిష్కరణను ప్రోత్సహించే యువ మేధస్సులు పెరుగుతున్న సంఖ్యతో కలిసి, రాబోయే అయిదేళ్లల్లో భారతదేశం అతి పెద్ద ఈవీ తయారీ కేంద్రంగా మారుతుందని నేను ఆశిస్తున్నాను." అన్నారు
మంత్రి పీయుష్ గోయల్ మాట్లాడుతూ, "భారతదేశపు హరిత సంచార విప్లవం ఫేమ్ 1 మరియు 2వంటి పరివర్తనాత్మక కార్యక్రమాల ద్వారా బాగా ప్రోత్సహించబడుతోంది, స్వావలంబన సాధించడానికి మరియు ఇది అంతర్జాతీయ తయారీ కేంద్రంగా స్థిరపడటానికి ఈవీ పరిశ్రమకు సాధికారత కల్పిస్తోంది. ప్రపంచంలో అతి పెద్ద మొదటిసారి వాహన మార్కెట్లలో ఒకటిగా, భారతదేశం ఈవీ పరివర్తనకు నాయకత్వంవహించడానికి భారతదేశానికి ఒక విలక్షణమైన అవకాశం కలిగి ఉంది. ప్రభుత్వం ఆవిష్కరణను ప్రోత్సహించడానికి, దృఢమైన మౌలిక సదుపాయాలు నిర్మించడానికి మరియు ప్రతి పాలసీ నిర్ణయం యొక్క కేంద్రంగా సుస్థిరతను నిర్థారించడానికి కట్టుబడింది. మిషన్లైఫ్ ద్వారా మరియు హరిత శక్తి పైన సంయుక్త కేంద్రీకరణతో, మేము పరిశుభ్రమైన, హరితదనం, మరింత స్వావలంబన భవిష్యత్తు దిశగా మనం ప్రోత్సహించబడుతున్నాం." అన్నారు. మరియు దృఢమైన ఆవరణ వ్యవస్థను రూపొందించడం. సంభాషణలు అనేవి లోతైన సాంస్కృతిక కేంద్రంగా ఇక్కడ సూచిస్తున్నాయి, ఇక్కడ భారతదేశంలో సంచారాన్ని పునర్నిర్వచించడానికి సుస్థిరత మరియు ఆవిష్కరణ కలుస్తాయి. సహకారాన్ని ప్రోత్సహించడం ద్వారా మరియు భాగస్వామ లక్ష్యం భావనను సృష్టించడం ద్వారా, గ్రీన్ భారత్ కేవలం పరిశ్రమలను మాత్రమే కాకుండా పూర్తి దేశం యొక్క ధోరణని కూడా తీర్చిదిద్దడంలో సంయుక్య చర్ యొక్క శక్తిని ప్రదర్శించింది. హరిత సంచారంలో భారతదేశాన్ని ఒక అంతర్జాతీయ నాయకునిగా చేయడానికి ఏకీకృత ప్రయత్నం యొక్క ప్రారంభానికి ఈ సదస్సు గుర్తుగా నిలిచింది."

# హైదరాబాద్‌కు పుస్తకాల పండగొచ్చింది




## 19 నుంచి 29వ తేదీ వరకు 37వ హైదరాబాద్ పుస్తక ప్రదర్శన

## పాల్గొన్న జాతీయ స్థాయిలో పేరొందిన పుస్తక సంస్థలు

**చిరిగిన చొక్కా అయిన తొడుక్కో కానీ ఒక మంచి పుస్తకం కొనుక్కో అని సంఘ సంస్కర్త కందుకూరి వీరేశలింగం అన్నారు. ఓ మంచి పుస్తకం వంద మంది స్నేహితులతో సమానం. మనం పుట్టినప్పటి నుంచి పుస్తకాలు పట్టుకొనే పెరుగుతాం. ప్రతి పుస్తకము ఒక అద్భుత జ్ఞాన బండాగారమే. అలాంటి పుస్తకం కొనడం అంటే జ్ఞానాన్ని సంపాదించడమే. పుస్తక ప్రియులు ప్రతి సంవత్సరం ఎంతో ఆకలిగా ఎదురూచూసే హైదరాబాద్ బుక్ ఫెయిర్‌కు సమయం ఆసన్నమైంది. డిసెంబర్ 19వ తేదీన పుస్తక ప్రదర్శన అట్టహసంగా ప్రారంభం కానుంది. ఇందిరాపార్క్ సమీపంలోని ఎన్టీఆర్ స్టేడియంలో ఈ నెల 19 నుంచి 29వ తేదీ వరకు 37వ హైదరాబాద్ పుస్తక ప్రదర్శన జరనుంది. బుక్ ఫెయిర్లో రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా దేశవ్యాప్తంగా ఉన్న 210కి పైగా ప్రచురణకర్తలు, పంపిణీదారులు తమ పుస్తకాలను ప్రదర్శించనున్నట్టు నిర్వాహకులు ప్రకటించారు. మరిన్ని వివరాలలోకి వెళితే...**

పుస్తక ప్రియులకు అత్యంత ఇష్టమైన జాతీయ పుస్తక మహోత్సవం హైదరాబాద్‌లో మళ్లీ వచ్చింది. 37వ జాతీయ పుస్తక ప్రదర్శన బుధవారం సాయంత్రం ఎన్టీఆర్ స్టేడియంలో మొదలైంది, , ఏటా ఈ పుస్తక మహోత్సవానికి రాష్ట్రం నలుమూల నుంచే కాకుండా కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు నుంచి పబ్లిషర్స్‌తో పాటు పుస్తక ప్రియులు భారీ సంఖ్యలో తరలివస్తారు.జాతీయ స్థాయిలో పేరొందిన పుస్తక సంస్థలు పాల్గొననున్నాయి. ఈ 37వ పుస్తక ప్రదర్శన డిసెంబర్ 19 నుంచి 29 వరకు 11 రోజులపాటు జరగనుంది. మొత్తంగా 300 స్టాళ్లను ఏర్పాటు చేస్తారు.. ఇందుకో సం త్వరలోనే లాటరీ నిర్వహించి ఎలాట్ చేసారు. సందర్శకులకు ఇబ్బందులు లేకుండా అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.



### ప్లాస్టిక్ నిషేధాన్ని పాటిస్తూ..

సందర్శకుల కోసం టికెట్లతో పాటు పుస్తకాల కోసం 'సంచి'ని ఇస్తామని తెలిపారు. రచయితలు, పబ్లిషర్లు తమ స్టాళ్లను ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. విద్యార్థులకు తమ ఐడీ కార్డులతో ఉచిత ప్రవేశం కల్పిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. వివరాల కోసం 9490099081ను సంప్రదించవచ్చని సూచించారు. ఈ జాతీయ పుస్తక ప్రదర్శ లో మొత్తం 347 స్టాల్స్ ఏర్పాటు చేసారు. అందులో తెలుగు 171, ఇంగ్లిబ్, ఇతర భాషలు 135, స్టేషనరీ 10, ప్రభుత్వ స్టాల్స్ 14 స్టాల్స్ ఏర్పాటు కావటం గమనార్హం

### రెండు వేదికలు..

గతంలో సాంస్కృతిక కార్యక్రమాలకు, బుక్‌రిలీజ్ ఫంక్షన్‌లకు ఒకే వేధిక ఉండేది, ఈ సంవత్సరం ఒకటి బోయి విజయభారతి పేరుతో, మరొకటి తోపుడు బండి సాదిక్ పేరుతో మొత్తం రెండు వేదికలను ఏర్పాటు చేసారు. కాగా ఈ సారి బుక్‌ఫెయిర్ ప్రాంగణానికి దాశరథి శతజయంతి సందర్భంగా దాశరథి కృష్ణమాచార్య పేరుతో ఏర్పాటు చేసారు.

### సాంస్కృతిక కార్యక్రమాలు ఇలా..

ప్రతిరోజూ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో రెండు గంటల పాటు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని, రెండు వేదికలపైనా పలువురు కళాకారులు ప్రదర్శనలు ఇస్తారు. దీంతో పాటు స్టాల్స్ నిర్వాహకుల ఇబ్బంది లేకుండా పలు చర్యలు తీసుకుంటున్నారు ఇందు కోసం హైదరాబాద్ బుక్‌ఫెయిర్‌కు 15 మందితో ఎగ్జిక్యూటివ్ కమిటీ ఏర్పడింది, మొత్తం 7 టీములుగా ఏర్పడి, గత రెండు నెలలుగా స్టాల్స్ నిర్వాహకులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా, ఏ విధంగా సహాయపడాలో ప్లాన్ వేసుకున్నామని నిర్వాహకులు తెలిపారు.

### అందరికీ సౌఖ్యంగా

పిల్లలకు, పెద్దలకు, వృద్ధులకు సౌకర్యంగా ఉండేలా.. బుక్ ఫెయిర్‌లో ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా ఏర్పాట్లు చేసారు ఈ 37వ పుస్తక ప్రదర్శనలో పిల్లలు, యువత, పెద్దలు ఇలా అందరూ బుక్ ఫెయిర్ను సందర్శించి మంచి పుస్తకాలు సొంతం చేసుకోవచ్చు. బాలల సాహిత్యం, ఆధ్యాత్మికం, వ్యక్తిత్వ వికాసం, ప్రముఖుల జీవిత చరిత్ర సహా వివిధ రంగాలకు చెందిన పుస్తకాలు ప్రదర్శనలో అందుబాటులో ఉంటాయి. . తెలుగు, హిందీ, ఆంగ్లం, ఉర్దూ సహా ఇతర భారతీయ భాషల సాహిత్యంతోపాటు నవలలు, కథలు, శాస్త్ర, సాంకేతిక విజ్ఞానం పుస్తకాలు అందుబాటులో ఉండనున్నాయి. ఈ ప్రదర్శనలో జాతీయ మరియు అంతర్జాతీయ ప్రచురణ సంస్థలు విభిన్న శ్రేణిని ప్రదర్శిస్తాయి.



తెలుగు అకాడమీ, నవచేతన, నవ తెలంగాణ, నవోదయ, ఎమెస్కో, తెలుగు బుక్స్, సేజ్, పెంగ్విన్, పాల పిట్ట, జాగృతి, నవ-యుగ, వీక్షణం మరియు అరుణ తార వంటి పరిశ్రమలోని ప్రఖ్యాత పేర్లు వారి తాజా శీర్షికలను ప్రదర్శిస్తాయి.పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేవారి కోసం స్టడీ మెటీరియల్స్, వివిధ పబ్లికేషన్స్‌కు సంబంధించిన పుస్తకాలు ప్రదర్శనలో లభించునున్నాయి. పుస్తక ప్రదర్శనలో రచయితల హాల్ ప్రత్యేక ఆకర్షణగా ఉండనుంది. ఇందులో రచయితలు తాము రాసిన పుస్తకాలను వారే స్వయంగా అమ్ముకోవడం, పాఠకులతో ప్రత్యక్షంగా మాట్లాడుకోవటం కోసం ఏర్పాటు చేసి నట్లు తెలిపారు. అక్షరాల్ని కొన్ని వేల పుస్తకాలుగా, కొన్ని లక్షల పుస్తకాలుగా, ఒకచోట కుప్పగా పోస్తే ఎట్లా ఉంటుందో చూడడం అందరికి ఇష్టమే. అన్ని పక్షాలకు చెందినటువంటి వారు ప్రజా సంఘాల వాళ్లు అందరు కూడా మంచిగా పార్టిసిపెట్ కావడం వలన మాత్రమే. ఈ పుస్తక ప్రదర్శన లక్ష్యలాది మంది గెదర్ అవుతున్నటువంటి అతి పెద్ద ఈవెంట్గా హైదరాబాద్లో నిలబడిం దంటే దానికి కారణం అన్ని వర్గాల ప్రజల అందరి మద్ధతు వల్ల మాత్రమే అది జరిగింది.

### మెరుగ్గా.. ఫుడ్ స్టాల్స్..

గతంలో కంటే ఈ సారి కాస్త మెరుగ్గా తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా ప్రత్యేకమైన వంటకాలకు సంబందించిన ఫుడ్ స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నాం. అందులో ఇరానీ చాయ్, హైదరాబాద్ బిర్యానీ, కబాబ్స్, తెలంగాణ పిండివంటలు, చాట్ ఐటమ్స్ వంటివి ఈ సారి ఆహార ప్రియులకు రుచికరమైన విందును అందించనున్నాయి.

### పారిశుధ్యానికీ ప్రాధాన్యం..


పుస్తక ప్రియులకు గతంలో నిర్వహించిన బుక్ ఫెయిర్‌లో టాయిలెట్లకు కొంతమేర ఇబ్బందులు కలిగిన మాట




వాస్తవమే. ఈ సారి వాటిని అధిగమించడానికి మొబైల్ టాయిలెట్స్‌తోపాటు ప్రత్యేక టాయిలెట్స్‌నూ ఏర్పాటు చేశాం. అయితే టైమింగ్స్ విషయంలోనూ కొద్దిగా మార్పులు చేశాం.. గతంలో మధ్యాహ్నం 2గంటల నుంచి రాత్రి 8గంటల వరకూ ఉండేది. ప్రస్తుతం సాహితీ అభిమానుల విజ్ఞప్తి మేరకు మధ్యాహ్నం 12 గంటల నుంచి రాత్రి 10గంటల వరకూ బుక్‌ఫెయిర్ అందుబాటులో ఉంటుంది. . ఈసారి పుస్తక ప్రదర్శనలో కేంద్ర సాహిత్య అకాడమీ కూడా భాగస్వామ్యం కావటం విశేషం.

ఈ కార్యక్రమాలను పర్యవేక్షించటానికి, సూచనలు ఇవ్వటానికి సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి, సలహాదారులుగా ఎమ్మెల్సీ ఆచార్య కోదండరామ్, సీనియర్ ఎడిటర్ రామచంద్రమూర్తి, ఆచార్య రామా మేల్కొటే ఉన్నారని, పుస్తక ప్రదర్శన ప్రతిష్ఠ పెంచేలా, బుక్ ఫెయిర్ను విజయవంతం చేసేలా అందరూ సందర్శించాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

**– సత్య ఎంవిఎస్, హైదరాబాద్**








# పాక్‌తో భారత్ 'ఖో ఖో' కూత షురూ

న్యూఢిల్లీ: వచ్చే నెలలో జరిగే ప్రప్రథమ ఖోఖో ప్రపంచకప్ షెడ్యూల్ను ఖరారు చేశారు. భారత్ ఆతిథ్యమిచ్చే ఈ గ్రామీణ క్రీడ మెగా ఈవెంట్లో పురుషుల విభాగంలో చిరకాల ప్రత్యర్థుల మధ్య జనవరి 13న జరిగే తొలి మ్యాచ్తో ప్రపంచకప్కు తెరలేవనుంది. 13 నుంచి 19 వరకు జరిగే ఈ ఈవెంట్లో 24 దేశాలకు చెందిన జట్లు పాల్గొంటున్నాయి. ఇందులో 21 పురుషుల జట్లు, 20 మహిళా జట్లు బరిలోకి దిగుతాయి. భారత్, పాకిస్తాన్ జట్ల మధ్య జరిగే పోటీకి ముందుగా అట్టహాసంగా ప్రారంభోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రపంచకప్ సీఈఓ విక్రమ్ దేవ్ డోగ్రా తెలిపారు.

మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ '13 నుంచి 16వ తేదీ వరకు లీగ్ దశ మ్యాచ్లు జరుగుతాయి. 17న నాలుగు క్వార్టర్ ఫైనల్స్ పోటీలు నిర్వహిస్తాం. మరుసటి రోజే (18) సెమీఫైనల్స్, ఇరు విభాగాల్లో 19న జరిగే ఫైనల్స్తో టోర్నీ ముగుస్తుంది' అని అన్నారు. ఢిల్లీలోని ఇందిరాగాంధీ ఇండోర్ స్టేడియంతో పాటు గ్రేటర్ నోయిడాలోని ఇండోర్ స్టేడియంలో మ్యాచ్లు జరగనున్నాయి. ఈ టోర్నీ కోసం జవహర్లాల్ స్టేడియంలో ప్రస్తుతం భారత పురుషులు, మహిళా జట్ల ప్రాబబుల్స్కు శిబిరాన్ని నిర్వహిస్తున్నామని ఇందులో నుంచి తుది జట్లను త్వరలోనే ప్రకటిస్తామని భారత ఖోఖో సమాఖ్య (కేకేఎఫ్ఐ) అధ్యక్షుడు సుధాన్షు మిట్టల్ చెప్పారు. బాలీవుడ్ సూపర్స్టార్ సల్మాన్ ఖాన్ ఈ మెగా ఈవెంట్ బ్రాండ్ అంబాసిడర్గా వ్యవహరిస్తున్నట్లు చెప్పారు. 615 మంది ప్లేయర్లు, 125 మంది సహాయ సిబ్బందికి తగిన ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు.

## హైబ్రిడ్ మోడల్లోనే

# ఛాంపియన్స్ ట్రోఫీ

## అధికారికంగా ప్రకటించిన ఐసీసీ



ఛాంపియన్స్ ట్రోఫీ నిర్వహణపై కొనసాగుతోన్న సందిగ్ధతకు తెరపడింది. ఈ విషయంపై అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) తుది నిర్ణయం తీసుకుంది. హైబ్రిడ్ మోడల్లో ఛాంపియన్స్ ట్రోఫీని నిర్వహించేందుకు ఐసీసీ ఆమోదం తెలిపింది. 2024-27 మధ్య ఐసీసీ మ్యాచ్లు హైబ్రిడ్ మోడల్లోనే జరగనున్నాయని వెల్లడించింది. ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్లను భారత్ తటస్థ వేదికల్లో ఆడనుందని స్పష్టం చేసింది. 2024-27 సైకిల్లో భారత్ - పాకిస్థాన్, తమ మ్యాచ్లను తటస్థ వేదికలపై ఆడేందుకు అంగీకరించడంతో ఈ నిర్ణయం తీసుకుంది. త్వరలోనే ఛాంపియన్స్ ట్రోఫీ పూర్తి షెడ్యూల్ను ప్రకటిస్తామని వెల్లడించింది.

"2024 నుంచి 2027 వరకు ఇండియా, పాకిస్థాన్ హోస్ట్ చేసే ఐసీసీ ఈవెంట్స్లో, ఈ రెండు జట్లు తటస్థ వేదికలపై ఆడేందుకు ఐసీసీ ఆమోదం తెలిపింది. పాకిస్థాన్ చేసిన ప్రతిపాదనకు ఐసీసీ అంగీకరించింది. త్వరలోనే ఛాంపియన్స్ ట్రోఫీ షెడ్యూల్ను ప్రకటిస్తాం. " అని ఐసీసీ తన స్టేట్మెంట్లో తెలిపింది. దీంతో, ఛాంపియన్స్ ట్రోఫీతో పాటు వచ్చే ఏడాది భారత్లో జరగబోయే మహిళల ప్రపంచ కప్, 2026లో భారత్ శ్రీలంక సంయుక్తంగా నిర్వహించే టీ 20 ప్రపంచకప్ కూడా హైబ్రిడ్ మోడల్లోనే నిర్వహించనున్నారు. అయితే ఛాంపియన్స్ ట్రోఫీ 2025కు సంబంధించిన తటస్థ వేదిక ఏంటనేది ఐసీసీ వెల్లడించలేదు. దుబాయ్ వేదికగానే భారత్ మ్యాచ్లు జరిగే అవకాశం ఉందని ప్రచారం సాగుతోంది.

అలానే హైబ్రిడ్ మోడల్కు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు(పీసీబీ) అంగీకరించినందుకు మహిళల వన్డే ప్రపంచకప్ 2028 ఆతిథ్య హక్కులను రివార్డ్గా ఇచ్చినట్లు ఐసీసీ పేర్కొంది. 2029-2031 మధ్య జరిగే ఐసీసీ మహిళల టోర్నీని ఆస్ట్రేలియా నిర్వహిస్తుందని పేర్కొంది. కాగా, 2017లో చివరిసారిగా ఛాంపియన్స్ ట్రోఫీ జరగగా, ఫైనల్లో టీమ్ఇండియాను ఓడించి పాకిస్థాన్ విజేతగా నిలిచింది. ప్రస్తుతం జరగబోయే టోర్నీలో భారత్, పాకిస్థాన్తో పాటు మొత్తం 8 జట్లు బరిలోకి దిగనున్నాయి.

అసలేం జరిగిందంటే? - భారత్, పాకిస్థాన్ క్రికెట్ బోర్డుల మధ్య నెలకొన్న విభేదాల కారణంగా ఐసీసీ, టోర్నీషెడ్యూల్ ప్రకటనను వాయిదా వేస్తూ వచ్చింది. ఛాంపియన్స్ ట్రోఫీ కోసం తమ జట్టును పాకిస్థాన్కు పంపించమని, తమ మ్యాచ్లను తటస్థ వేదికగా నిర్వహించాలని బీసీసీఐ, ఐసీసీని కోరింది. తమ ఆటగాళ్ల భద్రతే తమకు ముఖ్యమని చెప్పింది.

అయితే హైబ్రిడ్ మోడల్లో టోర్నీ నిర్వహించేందుకు మొదట్లో పీసీబీ అంగీకరించలేదు. తమకు తీవ్ర నష్టం జరుగుతోందని వాదించింది. తమకు నష్ట పరిహారంతో పాటు భారత్ వేదికగా జరిగే టోర్నీలను కూడా హైబ్రిడ్ మోడల్లోనే నిర్వహించాలని డిమాండ్ చేసింది. ఫైనల్గా ఈ విషయంలో ఐసీసీ, మధ్యవర్తిత్వం చేసింది. అలా సుదీర్ఘ చర్చలు, సమావేశాల అనంతరం ఐసీసీ తాజాగా తుది నిర్ణయం తీసుకుంది.



# రోహిత్ ఓవర్ కాన్ఫిడెన్స్

## వరుస వైఫల్యాలు.. అయినా.. తీరుమారలే

టీమిండియాకు ఎంతో మంది కెప్టెన్లు వచ్చారు, పోయారు. అయితే వారిలో కపిల్దేవ్, సౌరవ్ గంగూలీ, మహేంద్ర సింగ్ ధోని, విరాట్ కోహ్లీ లాంటి కొందరు మాత్రమే గొప్ప సారథులుగా పేరు తెచ్చుకున్నారు. వీళ్ల వారసత్వాన్ని కంటిన్యూ చేస్తూ రోహిత్ శర్మ కూడా టీమ్ను అద్భుతంగా ముందుకు తీసుకెళ్తున్నాడు. ఈ ఏడాది పొట్టి ఫార్మాట్లో భారత్ను విశ్వవిజేతగా కూడా నిలబెట్టాడు. జట్టు గెలుపు తప్ప ఇంకో ఆలోచన లేకపోవడమే అతడి సక్సెస్కు కారణం. రికార్డులు, మైల్స్టోన్స్ కంటే టీమ్ విక్టరీనే ప్రధానంగా హిట్మ్యాన్ ముందుకు సాగుతున్నాడు. కానీ ప్రస్తుతం అతడి ధోరణి చాలా విభిన్నంగా ఉంది. అతడిలో ఓవర్ కాన్ఫిడెన్స్ ఎక్కువైందనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

**నో మోర్ రిటైర్మెంట్స్ :** రవిచంద్రన్ అశ్విన్ రిటైర్మెంట్తో ఇక భారత జట్టులో సమూల మార్పులు జరుగుతాయని అంతా అనుకుంటున్నారు. వరుసగా ఫెయిల్ అవుతున్న రోహిత్తో పాటు విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజా కూడా టెస్టులకు వీడ్కోలు చెప్పడం ఖాయమని భావిస్తున్న తరుణంలో హిట్మ్యాన్ బాంబు పేల్చాడు. జట్టు నుంచి మరిన్ని రిటైర్మెంట్ ప్రకటనలు ఉంటాయా? అని ప్రెస్ కాన్ఫరెన్స్లో ఎదురైన ప్రశ్నకు అతడు తనదైన శైలిలో సమాధానం ఇచ్చాడు. ఇంకా ఎవరూ లేరని.. ఓన్లీ అశ్విన్ అని జవాబిచ్చాడు. తాను ఇప్పట్లో రిటైర్ అవ్వను అని ఇన్డైరెక్ట్గా హింట్ ఇచ్చాడు.

**రన్స్ కంటే అదే ముఖ్యమా? :** పరుగులు చేయపోయినా.. క్రికెట్ను ఆస్వాదిస్తున్నానని రోహిత్ చెప్పాడు. అదే చాలా ముఖ్యమని తెలిపాడు. దీంతో ఫెయిల్ అవుతున్నా కోహ్లీని అతడు ఎందుకు బ్యాకప్ చేస్తున్నాడనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి అదే టైమ్లో వరుసగా ఫెయిల్ అవుతున్నా తనకు పరుగుల కంటే ఆటను ఎంజాయ్ చేయడం ముఖ్యమని రోహిత్ అనడం వివాదాస్పదంగా మారింది. జట్టు గెలుపు ముఖ్యంగా భావించాలని.. రన్స్ చేయకపోతే టీమ్లో ఉండటం దండగ అనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

**రోహిత్ మారిపోయాడు! :** రోహిత్లో ఓవర్ కాన్ఫిడెన్స్ వచ్చేసిందని.. తనను జట్టులో నుంచి ఎవరూ తీసేయలేరనే నమ్మకంతోనే అతడు అలా మాట్లాడుతున్నాడని సోషల్ మీడియాలో నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. కాగా, జట్టులో ప్రతి ఆటగాడికి స్వేచ్ఛను ఇస్తూ, ఫెయిలైనా సపోర్ట్గా ఉండటం రోహిత్ శైలి. అయితే వరుస వైఫల్యాలు వస్తే మాత్రం వాళ్ల ప్లేస్లో ఇతరులకు అవకాశాలు ఇస్తాడు. టీమ్ సక్సెస్ కోసం అవసరమైతే తన బ్యాటింగ్ ఆర్డర్ను మార్చుకునేందుకూ వెనుకాడడు. అలాంటోడు ఇప్పుడు జట్టును పట్టుకొని ఎందుకు వేలాడుతున్నాడు? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. హిట్మ్యాన్ టెస్టుల్లో దారుణంగా విఫలమవుతున్నాడు. గత మూడు సిరీస్లో అతడి బ్యాట్ నుంచి కేవలం ఒకే హాఫ్ సెంచరీ వచ్చింది. వయసు మీద పడుతోంది. జట్టు వరుస ఓటముల్లో ఉంది. అయినా హిట్మ్యాన్ ఇంకా టీమ్లో కంటిన్యూ అవడం, కెప్టెన్సీపై విమర్శలు వస్తున్నా వెనకడుగు వేయకపోవడం మీద డిస్కషన్స్ ఊపందుకున్నాయి.

# ఇకపై ఐపీఎల్‌లో చెన్నై తరఫున ఆడతా

## స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్



టీమ్ఇండియా సీనియర్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ఆసీస్తో మూడో టెస్టు డ్రాగా ముగిసిన అనంతరం అంతర్జాతీయ క్రికెట్కు వీడ్కోలు పలికిన సంగతి తెలిసిందే. బుధవారమే ఆస్ట్రేలియా నుంచి బయలుదేరిన అశ్విన్ ఇవాళ భారత్కు చేరుకున్నాడు. చెన్నైలోని తన నివాసంలో అశ్విన్కు ఘన స్వాగతం లభించింది. అశ్విన్ కారులోంచి దిగగానే తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు హత్తుకొని భావోద్వేగానికి గురయ్యారు. బ్యాండ్ భాజాలతో గ్రాండ్ వెల్కమ్ చెప్పిన అభిమానులు అతడిపై పూలవర్షం కురిపించారు. కొందరు ఆటోగ్రాఫ్లు తీసుకున్నారు. అనంతరం అశ్విన్మీడియాతో మాట్లాడాడు.

టీమ్ఇండియా కు కెప్టెన్గా వ్యవహరించనందుకు చింతిస్తున్నారా అని అడగ్గా.. 'నేను ఇప్పుడు బాధపడ్డాను. అంతా అయిపోయింది. కెప్టెన్సీ చేయనందుకు బాధపడిన వ్యక్తులను చూశాను. నాకు మాత్రం ఎలాంటి విచారం లేదు. నాకు సంబంధించినంతవరకు ఈ రిటైర్మెంట్ అనేది పెద్ద నిర్ణయం కాదు. ఎందుకంటే నేను కొత్త మార్గాన్ని స్వీకరించబోతున్నాను. ఇంతమంది ఇక్కడికి వస్తారని ఊహించలేదు. ఎలాంటి హడావుడి లేకుండా ఇంట్లోకి వెళ్లాలనుకున్నా. కానీ, మీరు నాకు ఘన స్వాగతం పలికారు. 2011లో ప్రపంచ కప్ సాధించిన తర్వాత ఇలానే గ్రాండ్ వెల్కమ్ లభించింది. నేను ఇప్పుడు విశ్రాంతి తీసుకోవాలనుకుంటున్నాను. కాబట్టి కొత్త లక్ష్యాలు ఏవీ పెట్టుకోలేదు. ఐపీఎల్ కోసం ఎదురుచూస్తున్నా. నేను సీఎస్కే తరపున ఆడబోతున్నా. వీలైనంత ఎక్కువకాలం చెన్నై తరఫున ఆడాలనుకుంటున్నా. క్రికెటర్గా నా కెరీర్ ముగియలేదు. భారత ఆటగాడిగా అంతర్జాతీయ క్రికెట్కు రిటైర్మెంట్ ప్రకటించా అంతే' అని అశ్విన్ పేర్కొన్నాడు.

**నా కుమారుడిని అవమానించారు: అశ్విన్ తండ్రి**

ఇదిలా ఉండగా అశ్విన్ వీడ్కోలు ప్రకటనపై అతడి తండ్రి రవిచంద్రన్ స్పందిస్తూ సంచలన వ్యాఖ్యలు చేశారు. అతడు అనేక అవమానాలు ఎదుర్కొన్నాడని, అనూహ్య రిటైర్మెంట్ వెనుక అది కూడా ఓ కారణమై ఉండొచ్చని వ్యాఖ్యానించారు. "వాస్తవానికి అశ్విన్ నిర్ణయం నాక్కూడా చివరి నిమిషంలోనే తెలిసింది. ఈ అనూహ్య ప్రకటనతో మేమంతా షాక్ అయ్యాం. కానీ, ఆటకు వీడ్కోలు పలకడం అనేది అతడి ఇష్టమే.. ఇందులోనే నేను ఎలాంటి జోక్యం చేసుకోలేను. అయితే, ఉన్నట్టుండి ఇప్పుడే ప్రకటన చేయడం వెనుక చాలా కారణాలు ఉండొచ్చు. అవేంటో అశ్విన్కి మాత్రమే తెలుసు. బహుశా అవమానాలు కూడా ఓ కారణం కావచ్చు..! అతడైనా వాటిని ఎన్నాళ్లపాటు సహిస్తాడు?" అని ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో అశ్విన్ తండ్రి తెలిపారు. అయితే, ఎలాంటి అవమానాలు అన్నది మాత్రం ఆయన వివరించకపోవడం గమనార్హం.

ఐపీఎల్ 2025 నుంచి అశ్విన్ చెన్నై సూపర్కింగ్స్కు ఆడనున్నాడు. మెగా వేలంలో అతడిని సీఎస్కే రూ.9.75 కోట్లకు కొనుగోలు చేసింది. అయితే, అశ్విన్ చెన్నై జట్టుతోనే ఐపీఎల్ కెరీర్ను మొదలుపెట్టాడు. చాలాకాలంపాటు జట్టులో సీఎస్కేలో కీలకంగా ఉన్నాడు. తర్వాత వివిధ కారణాలతో చెన్నై సూపర్ కింగ్స్ను వీడాడు. కెరీర్ ముగింపు దశలో మళ్లీ సొంత గూటికి చేరుకున్నాడు

## మొత్తానికి ముగిసిన

# ఛాంపియన్స్ ట్రోఫీ పంచాయితీ

### పాకిస్తాన్ లో జరుగనున్న ఛాంపియన్స్ ట్రోఫీ 2025 తటస్థ వేదికలో ఆడనున్న భారత జట్టు భారత్ పాకిస్తా న్ మధ్య క్రికెట్ సంబంధాలను చర్చిస్తూ ఐసిసి నిర్ణయం




ఛాంపియన్స్ ట్రోఫీ 2025 వేదిక నిర్ణయం చుట్టూ నెలకొన్న గందరగోళం ఎట్టకేలకు ముగిసింది. ఐసిసి ఎన్నో చర్చల తర్వాత ఎలైట్ ఈవెంట్కు సంబంధించి కీలక ప్రకటన చేసింది. ఈ టోర్నమెంట్ పాకిస్తాన్లో ఆతిథ్యం ఇస్తూనే, భారత జట్టు తన మ్యాచ్లను తటస్థ వేదికలో ఆడాల్సి ఉంటుంది. ఇది రెండు దేశాల మధ్య క్రికెట్ సంబంధాలపై ముద్ర వేసే ఒక కీలక పరిణామం.

భారత జట్టు తటస్థ వేదికలో పాకిస్తాన్తో మ్యాచ్లు ఆడటానికి ఈ నిర్ణయం తీసుకోవడం, ఐసిసి బోర్డు చేసిన ముఖ్యమైన నిర్ణయాల్లో ఒకటి. 2025 ఛాంపియన్స్ ట్రోఫీతో పాటు 2027 వరకు జరిగే అన్ని ఐసిసి ఈవెంట్లలో భారత్-పాకిస్తాన్ ల మధ్య జరిగే మ్యాచ్లు తటస్థ వేదికలోనే జరుగుతాయని అధికారికంగా ధృవీకరించబడింది. ఇది క్రికెట్ చరిత్రలో అరుదైన పరిణామంగా నిలుస్తుంది.

భారత జట్టు పాకిస్తాన్లో ఆడటంపై గతంలోనూ అనేక సమస్యలు తలెత్తాయి. 2005-06లో చివరిసారిగా పాకిస్తాన్ పర్యటించిన భారత్, ఆ తర్వాత పలు కారణాలతో ఆ దేశానికి వెళ్లటాన్ని నివారించింది. ఇది పాకిస్తాన్ క్రికెట్ బోర్డును నిరాశకు గురి చేసింది. బీసీసీఐ మాత్రం తమ ప్రభుత్వ అంగీకారం లేకుండా జట్టును పాకిస్తాన్కు పంపే ప్రసక్తే లేదని తేల్చి చెప్పింది. ఈ కఠిన పరిస్థితుల్లో ఐసిసి 'హైబ్రిడ్ మోడల్'కు మద్దతు ఇచ్చింది. ఈ మోడల్ ప్రకారం, భారత్ తన మ్యాచ్లను పాకిస్తాన్లో కాకుండా, తటస్థ వేదికలో ఆడుతుంది. ఇదే విధానాన్ని పాకిస్తాన్ కూడా భారత్లో జరిగే ఈవెంట్లో పాటించాల్సి ఉంటుంది. ఈ వ్యవస్థ అందరికీ ఆమోదయోగ్యంగా మారటానికి కొన్ని నెలలు పట్టినా, ఇది ఆమోదం పొందటం క్రికెట్ ప్రేమికులకు తృప్తి కలిగించే అంశం. ఐసిసి మహిళల టి20 వరల్డ్ కప్ 2028 పాకిస్తాన్కు ఆతిథ్య హక్కులు ఇచ్చినట్లు కూడా ప్రకటించడం విశేషం. ఇది పాకిస్తాన్ క్రికెట్కు ప్రోత్సాహకరమైన అంశం. అదే సమయంలో, పాకిస్తాన్ ఛాంపియన్స్ ట్రోఫీ 2017 విజేతగా ఈ ఏడాది కూడా తమ టైటిల్ను కాపాడుకోవాలనే లక్ష్యంతో సిద్ధమవుతోంది. ఈ ప్రతిష్టాత్మక టోర్నమెంట్లో భారత్, పాకిస్తాన్, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్ వంటి టాప్ జట్లు పాల్గొంటాయి. ప్రపంచ క్రికెట్కు ఎంతో ప్రత్యేకమైన ఈవెంట్ను మరింత ఉత్కంఠభరితంగా మార్చడానికి అన్ని జట్లు తపనగా ఎదురుచూస్తున్నాయి. ఈ నిర్ణయాలతో భారత క్రికెట్ బోర్డు, ఐసిసి, పాకిస్తాన్ క్రికెట్ బోర్డుల మధ్య ఉన్న ప్రతిష్టంభన కొంతవరకు సర్దుబాటు కావడం మంచి పరిణామం. క్రికెట్ అభిమానులకు ఇది ఆశాజనకమైన భవిష్యత్తు దిశగా చీకటి మేఘాలను తొలగించగల నిర్ణయంగా కనిపిస్తోంది.

# త్వరలో లండన్‌కు విరాట్ కోహ్లీ షిఫ్ట్



టీమ్ఇండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ త్వరలో తన కుటుంబంతో కలిసి లండన్లో స్థిరపడాలనే ప్లాన్లో ఉన్నట్లు తెలుస్తోంది. తాజాగా ఈ విషయం గురించి కోహ్లీ చిన్ననాటి కోచ్ రాజ్కుమార్ శర్మ మాట్లాడారు. ఇటీవలె ఓ నేషనల్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ విషయాన్ని తెలిపారు."అవును, విరాట్ తన పిల్లలు అలాగే భార్య అనుష్క శర్మతో కలిసి లండన్లో సెటిల్ అవ్వాలనే ప్లాన్లో ఉన్నాడు. త్వరలో భారత్ వదిలి షిఫ్ట్ కానున్నాడు. అయితే, ప్రస్తుతం కోహ్లీ క్రికెట్తో పాటు కుటుంబంతో ఎక్కువ సమయం గడుపుతున్నాడు." అని రాజ్ కుమార్ వెల్లడించారు. ఇప్పటికే కోహ్లీ ఫ్యామిలీ లండన్లో ఉన్న సంగతి తెలిసిందే. తన కుమారుడు అకాయ్ పుట్టిన తర్వాత నుంచి అనుష్క అలాగే కుమార్తె వామిక అక్కడే ఉన్నారు. అప్పుడప్పుడు విరాట్ వారితో టైమ్ స్పెండ్ చేసేందుకు లండన్కు వెళ్తుంటాడు. 2024 టీ20 ప్రపంచ కప్ తర్వాత కూడా ఫ్యామిలీని కలిసేందుకు కోహ్లీ యూకేకు వెళ్లాడు. ఇదిలా ఉండగా, కొన్ని క్రికెట్ వర్గాల నివేదికల ప్రకారం విరాట్కు అక్కడ ఆస్తులు కూడా ఉన్నాయని తెలుస్తోంది.

**2027 ప్రపంచ కప్ ఆడతాడు :** మరోవైపు 2027 వన్డే ప్రపంచకప్ వరకు కోహ్లీ తన క్రికెట్ కెరీర్ను కొనసాగిస్తాడని రాజ్కుమార్ పేర్కొన్నారు. "విరాట్ కోహ్లీ తన కెరీర్లో అత్యుత్తమ క్రికెట్ను ఆడుతున్నాడు. అయితే ఆస్ట్రేలియాపై కూడా మొదటి టెస్టులో సెంచరీ చేశాడు. దీంతో రాబోయే రెండు మ్యాచ్లలో అతను మరో రెండు సెంచరీలు చేస్తాడన్న నమ్మకం నాకు ఉంది. అతడు ఎల్లప్పుడూ తన ఆటను ఆస్వాదిస్తాడు. ఒక ఆటగాడు తన ఆటను ఆస్వాదిస్తే మరింత అత్యుత్తమంగా ఆడగవడు. కోహ్లీ ఫామ్ గురించి ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. క్లిష్ట పరిస్థితుల్లో ఏ రకంగా బ్యాటింగ్ చేయాలో, జట్టును ఎలా గెలిపించాలో అతడికి బాగా తెలుసు. విరాట్ ఇంకా చాలా ఫిట్గా ఉన్నాడు. రిటైర్ అయ్యేంత వయస్సు కూడా లేదు. అందుకే ఇంకో ఐదేళ్ల పాటు క్రికెట్ ఆడతాడని నేను గట్టిగా నమ్ముతున్నాను. 2027 ప్రపంచకప్లో కూడా విరాట్ ఆడతాడు." అని కోచ్ ధీమా వ్యక్తం చేశాడు.

ఇక కెరీర్ విషయానికొస్తే ఆస్ట్రేలియా టూర్లో విరాట్ ఆశించిన స్థాయిలో పెర్ఫామెన్స్ చేయలేకపోయాడు. పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్టులో సెంచరీ స్కోర్ చేసినప్పటికీ ఆ తర్వాతి రెండు మ్యాచ్లో ఘోరంగా విఫలమయ్యాడు. అయితే మెల్బోర్న్, సిడ్నీలలో కోహ్లి కచ్చితంగా రాణిస్తాడని కెప్టెన్ రోహిత్ శర్మ ఆశాభావం వ్యక్తం చేశాడు.

## ప్రపంచఛాంపియన్ షిప్‌లో

# అత్యుత్తమంగా ఆడలేదు

## ప్రపంచ విజేత గుకేశ్



ఇటీవల ముగిసిన ప్రపంచ చెస్ ఛాంపియన్షిప్ లో భారత యువ సంచలనం దొమ్మరాజు గుకేశ్ విజేతగా నిలిచాడు. డిఫెండింగ్ ఛాంపియన్ లిరెన్ను ఓడించిన 18 ఏళ్ల గుకేశ్ . అత్యంత పిన్నవయసు చెస్ ప్రపంచ ఛాంపియన్గా చరిత్ర సృష్టించాడు. అయితే.. లిరెన్, గుకేశ్ల మధ్య జరిగిన ఈ ప్రపంచ మ్యాచ్ పోటాపోటీగా సాగలేదని మాజీ ప్రపంచ ఛాంపియన్లు మాగ్నస్ కార్ల్సెన్, వ్లాదిమిర్ క్రామ్నిక్ విమర్శించారు. ఈనేపథ్యంలో గుకేశ్ స్పందించాడు. ఫైనల్స్లో తాను 100 శాతం అత్యుత్తమంగా ఆడలేదని అంగీకరించాడు. టోర్నీ తీవ్రతను, రెండు వారాల పాటు తాను ఎదుర్కోబోతున్న ఒత్తిడిని అంచనా వేయలేకపోయానని పేర్కొన్నాడు.

'నేను ఆటను నాకంటే మెరుగ్గా ఆడి ఆస్వాదించడానికే ఇష్టపడతాను. కానీ, నాకిది మొదటి అనుభవం. నిజం చెప్పాలంటే టోర్నమెంట్ తీవ్రతను తక్కువగా అంచనా వేశాను. క్యాండిడేట్స్ టోర్నీ మాదిరిగానే ఉంటుందని అనుకున్నాను. కానీ, ఆరంభంలో మేం ఆడిన తీరు.. నేను మానసికంగా ఎదుర్కొన్న ఒత్తిడి భిన్నంగా ఉంది. ఇలాంటి అనుభవం నాకెప్పుడూ ఎదురవలేదు. కాబట్టి, నేను వంద శాతం అత్యుత్తమంగా ఆడలేదని అర్థం చేసుకోవచ్చు. కానీ, ఒత్తిడితో కూడిన వాతావరణంలో ప్రపంచంలోని అత్యుత్తమ ఆటగాళ్లలో ఒకరిని ఓడించగలిగాను. క్యాండిడేట్స్ టోర్నీ, ఒలింపియాడ్ స్థాయిలో నా అత్యుత్తమ ప్రదర్శనను కనబరిచాను. భవిష్యత్తులో మళ్లీ వాటిల్లో విజయం సాధించగలననే నమ్మకం నాకు ఉంది. నేను ప్రపంచంలోని అత్యుత్తమ ఆటగాళ్లలో ఒకడినని అనుకుంటున్నాను. కానీ, మాగ్నస్ కార్ల్సన్ నంబర్ 1గా కొనసాగుతున్నాడు. అతనిపై నాకు అపారమైన గౌరవం ఉంది. ప్రపంచ ఛాంపియన్షిప్ టైటిల్ సాధించినందుకు ఆనందంగా ఉంది. ప్రపంచంలోనే అత్యుత్తమ ఆటగాడిగా నిలవాలన్నదే నా లక్ష్యం. ఇప్పుడు కార్ల్సన్ అగ్రస్థానంలో ఉన్నాడని నాకు తెలుసు' అని గుకేశ్ వివరించాడు.

# 'సంక్రాంతికి వస్తున్నాం' లవ్ నెంబర్ మీను రిలీజ్

విక్టరీ వెంకటేష్ హైలీ యాంటిసిపేటెడ్ హోల్సమ్ ఎంటర్‌టైనర్ 'సంక్రాంతికి వస్తున్నాం' ఎక్స్‌టెన్సీవ్ ప్రమోషన్లతో ఇప్పటికే స్ట్రాంగ్ బజ్ క్రియేట్ చేసి ఆడియన్స్ దృష్టిని ఆకర్షించింది. ఇందులో వెంకటేష్ ఎక్స్ కాప్ పాత్రలో, ఐశ్వర్య రాజేష్ అతని భార్యగా, మీనాక్షి చౌదరి అతని ఎక్స్ లవర్‌గా కనిపించనున్నారు. బ్లాక్ బస్టర్ మెషిన్ అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ ప్రతిష్టాత్మకంగా నిర్మి స్తోంది. భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్ అందిస్తున్నారు. ఫస్ట్ సింగిల్ గోదారి గట్టు, గ్లోబల్ టాప్ 20 వీడియోల లిస్టు లోకి ఎంటరై యింది. సెకండ్ సింగిల్ 'మీను' ప్రోమో వెంకటేష్ పుట్టినరోజున విడుదలై ఫుల్ కోసం ఉత్సాహాన్ని రేకెత్తించింది, ఈ రోజు ఫుల్ సాంగ్ రిలీజ్ చేశారు. ఇన్‌స్టంట్‌గా కనెక్ట్ అయ్యే మరో మెస్మరై జింగ్ నెంబర్ ని భీమ్స్ కంపోజ్ చేశారు. భార్య పాత్ర పోషించిన ఐశ్వర్య రాజేష్ తో తన ప్రేమ కథను వెంకటేష్ వివరిస్తున్నట్లు ఈ పాట చిత్రీకరించారు. పోలీస్ అకాడమీలో ట్రైనర్‌గా పనిచేస్తున్నప్పుడు, అతను తన ట్రైనీ మీనాక్షితో ప్రేమలో పడతాడు. వారు వివిధ ప్రదేశాలను సందర్శిస్తారు, కలిసి కొన్ని మంచి క్షణాలను పంచుకుంటారు. వారి సాన్నిహిత్యం ఉన్నప్పటికీ, అతను ఆమెను ముద్దు పెట్టుకోకుండా తప్పించుకుంటాడు, తన మొదటి ముద్దు తన భార్యతో మాత్రమే అని రివిల్ చేస్తాడు.



# రామ్ చరణ్ అద్భుతమైన స్క్రీన్ ప్రెజెన్స్ ఉన్న ఆర్టిస్ట్ : డైరెక్టర్ శంకర్



గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్, ఎస్.శంకర్ దర్శక త్వంలో తెరకెక్కిన 'గేమ్ చేంజర్' సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రంలో రామ్ చరణ్ సరసన కియారా అద్వాణీ హీరోయిన్‌గా నటించారు. ఈ సినిమాను శ్రీమతి అనిత సమర్పణలో శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్, జీ స్టూడియోస్, దిల్ రాజు ప్రొడక్షన్ బ్యానర్స్‌పై దిల్ రాజు, శిరీష్ అన్‌కాంప్రమైజ్డ్‌గా నిర్మించారు. తెలుగు, తమిళ, హిందీ భాషల్లో ఈ మూవీ జనవరి 10న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ అవుతోంది. ఈ క్రమంలో దర్శకుడు శంకర్ కొన్ని ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు. ఈ చిత్రానికి, ఆ పాత్రకు రామ్ చరణ్‌ను ఎంపిక చేసుకోవడానికి గల కారణాన్ని శంకర్ వివరించారు. ట్రిపుల్ ఆర్ రిలీజ్‌కి ముందే ఈ సినిమా చేయాలని రామ్ చరణ్ నిర్ణయం తీసుకున్నారు. ఇందులో రామ్ చరణ్ నటిస్తే బాగుంటుందని దిల్ రాజు భావించారు. నాకు కూడా అదే పర్‌ఫెక్ట్ ఛాయిస్ అనిపించింది. నా కథలు యూనివర్సల్ అప్పీల్ ఉంటుంది. కాబట్టి ఓ పెద్ద హీరో అయిన బాగుంటుందని అనుకుని రామ్ చరణ్‌తో ప్రయాణం ప్రారంభించాం.

# 'మాస్టర్ ఆఫ్ సస్పెన్స్ హిచ్‌కాక్'

## పుస్తకావిష్కరణలో దర్శకులు వంశీ



'నేను 'అన్వేషణ' సినిమా తీయడానికి హిచ్‌కాక్ కూడా ఓ ప్రేరణ. ప్రముఖ నిర్మాత ఏడిద నాగేశ్వరరావు వీసీఆర్ కొన్నప్పుడు అందులో 'సైకో' చూశా. హిచ్‌కాక్ తీసిన మొత్తం 53 సినిమాలు చూసిన వ్యక్తిని నేను. ఆ విషయం పులగం చిన్నారాయణకు తెలుసు. నా ఆఫీసులో ప్రతి గోడ మీద హిచ్‌కాక్ గుర్తులు ఉన్నాయి. సినిమాకు అవసరమైనవి మూడు... స్క్రిప్ట్, స్క్రిప్ట్, స్క్రిప్ట్ అని చెప్పాడు హిచ్‌కాక్. ఆయన మీద పులగం చిన్నారాయణ, రవి పాడి గొప్ప పుస్తకం తీసుకొచ్చారు. ఇదొక అద్భుతం. రచయితలు ఇద్దరూ నాకు సన్నిహితులు. ఈ పుస్తకం తొలి ప్రతిని చూసి థ్రిల్ అయ్యా" అని సుప్రసిద్ధ దర్శకులు వంశీ చెప్పారు. ఆల్ఫ్రెడ్ హిచ్‌కాక్ 125వ జయంతి సందర్భంగా, అలానే ఆయన తొలి సినిమా విడుదలై వందేళ్లు అయిన సందర్భంగా హిచ్‌కాక్ సినీ జీవితంపై 'మాస్టర్ ఆఫ్ సస్పెన్స్ హిచ్‌కాక్' పేరుతో సీనియర్ జర్నలిస్ట్, సినీ రచయిత పులగం చిన్నారాయణ - ఐఆర్ఎస్ అధికారి రవి పాడితో కలిసి పుస్తకం తీసుకొచ్చారు. ఇందులో 45 మంది దర్శకులు, ఏడు మంది రచయితలు, పది మంది జర్నలిస్టులు రాసిన మొత్తం 62 వ్యాసాలు ఇందులో ఉన్నాయి. హైదరాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో సుప్రసిద్ధ దర్శకులు వంశీ ఆవిష్కరించి తొలి ప్రతిని దర్శకులు హరీష్ శంకర్‌కు, రెండో ప్రతిని సీనియర్ నటులు నాజర్‌కు అందజేశారు. తొలి ప్రతిని 'సంతోషం' మ్యాగజైన్ అధినేత, నిర్మాత సురేష్ కొండేటి ఐదు వేల రూపాయలు ఇచ్చి తీసుకున్నారు.


# శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్ ట్రైలర్ కి అద్భుతమైన రెస్పాన్స్ : వంశీ నందిపాటి

వెన్నెల కిషోర్ టైటిల్ రోల్ పోషిస్తున్న క్రైమ్ థ్రిల్లర్ 'శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్'. రైటర్ మోహన్ రచన, దర్శకత్వం వహించారు. అనన్య నాగళ్ల, సీయా గౌతమ్ కీలక పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రాన్ని లాస్యారెడ్డి సమర్పణలో శ్రీ గణపతి సినిమాస్ బ్యానర్‌పై వెన్నపూస రమణారెడ్డి నిర్మించారు. క, పొలిమేర 2, కమిటీ కుర్రోళు చిత్రాలతో విజయాలు అందుకున్న వంశీ నందిపాటి ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నారు. ఇప్పటికే విడుదలైన



ప్రమోషనల్ కంటెంట్ మంచి బజ్ క్రియేట్ చేశాయి. రీసెంట్ గా రిలీజైన ట్రైలర్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రం డిసెంబర్ 25న థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ట్రైలర్ సక్సెస్ రైడ్ ప్రెస్ మీట్ ని నిర్వహించారు. వంశీ నందిపాటి మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. 'శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్' ట్రైలర్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. 3 మిలియన్ డిజిటల్ వ్యూస్ ని క్రాస్ చేయడం సినిమాకి బిగ్ ఎచీవ్ మెంట్. ట్రైలర్ కి మంచి రివ్యూస్ వచ్చాయి. ఈ సినిమా అందరినీ ఇంప్రెస్ చేస్తుంది. ఈ సినిమాలో కథే హీరో. కథని నమ్మి ఈ సినిమాతో ముందుకు వెళ్తున్నాను. ఇది సస్పెన్స్ థ్రిల్లర్. సినిమా కంప్లీట్ అయిన తర్వాత పార్ట్ 2 ఎప్పుడనే ఎక్సయిట్మెంట్ ని క్రియేట్ చేస్తుంది. స్క్రీన్ ప్లే మైండ్ బ్లోయింగ్ గా వుంటుంది అన్నారు.

# 'దక్కన్ సర్కార్' పోస్టర్, టీజర్ లాంచ్



కళా ఆర్ట్స్ బ్యానర్‌పై కళా శ్రీనివాస్ దర్శకత్వంలో చాణక్య, కియా రెడ్డి, మౌనిక హీరో హీరోయిన్‌లుగా తెరకెక్కుతున్న మూవీ దక్కన్ సర్కార్. తాజాగా ఈ సినిమా పోస్టర్, టీజర్ లాంచ్ కార్యక్రమం తెలుగు ఫిలిం ఛాంబర్‌లో జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుడు గాదె ఇన్నారెడ్డి, తెలంగాణ ఫిలిం ఛాంబర్ అధ్యక్షుడు ప్రతాని రామకృష్ణ గౌడ్ పాల్గొని చిత్రయూనిట్‌ను అభినందించారు. తెలంగాణ ఉద్యమకారుడు గాదె ఇన్నారెడ్డి మాట్లాడుతూ.. "తెలంగాణ ఉద్యమంలోని కష్టాలను ఈ సినిమాలో చూపించారు. ఉద్యమంలో పని చేసిన కళా శ్రీనివాస్ ఎన్నో వ్యయ, ప్రయాసలకోర్చి ఈ సినిమా తీశాడు. ఉద్యమాన్ని చూపిస్తున్న ఇలాంటి సినిమాను ప్రతి ఒక్కరు ఆదరించాలి. చిత్రయూనిట్‌ను అభినందిస్తున్నాను" అని అన్నారు.



# కిరణ్ అబ్బవరం "దిల్ రూబా"

యంగ్ టాలెంటెడ్ హీరో కిరణ్ అబ్బవరం కొత్త చిత్రానికి "దిల్ రూబా" అనే టైటిల్ ఖరారు చేశారు. ఈ సినిమాలో రుక్సర్ ధిల్లాన్ హీరోయిన్ గా నటిస్తోంది. "దిల్ రూబా" చిత్రాన్ని శివమ్ సెల్యులాయిడ్స్ మరియు ప్రముఖ మ్యూజిక్



లేబుల్ సారెగమ తమ నిర్మాణ సంస్థ అయిన టువంటి ఏ యూడ్లీ ఫిలిం సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.రవి, జోజో జోస్, రాకేష్ రెడ్డి,సారెగమ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. విశ్వ కరుణ్ దర్శకత్వం వహిస్తున్నారు. "దిల్ రూబా" సినిమా టైటిల్ అనౌన్స్‌మెంట్ సందర్భంగా రిలీజ్ చేసిన పోస్టర్ ఇంట్రెస్ట్ క్రియేట్ చేస్తోంది. ఈ పోస్టర్‌లో కిరణ్ అబ్బవరం యూనిక్ స్టైల్, యాటిట్యూడ్‌తో కనిపిస్తున్నారు. 'హిస్ లవ్, హిస్ యాంగర్..' అనే కొటేషన్ కిరణ్ అబ్బవరం క్యారెక్టర్ ను రిఫ్లెక్ట్ చేస్తోంది. లవ్, రొమాంటిక్ యాక్షన్ ఎంటర్ టైనర్‌గా "దిల్ రూబా" సినిమా ప్రేక్షకుల్ని ఆకట్టుకోనుంది.


# రాజాసాబ్‌లో నిధి

ప్రభాస్ హీరోగా రూపొందుతున్న రాజాసాబ్ సినిమాలో నిధి అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తున్న విషయం తెల్సిందే. మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమా షూటింగ్ ముగింపు దశకు చేరుకుంది. అయితే వీఎఫ్ఎక్స్ వర్క్ ఎక్కువగా ఉన్న కారణంగా సినిమాను వాయిదా వేసే అవకాశాలు ఉన్నాయి. కొత్త విడుదల తేదీ విషయమై చర్చ జరుగు తోంది. త్వరలోనే సినిమా విడుదల తేదీ కోసం అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ సమయంలో రాజాసాబ్ నుంచి లీక్డ్ ఫోటో అంటూ నిధి అగర్వాల్ ఫోటో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఆ విషయంపై నిధి అగర్వాల్ స్వయంగా క్లారిటీ ఇస్తూ అది లీక్ ఫోటో కాదని చెప్పుకొచ్చింది. సోషల్ మీడియా ద్వారా నిధి అగర్వాల్ స్పందిస్తూ... రాజాసాబ్ సినిమాలోని తన ఫోటో అంటూ ఏదైతే పిక్ వైరల్ అవుతోందో అది ఆ సినిమాలోనిది కాదు, అది ఒక యాడ్ షూట్ సందర్భంగా తీసిన ఫోటో, దాన్ని కొందరు కావాలి అని రాజాసాబ్ సినిమా లీక్డ్ ఫోటో అంటూ ప్రచారం చేస్తు న్నారు. రాజాసాబ్‌కి సంబంధించిన ఫోటోలను త్వరలో మీ ముం దుకు తీసుకు వస్తాం. తప్పకుండా ప్రతి ఒక్కరిని ఆకట్టుకునే విధంగా రాజాసాబ్ ఉంటుంది, అప్పటి వరకు లీక్‌లను, పుకార్లను నమ్మవద్దు అంటూ ఆమె విజ్ఞప్తి చేస్తూ పోస్ట్ చేసింది. రాజాసాబ్‌లో నిధి అగర్వాల్ లుక్ ఇలా ఉంటుంది అంటూ ప్రచారం చేసిన వారు సైలెంట్ అయ్యారు.

# "కిల్లర్"

## సెకండ్ షెడ్యూల్ పూర్తి

"శుక్ర", "మాటరాని మౌనమిది", "ఏ మాస్టర్ పీస్" వంటి డిఫరెంట్ సినిమాలతో మూవీ లవర్స్ దృష్టిని ఆకట్టుకుంటున్న దర్శకుడు పూర్వాజ్



"కిల్లర్" అనే సెన్సేషనల్ సై-ఫై యాక్షన్ థ్రిల్లర్ మూవీని రూపొందిస్తున్నారు. ఈ చిత్రంలో ఆయన హీరోగా పాత్రలో నటిస్తుండటం విశేషం. జ్యోతి పూర్వజ్ హీరోయిన్ గా నటిస్తుండగా..మరో ఇద్దరు హీరోలుగా విశాల్ రాజ్, గౌతమ్ యాక్ట్ చేస్తున్నారు. ఏయు అండ్ఐ మరియు మెర్జ్ ఎక్స్ ఆర్ సంస్థతో కలిసి థింక్ సినిమా బ్యానర్ పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు పూర్వాజ్ ప్రజయ్ కామత్, ఎ. పద్మనాభరెడ్డి ఈ కొలాబ్రేషన్ లో నిర్మాణమవుతున్న రెండవ చిత్రమిది. "కిల్లర్" పార్ట్ 1 డ్రీమ్ గర్ల్ మూవీ ప్రస్తుతం రెగ్యులర్ షూటింగ్ జరుపుకుంటోంది. ఈ సినిమా సెకండ్ షెడ్యూల్ పూర్తి చేశారు. రామెజీ ఫిలిం సిటీ, వికారాబాద్ ఫారెస్ట్ ఏరియా, హైదరాబాద్ లో ఈ షెడ్యూల్ చిత్రీకరణ జరిపారు. సెకండ్ షెడ్యూల్ లో హీరో పూర్వాజ్, హీరోయిన్ జ్యోతి పూర్వజ్ మరో ఇద్దరు హీరోలు విశాల్ రాజ్, గౌతమ్ పాల్గొన్నారు.

# "బరాబర్ ప్రేమిస్తా" టీజర్



ఆటిట్యూడ్ స్టార్ చంద్రహాస్ నటిస్తున్న కొత్త సినిమా "బరాబర్ ప్రేమిస్తా ". ఈ చిత్రానికి సంపత్ రుద్ర దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాను కాకర్ల సత్యనారాయణ సమర్పణలో సిసి క్రియేషన్స్, ఎవిఆర్ మూవీ వండర్స్ బ్యానర్లపై గెడా చందు, గాయత్రి చిన్ని, ఎవిఆర్ నిర్మిస్తున్నారు.మిస్ ఇండియా ఫైనలిస్ట్ మేఘనా ముఖర్జీ హీరోయిన్ గా నటిస్తోంది. అర్జున్ మహీ ప్రతినాయకుడిగా నటిస్తున్నారు. త్వరలోనే "బరాబర్ ప్రేమిస్తా " సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. డైనమిక్ డైరెక్టర్ వి.వి.వినాయక్ "బరాబర్ ప్రేమిస్తా " సినిమా టీజర్ ను రిలీజ్ చేశారు. టీజర్ ఎలా ఉందో చూస్తే - "బరాబర్ ప్రేమిస్తా " టీజర్ లవ్, యాక్షన్, ఎమోషనల్ ఎలిమెంట్స్ తో ఆకట్టుకుంది. తెలంగాణలోని రుద్రారం అనే ఊరి నేపథ్యంగా ఆసక్తికరంగా కథా కథనాలు ఉన్నాయి . పరస్పరం గొడవలు పడే ఊరిలో ఒక బ్యూటిఫుల్ లవ్ స్టోరీని చూపించబోతున్నట్లు టీజర్ తో తెలుస్తోంది. హీరో చంద్రహాస్ రోల్ పవర్ ఫుల్ గా ఉంది. హీరోయిన్ మేఘనా ఎనర్జిటిక్ గా పర్ఫామ్ చేసింది. హీరో చంద్రహాస్, ప్రతినాయకుడు అర్జున్ మహీ మధ్య టగ్ ఆఫ్ వార్ ఆకట్టుకుంది. చంద్రహాస్ చెప్పిన ' నువ్వు నన్ను కొడతాంటె నొప్పి నీ కళ్లలో తెలుస్తుందేంట్రా..' డైలాగ్ హైలెట్ గా నిలుస్తోంది. బీజీఎం, సినిమాటోగ్రఫీ, ప్రొడక్షన్ వ్యాల్యూస్ టాప్ క్వాలిటీతో ఉన్నాయి.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.